

# చైతన్యరథం

సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు






నాడు 33 మందిని

## బలిచేసిన సైకో..

టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు
పల్లా శ్రీనివాసరావు ధ్వజం

6




వరద ప్రభావిత ప్రాంతాలు కుదుటపడుతున్నాయని చెప్పడానికి ఈ చిత్రం చాలు. గత ప్రభుత్వ అసమర్థ విధానాలే విజయవాడ పాలిట శాపమే బుడమేరుగా ముంచెత్తింది. విపత్తులో చిక్కుకున్న ప్రజలను కంటికి రెప్పలా కాపాడుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు.. వరద ప్రాంతాలను సాధారణ పరిస్థితి తెచ్చేందుకు తొమ్మిది రోజులుగా సర్వశక్తులు ఒడ్డారు. బాధితుల కడుపు నిండిందో లేదో చూశారేతప్ప.. తన ఆకలిని గుర్తు చేసుకోలేదు. పీకల్లోతు నీళ్లలోవున్న ప్రజలకు ధైర్యం చెప్పడానికి అర్ధరాత్రి పర్యటనలు జరిపారే తప్ప కంటిమీద కునుకు తీయలేదు. తను పరిగెడుతూ.. కేబినెట్ సహచరులను, యంత్రాంగాన్ని పరుగులు పెట్టించిన ముఖ్యమంత్రి.. తొమ్మిది రోజుల తరువాత తేరిపార నవ్వడం ఇదే కావొచ్చు. అదీ.. బాధితుల మోములపై చిర్నవ్వులు చూసి. ప్రశాంతమైన ఈ చిర్నవ్వులు చూసి చెప్పొచ్చు.. వరద ప్రభావిత ప్రాంతాలు నెమ్మదిస్తున్నాయని, పూర్తిగా తేరుకుంటున్నాయని. ఏదేమైనా.. నాయకుడంటే నువ్వేనయ్యా చంద్రన్నా.

## విషం చిమ్మడమే..

# వైసీపీ పని!

- వైసీపీ గత పాపాలే నేడు ప్రజలకు శాపాలు
- సర్వశక్తులు ఒడ్డి ప్రజలను ఆదుకున్నాం...
- 9 రోజులుగా ప్రజల కోసం కష్టపడుతున్నాం
- ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టీకరణ
- వరద ప్రాంతాల్లో 9వ రోజు సీఎం పర్యటన

2 లో

## పొలిటికల్ పెన్‌కౌంటర్



వరద సహాయక చర్యల్లో ఏపీ ప్రభుత్వం విఫలమైందంటూ నేలబారు విమర్శలకు దిగాడు మాజీ గుడ్డుమంత్రి గుడివాడ అమర్‌నాథ్. ప్రజలను పీడించడం తప్ప రక్షించడం తెలీని వైసీపీ నేతలు.. ప్రజా ప్రభుత్వ వరద సహాయక చర్యలపై విమర్శలకు గుప్పించడం సిగ్గుచేటు.

## ప్రకాశం బ్యారేజీలో బోట్ల ఘటనపై ముమ్మర దర్యాప్తు

- విచారణలో ఒక్కో అంశం వెలుగుచూస్తోంది
- ఎంతటివారైనా కఠినచర్యలు తీసుకుంటాం
- రెండురోజుల్లో కౌంటర్ వెయిట్ల పునరుద్ధరణ
- రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు



- వివరాలు 7 లో..

## రాష్ట్ర ప్రజలకు నిజమైన దీపావళి రోజు



- చంద్రబాబును జైల్లో పెట్టినా బ్రహ్మరథం పట్టారు
- నేడు ప్రజలు కష్టాల్లో ఉంటే వారి కోసం శ్రమిస్తున్నారు
- సహాయక చర్యల్లో ఉంటే విమర్శలు చేయడం సిగ్గుచేటు
- బుడమేరు ఘటన వెనుక కుట్రకోణంపై సమగ్ర దర్యాప్తు
- గనులు, భూగర్భవనరులు, ఎక్సైజ్ మంత్రి కొల్లు రవీంద్ర

- వివరాలు 7 లో..

## వరద ప్రాంతాల్లో పెద్దఎత్తున వైద్యసేవలు

- సిబ్బందితో డోర్ టు డోర్ వ్యాధుల సర్వే చేస్తున్నాం
- 28 సెక్రటేరియట్ల పరిధిలో యాంటీ లార్వా ఆపరేషన్
- వైద్య ఆరోగ్యమంత్రి అనగాని సత్యకుమార్ వెల్లడి



- వివరాలు 12 లో..



## గండ్లు పూడ్చినచోట..

# బుడమేరు కట్ట పటిష్టం

◆6 మీటర్లకు ఎత్తు పెంపు ◆మంత్రి లోకేష్ నిరంతర పర్యవేక్షణ

ఎట్టకేలకు ఐటీమంత్రి లోకేష్, జలవనరుల మంత్రి నిమ్మల రామానాయుడు కృషి ఫలించింది. ఇప్పుడు బుడమేరు కరకట్ట పదిలం, పటిష్టం. వరదను తట్టుకుని నిలబడేస్థాయికి కట్టను ఐలోపేతం చేయడంలో లోకేష్, నిమ్మల విజయం సాధించారు. గండ్లుపడిన చోట సీపేజ్ లీకేజీ 500 క్యూసెక్కుల నుంచి 200 క్యూసెక్కులకు తగ్గింది. పూర్తిస్థాయిలో లీకేజీ అరికట్టాలన్న లోకేష్ ఆదేశాల నేపథ్యంలో అధికారులు జియో మెంబ్రేన్ షీట్‌ను అధికారులు వినియోగిస్తున్నారు. వస్తున్న వరదను అంచనావేస్తూ గండ్లు పూడ్చినచోట కట్ట ఎత్తు పెంపు పనులూ వేగవంతమయ్యాయి.

3 లో

వైసీపీ తీసెనుగా
బుడమేరుకు గోతులు!
జనం మునిగి చస్తుంటే..
చెబుతున్నది నీతులు...!?

మంచిచూసి ఓర్వలేవు
ఫ్యానుగాళ్ల దిష్టికళ్లు..!
జరుగుతున్న మంచిచూసి...
పెడుతున్నరు కళ్లనీళ్లు..!!

మీకంటే పెనువిపత్తు
ఏమున్నది రాష్ట్రానికి?
ఫ్యానుగాళ్లు విరగడైతే...
సంక్షేమమే.. ఏపీకి!!

పెద్దపెద్ద డైలాగులు
కొడుతున్నడు గుడ్డు'గారు..
స్థాయిమరిచి రంకెలేసె
వైసీపీ... నేలబారు!!

-మహాదేవ


# లక్ష ప్రాణాలు బలిగొన్న బూచి!

- వైసీపీ ఐదేళ్ల పాలనా నిర్వాకానికి జనం బలి
- జగన్ రాజకీయ భ్రష్టత్వానికి విమర్శలే పరాకాష్ట

ఐదేళ్ల పాలనలో బుడమేరు కట్టల మట్టిని దోచుకుని.. ప్రజల బతుకుల్ని వరదల పాల్జేసిన వైసీపీ -పీకల్లోతు మునిగిన ప్రజలను రక్షించేందుకు ప్రాణాలు ఫణంపెట్టిన ముఖ్యమంత్రి చంద్రబాబును విమర్శించడం.. ఆ పార్టీ నిస్సిగ్గు రాజకీయానికి పరాకాష్ట. వైసీపీ పాపపు పాలనకు లక్షలాది ప్రాణాలు కష్టంలో పడితే.. 'నేనున్నానంటూ' ఎదురెళ్లి కాపాడిన సీఎం చంద్రబాబుపై విమర్శలు గుప్పించే నైతికస్థాయి -ఐదేళ్ల అసమర్థ పాలనతో లక్ష ప్రాణాలు బలిగొన్న బూచికి ఉందా? అన్నదే వేయిదాలర్ల ప్రశ్న!



10



గత ఏడాది ఇదే రోజు ఏ ఆధారం లేకుండా అక్రమ కేసులో నన్ను అరెస్టు చేశారు. ఆ రోజు ప్రజలంతా నా వెంట నిలిచిన ఘట్టం ఎప్పటికీ మర్చిపోలేను. అంత ఆదరణ చూపిన ప్రజల కోసం జీవితాన్ని అంకితం చేసి పని చేస్తా. నన్ను ఎలా పిలిచినా పలుకుతూ ప్రజల మధ్యనే ఉండి పని చేస్తా. ఇవాళ ప్రజలకు కష్టం వస్తే వారి మధ్యలోనే ఉన్నా. ఆ రోజూ.. ఈ రోజూ బస్సులోనే ఉన్నా.

అధిక వర్షాలు. గత పాలకుల పాపాలు ఇప్పుడు శాపాలుగా మారాయి. బుడమేరు నుంచి కొల్లేరుకు నీరు వెళ్లకుండా కబ్జాలు చేయడమే ప్రస్తుత ఈ దుస్థితికి కారణం. సర్వశక్తులు ఒడ్డి ప్రజలను ఆదుకున్నాం. వరద బాధితులకు అన్ని విధాలుగా అండగా ఉంటానని మాటిస్తున్నా. 9 రోజుల పాటు చేసిన పనులపై సంతృప్తిగా ఉంది. వరద బాధితులకు మనోధైర్యం ఇవ్వాలన్నదే నా లక్ష్యం.

# అనుక్షణం అప్రమత్తం

## కలెక్టర్లతో టెలికాన్ఫరెన్స్‌లో సీఎం చంద్రబాబు

అమరావతి (చైతన్య రథం): ఏపీలో భారీ వర్షాలు, వరదలపై మరింత అప్రమత్తంగా ఉండాలని అధికారులకు ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించారు. బుడమేరు వరద నీటి ప్రభావం తగ్గినందున కొంత ఉపశమనం లభించిందని పేర్కొన్నారు. సాయంత్రానికి అన్ని ప్రాంతాలు వరద నుంచి బయటపడొచ్చని అంచనా వేశారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో సహాయచర్యలపై అధికారులతో సీఎం టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. వరద ప్రాంతాల్లో అంటువ్యాధులు ప్రబలకుండా పూర్తిస్థాయిలో పారిశుధ్య చర్యలు చేపట్టాలని, మెడికల్ క్యాంపులు కొనసాగించాలని ముఖ్యమంత్రి సూచించారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో మిగిలిన 5 టవర్ల పరిధిలోనూ సిగ్నల్స్ పునరుద్ధరణ త్వరగా చేపట్టాలన్నారు. విజయవాడలో కొన్ని ఇళ్లు మినహా విద్యుత్ పునరుద్ధరణ పూర్తయిందని సీఎంకు అధికారులు వివరించారు. అంటువ్యాధులు ప్రబలకుండా పూర్తిస్థాయిలో పారిశుద్ధ్య పనులు చేపట్టాలని.. వైద్య శిబిరాలు కొనసాగించాలని సీఎం ఆదేశించారు. ఉత్తరాంధ్ర, గోదావరి జిల్లాల్లో పరిస్థితులపైనా కలెక్టర్లు, ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. శ్రీకాకుళం, విజయనగరం, విశాఖ, కాకినాడ, ఏలూరు, తూర్పు గోదావరి జిల్లాల కలెక్టర్లతో చంద్రబాబు మాట్లాడారు. వాహనాలు, వ్యక్తులు వెళ్లలేని ప్రాంతాల్లో డ్రోన్లు వినియోగించాలని అధికారులను ఆదేశించారు. కాల్వల్లో వరద ప్రవాహాలు, గట్ల పటిష్టతను డ్రోన్ల ద్వారా అంచనా వేయాలని సూచించారు. ఎర్రకాల్వకు వరద ఎక్కువగా వచ్చే అవకాశం ఉందని, డ్రోన్ ద్వారా బ్రీచ్ పాయింట్స్ గుర్తించాలని సూచించారు. ఏలేరు రిజర్వాయర్ లోకి వచ్చే ఇన్ ఫ్లో... అవుట్ ఫ్లో బ్యాలెన్స్ చేయాలంటూనే, ముందస్తు చర్యలు తీసుకోవడం వల్ల ప్రాణ, ఆస్తి నష్టాన్ని నివారించవచ్చని సూచించారు. ఏలేరు రిజర్వాయర్ కెనాల్స్ పరిధిలో గండ్లుపడే అవకాశం ఉన్న 3 ప్రదేశాలను గుర్తించామని సీఎం దృష్టికి కలెక్టర్ తీసుకురావడంతో.. తక్షణమే మరమ్మతులు చేయాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. ధవళేశ్వరం వద్ద నిన్న మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేశామని, నీటి ప్రవాహం తగ్గడంతో అది ఉపసంహరించామని సీఎంకు తూర్పుగోదావరి కలెక్టర్ వివరించారు. విశాఖ, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల్లో ప్రస్తుత పరిస్థితిని ముఖ్యమంత్రికి ఆయా జిల్లాల కలెక్టర్లు వివరించారు.

# విషం చిమ్మడమే వాళ్ల పని!



- వైసీపీ గత పాపాలే నేడు ప్రజలకు శాపాలు
- సర్వశక్తులు ఒడ్డి ప్రజలను ఆదుకున్నాం...
- 9 రోజులుగా ప్రజల కోసం కష్టపడుతున్నాం
- ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టీకరణ
- వరద ప్రాంతాల్లో 9వ రోజు ముఖ్యమంత్రి పర్యటన

విజయవాడ (చైతన్య రథం): పాలనా వైఫల్యాలతో ప్రజలను నిండా ముంచేసిన వైసీపీ.. సర్వశక్తులూ ఒడ్డుతున్న ప్రభుత్వంపై విషం జిమ్మడమే పనిగా పెట్టుకుందని ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. విజయవాడ వరద ప్రభావిత ప్రాంతాల్లో 9వ రోజూ సోమవారం సీఎం చంద్రబాబు పర్యటించారు. బాధితులను కలసి మాట్లాడారు. వరద పరిస్థితులపై కలెక్టరేట్‌లో ఉన్నతాధికారులతో మాట్లాడిన అనంతరం వరద ప్రభావిత ప్రాంతాల పర్యటనకు సీఎం చంద్రబాబు బయలుదేరారు. భవానీపురం నుండి సితార సెంటర్ మీదుగా ఊర్మిళానగర్ వెళ్లారు. అక్కడ జరుగుతున్న డ్రెయినేజీ క్లీనింగ్ పనులను పరిశీలించారు. అనంతరం కబేళా సెంటర్‌లో స్థానిక మహిళలతో మాట్లాడారు. వరద ప్రభావంతో తాము అన్నీ కోల్పోయామని, తమకు ఉపాధి చూపించాలని మహిళలు సీఎంను కోరారు. ప్రతి ఒక్కరినీ ఆదుకుంటానని, ఉపాధి కల్పనకు అన్ని చర్యలు తీసుకుంటానని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు హామీ ఇచ్చారు. అనంతరం వైఎస్సార్ ఫ్లైఓవర్ వద్దకు చేరుకొని, అక్కడి పరిస్థితులను పరిశీలించారు. అక్కడి నుండి మిల్క్ ప్రాజెక్ట్, చిట్టినగర్, ఎర్రకట్ట మీదుగా మ్యాంగో మార్కెట్, సింగ్‌నగర్‌కు వెళ్లారు. సింగ్‌నగర్ ఫ్లైఓవర్ వద్ద బాధిత ప్రజలతో మాట్లాడి ప్రభుత్వం కల్పిస్తోన్న సహాయక చర్యలు సంతృప్తికరంగా, సూక్రమంగా ఉన్నాయో లేదో అడిగి తెలుసుకున్నారు. అనంతరం అక్కడ సీఎం మాట్లాడుతూ.... అర్బన్ యాప్ వినియోగంపై ప్రజల్లో చైతన్యం పెంచుతామన్నారు. సర్వస్వం కోల్పోయిన వారికి జతబట్టలు ఇస్తామని హామీ ఇచ్చారు. ఆప్కో, ఇతర సంస్థల వద్ద వస్త్రాలు తెచ్చి పంపిణీ చేస్తామన్నారు. వరద బాధితులకు అన్ని రకాలుగా అండగా ఉంటామని, అధిక వర్షాలు, గత పాలకుల పాపాలు ఇప్పుడు ప్రజలకు శాపంగా మారిందన్నారు. బుడమేరు నుంచి కొల్లేరుకు నీళ్లు వెళ్లకుండా కబ్జాలు చేశారన్నారు. సర్వశక్తులు ఒడ్డి ప్రజలను ఆదుకున్నామని, వైసీపీ నాయకుల అనుచరులకు చెందిన భారీ బోట్లు వరద సమయంలో నదిలోకి ఎలా వచ్చాయని ప్రశ్నించారు. బోట్లకు లంగరు ఎందుకు వేయలేదని ప్రశ్నించారు. ప్రతి రోజు మాపై విషం చిమ్ముతున్నారని, అయినా తనకు 7 లక్షల మంది వరద బాధితుల కష్టాలే కనిపిస్తున్నాయన్నారు. వరద బాధితులకు మనోధైర్యం ఇవ్వాలనేదే తన లక్ష్యమని, వరద ప్రాంతాల్లోని ఇళ్లలోని వస్తువులన్నీ పాడైపోయాయని చంద్రబాబు ఆవేదన వ్యక్తం చేశారు. వాహనాలను కూడా మరమ్మతు చేసేందుకు కృషి చేస్తున్నామని వివరించారు. అనంతరం కలెక్టరేట్‌లో వరద పరిస్థితిపై సమీక్ష నిర్వహించారు.









## ఊరూ, వాడా ఏకమై
# నిజాన్ని గెలిపించారు!

**చంద్రబాబు అక్రమ అరెస్ట్‌కు ఏడాది పూర్తి, భువనమ్మ భావోద్వేగం**



అమరావతి(చైతన్యరథం): స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో టీడీపీ అధినేత, అప్పటి ప్రతిపక్ష నేత చంద్రబాబు అక్రమ అరెస్ట్‌కు ఏడాది పూర్తయిన సందర్భంగా ఆ నాటి ఘటనను, తదనంతరం తాను చేపట్టిన నిజం గెలవాలి యాత్రను ఆయన సతీమణి నారా భువనేశ్వరి సోమవారం గుర్తు చేసుకున్నారు. ఈ మేరకు ఎక్స్‌లో పోస్ట్ పెట్టారు. ఎంతోమంది రాజకీయ నాయకులతో పోరాడిన మా ఆయన ప్రజా జీవితంలో.. మొట్ట మొదటి సారిగా ఆయన మీద ఎన్నో కుట్రలు చేసి, అరెస్టు చేసి, లేనిపోని అబద్ధాలు ఆడుతుంటే.. నిజం గెలవాలని జనాన్ని అర్థించాను. ఊరూ వాడా ఏకమై, ప్రపంచవ్యాప్తంగా వున్న వారంతా కదిలి వచ్చి నిజాన్ని గెలిపించారు. నిజాన్ని నిలబెట్టిన ప్రతి ఒక్కరికీ పేరు పేరునా నమస్కారాలు, కృతజ్ఞతలు.

### చంద్రబాబు, లోకేష్‌ను చూస్తుంటే గర్వంగా ఉంది: బ్రాహ్మణి

చంద్రబాబు అక్రమ అరెస్ట్‌కు ఏడాది పూర్తయిన సందర్భంగా మంత్రి నారా లోకేష్ సతీమణి బ్రాహ్మణి ఎక్స్‌లో స్పందించారు. చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేసి నారా లోకేష్‌ను కదలనీయకుండా పోలీసులను మోహరించినప్పుడు ఇక ప్రజలకు దిక్కెవ్వరు అని బాధపడ్డాం. ఆ అరెస్టును తట్టుకోలేక భావోద్వేగంతో ఎంతోమంది చనిపోతుంటే తల్లడిల్లిపోయాం. నిజమే గెలిచాక, తమ ప్రాణాలకంటే మిన్నగా ఆరాధించే ప్రజల అభిమాన రుణం తీర్చుకోడానికి నిత్యం కష్టపడుతున్న చంద్రబాబుని, లోకేష్‌ని చూస్తుంటే గర్వంగా అనిపిస్తుంది.



## గండ్లు పూడ్చినచోట
# పటిష్టంగా బుడమేరు కట్ట

- 6 మీటర్లకు ఎత్తు పెంపు
- పనులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించిన మంత్రి లోకేష్
- బాధితులకు సాయంపైనా పర్యవేక్షణ
- వేగంగా నష్టం అంచనాకు చర్యలు



విజయవాడ(చైతన్యరథం): బుడమేరు గట్ల వద్ద జరుగుతున్న పనులపై మంత్రి నారా లోకేష్ సోమవారం ఎప్పటికప్పుడు అధికారులతో సమీక్ష నిర్వహించారు. జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడుతో సమన్వయం చేసుకుంటూ డ్రోన్ ద్వారా పర్యవేక్షిస్తూ పనులు మరింత వేగవంతమయ్యేలా చర్యలు తీసుకున్నారు. బుడమేరు కట్టకు పడిన భారీ గండిని పూడ్చడమే కాకుంగా ఇంకోసారి తెగకుండా ఎత్తు పెంచారు. పూడ్చడమే కష్టం అనుకొన్న గండిని పూడ్చి, బుడమేరు కట్ట ఎత్తు కూడా పెంచటం విశేషం. వస్తున్న వరదను అంచనా వేస్తూ గండ్లు పూడ్చిన చోట కట్ట ఎత్తు పెంచే పనులు వేగవంతంగా చేశారు. గండ్లు పడిన ప్రాంతంలో 6 మీటర్ల మేర కట్ట ఎత్తు పెంపు పనులు పూర్తి చేసి ప్రస్తుత కట్ట స్థాయికి తీసుకువచ్చారు. ఎప్పటికప్పుడు బుడమేరు వద్ద జరుగుతున్న పనులను డ్రోన్ ద్వారా పర్యవేక్షిస్తూ పనులను వేగవంతం చేయడానికి వివిధ శాఖల అధికారులతో లోకేష్ సంప్రదింపులు జరిపారు. యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టడంతో గండ్లు పడిన చోట వరద నీరు సీపేజ్ లీకేజీని 500 క్యూసెక్కుల నుంచి 200 క్యూసెక్కులకు తగ్గించారు. పూర్తి స్థాయిలో లీకేజీని అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. మంత్రి లోకేష్ ఆదేశాలతో లీకేజీని అరికట్టేందుకు జియో మెంబ్రేన్ షీట్‌ను అధికారులు వినియోగిస్తున్నారు.

మరోపక్క వరద బాధితులకు అందుతున్న సహాయం, నష్ట పరిహారం అంచనాలపై మంత్రి ప్రత్యేక దృష్టి సారించారు. ఇతర శాఖల మంత్రులతో సమన్వయం చేసుకుంటూ నష్ట పరిహార అంచనా పక్కాగా నిర్వహించేందుకు చర్యలు చేపట్టారు. మొత్తం 36 మంది ప్రజాప్రతినిధులను నష్టం అంచనా పర్యవేక్షణకు నియమించారు. ఒక పక్క బాధితులకు సహాయం అందిస్తూనే మరో వైపు నష్టం అంచనా వేగంగా పూర్తి చెయ్యడానికి చర్యలు తీసుకున్నారు.

# వరద బాధితులకు మేఘా సాయం

**సీఎం చంద్రబాబుకు రూ.5కోట్ల చెక్కు అందజేత**



అమరావతి(చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్‌లో వరద బాధితులను ఆదుకునేందుకు మేఘా (ఎంఈఐఎల్) సంస్థ రూ.5కోట్ల విరాళం ప్రకటించింది. ఎంఈఐఎల్ ఎండీ పీవీ కృష్ణారెడ్డి, డైరెక్టర్ (ప్రాజెక్ట్స్) సిహెచ్ సుబ్బయ్య విజయవాడలో సోమవారం సీఎం చంద్రబాబును కలిసి ఐదు కోట్ల రూపాయల చెక్‌ను అందజేశారు. అంతే కాకుండా ఎంఇఐఎల్. సంస్థ విజయవాడలో వరద బాధితులకు మూడు రోజులపాటు ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం, రాత్రి భోజనం, మంచినీళ్ల బాటిళ్లు అందించింది. విజయవాడను ముంచెత్తిన బుడమేరు గండ్లు పూడ్చివేతలో ఎంఇఐఎల్ యంత్రాంగం కీలకంగా వ్యవహరించింది.

# ప్రజలకు ఊరట, కీలక రంగాలకు ప్రోత్సాహం

**- జీఎస్టీ కౌన్సిల్ సమావేశంలో ఏపీ తరపున పయ్యావుల ప్రతిపాదనలు**



ఢిల్లీ: ప్రజలకు ఊరటనిచ్చేలా, కొన్ని కీలక రంగాలకు ప్రోత్సాహం ఇచ్చేలా వివిధ అంశాల్లో జీఎస్టీ వెసులుబాట్లు కోరుతూ రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ కొన్ని ప్రతిపాదనలు చేశారు.

దేశ రాజధాని ఢిల్లీలో సోమవారం జరిగిన జీఎస్టీ కౌన్సిల్ సమావేశంలో పాల్గొన్న పయ్యావుల ఈ మేరకు ఎనిమిది అంశాలపై కీలక ప్రతిపాదనలు చేశారు. ఏపీకి లబ్ధి చేకూరేలా కొన్ని అంశాలపై జీఎస్టీ మినహాయింపులను కోరారు.

వచ్చే జీఎస్టీ కౌన్సిల్ సమావేశాన్ని ఏపీలో నిర్వహించాలని నిర్వాహకులకు మంత్రి పయ్యావుల ఆహ్వానం పలికారు.

**మంత్రి పయ్యావుల ప్రతిపాదనలు:**

ఏపీ ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల కార్పొరేషన్ సేవలపై జీఎస్టీని మినహాయించాలి.

మద్యం తయారీలో వినియోగించే ఎక్స్‌ట్రా న్యూట్రల్ ఆల్కహాల్‌ను జీఎస్టీ నుంచి మినహాయించి వ్యాట్ పరిధిలోకి తేవాలి.

జీవిత,ఆరోగ్య బీమాలపై 15శాతంగా ఉన్న జీఎస్టీని 5 శాతానికి తగ్గించాలి. వృద్ధులు,మానసిక వికలాంగులకు జీవిత, ఆరోగ్య బీమాలపై ఉన్న జీఎస్టీ పన్నును మినహాయించాలి. ఆరోగ్య, జీవిత బీమాలపై జీఎస్టీలో వెసులుబాటు కల్పిస్తే సామాన్య ప్రజలకు భారం తగ్గుతుంది.

ఎలక్ట్రిక్ వాహనాల విడి భాగాలపై ప్రస్తుతం 18 శాతంగా ఉన్న జీఎస్టీని 5 శాతానికి కుదించాలి.

ఈవీ ఛార్జింగ్ స్టేషన్ల పైనా జీఎస్టీని తగ్గించాలి.

ఈవీ రంగానికి జీఎస్టీ నుంచి వెసులుబాట్లు కల్పిస్తే పర్యావరణహిత సమాజం ఏర్పడడానికి మరింత ఊతమిచ్చినట్టు అవుతుంది.

జీఎస్టీ చట్టం సెక్షన్ 16(4) ఉన్న ఇబ్బందులను తొలగించి.. ట్యాక్స్ పేయర్స్ ప్రయోజనాలను కాపాడాలి.

విద్యా సంస్థలు, యూనివర్శిటీల్లో శాస్త్ర సాంకేతికతను ప్రొత్సహించేందుకు వచ్చే గ్రాంట్లపై జీఎస్టీ మినహాయించాలి.

## బాధితులపై చేయి చేసుకున్న వీఆర్వోపై
# ప్రభుత్వం సీరియస్, విధుల నుండి తొలగింపు

విజయవాడ: వరద బాధితులపై చేయి చేసుకున్న వీఆర్వో జయలక్ష్మి తీరుపై ప్రభుత్వం సీరియస్ అయింది.వీఆర్వోను విధుల నుంచి తప్పిస్తున్నట్లు కృష్ణా జిల్లా కలెక్టర్ సృజన వెల్లడించారు. ఆమెకు షోకాజ్ నోటీసులు ఇచ్చినట్లు తెలిపారు. బాధితులతో సంయమనంగా వ్యవహరించాలని ఇప్పటికే సీఎం చంద్రబాబు పలుమార్లు అధికారులకు సూచించారు. బాధల్లో ఉన్న బాధితులు ఓ మాట అన్నా.. ఓపిగ్గా సమాధానం చెప్పాలని సీఎం ఆదేశాలు ఇచ్చారు. అయినా పలువురు ఉద్యోగుల తీరు మారట్లేదు. దీంతో అలాంటి వారి విషయంలో ప్రభుత్వం కఠిన వ్యవహరిస్తోంది.

మంచినీరు, ఆహారం తమ వీధిలోకి అందలేదని విజయవాడలో వరద బాధితులు ప్రశ్నించినందుకు వీఆర్వో జయలక్ష్మి ఒకరి చెంప పగలగొట్టారు. అక్కడితో ఆగకుండా పోలీసులు ముందే బాధితుడిని దుర్భాషలాడారు. నన్నే ప్రశ్నిస్తావా? అంటూ బాధితులపైనే అధికారులకు ఫిర్యాదు చేశారు. భోజనాలు, మంచినీరు అందటం లేదని ప్రశ్నించినందుకు ఇలా ఓ వీఆర్వో, వరద బాధితులపై చేయి చేసుకోవడం వివాదానికి దారి తీసింది. ఆమె వైఖరిపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ క్రమంలోనే ఉన్నతాధికారులు ఆమెపై చర్యలు తీసుకున్నారు.

# మేము సైతం...

# వరద బాధితులకు సాయం కోసం

**సీఎం చంద్రబాబును కలిసి పెద్ద ఎత్తున విరాళాలు అందించిన దాతలు**

**తోచిన సాయంతో ముందుకు రావాలన్న సీఎం పిలుపునకు భారీ స్పందన**

అమరావతి(చైతన్యరథం): వరద బాధితులను ఆదుకునేందుకు ప్రజల నుంచి అనూహ్య స్పందన లభిస్తోంది. ముఖ్యమంత్రి సహాయ నిధికి విరాళాలు వెల్లువలా వస్తున్నాయి. ప్రపంచవ్యాప్తంగా వివిధ రంగాల్లో స్థిరపడిన తెలుగువారు బాధితులను ఆదుకునేందుకు తమ వంతు చేయూతనిస్తున్నారు. వరద బాధితులను అందే సహాయ చర్యలను నిత్యం పర్యవేక్షిస్తూ 9 రోజులుగా విజయవాడ కలెక్టరేట్ లోనే ఉంటున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును సోమవారం కలిసి పలువురు విరాళాల చెక్కులను అందజేశారు. దాతలకు సీఎం అభినందనలు తెలిపారు. చరిత్రలో కనీవినీ ఎరుగని రీతిలో వచ్చిన వరదలతో తీవ్రంగా నష్టపోయిన బాధితులను తిరిగి సాధారణ స్థితికి చేర్చేందుకు తమ వంతు సహకారం అందిస్తున్న వారికి సీఎం కృతజ్ఞతలు తెలిపారు.


## జీఎంఆర్, ఏఐజీ హాస్పిటల్స్ విరాళాలు

సీఎంను కలిసి విరాళాలు అందించిన వారిలో...విశాఖపట్నానికి చెందిన జీఎమ్ఆర్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ చల్లా ప్రసన్న, సీఈఓ మనోమేరాయ్ రూ.2.5 కోట్లు, హైదరాబాద్ ఏఐజీ హాస్పిటల్స్ ఛైర్మన్ డాక్టర్ డి.నాగేశ్వరరెడ్డి రూ.1 కోటి(ఆన్ లైన్ ట్రాన్సాక్షన్), వెల్ జాన్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ అధినేత వెలమాటి జనార్ధన్ రావు రూ.1 కోటి చెక్కులను సీఎంకు అందించారు. మెప్మా తరపున ఐఏఎస్ తేజ్ భరత్ రూ.1 కోటి, ప్రసాద్ సీడ్స్ అధినేత ప్రసాద్ రూ.50 లక్షలు, తణుకు ఎమ్మెల్యే అరిమిల్లి రాధాకృష్ణ ఆధ్వర్యంలో సింగపూర్ ప్రవాస తెలుగువారు రూ.17 లక్షల 50 వేలు, సిద్ధార్థ మెడికల్ కాలేజీ పూర్వవిద్యార్థి డాక్టర్ అమ్మన్న రూ.15 లక్షలు, పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు రూ.10 లక్షలు, ఎన్ఆర్ఐలు సురేష్ మానుకొండ, ఉప్పు వినోద్ బాబు, వరదా అమర్ రూ.10 లక్షలు అందించారు.

ఏపీ ప్రభుత్వ డాక్టర్స్ అసోసియేషన్ నుండి డాక్టర్ ఐ.బాబ్జి శ్యామ్ కుమార్ రూ.6 లక్షలు, బెస్ట్ ఆగ్రో లైఫ్ లిమిటెడ్ యాజమాన్యం సూర్యదేవర బాబు-వెంకట రమా ప్రసాద్ రూ.5 లక్షలు, వల్లూరి రవీంద్రనాథ్, తేజ్, రూ.5 లక్షలు, మండపేట నియోజకవర్గం నుండి రైస్ మిల్లర్స్ తరపున రూ.5 లక్షలు, ఛాంబరాఫ్ కామర్స్ తరపున రూ.1.5 లక్షలు, రోటరీ క్లబ్ తరపున రూ.75 వేలకు సంబంధించిన చెక్కులను ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు అందించారు. మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్ రూ.5 లక్షలు, బెస్ట్ అగ్రోలైఫ్ లిమిటెడ్ సంస్థ రూ.5 లక్షలు, ది అలమూరు తాలూకా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ తరపున రూ.5 లక్షలు సీఎంకు అందజేశారు.

తెలుగునాడు ఉపాధ్యాయ సంఘం రూ.4 లక్షలు, టి.సతీష్ రూ.3 లక్షలు, పాలడుగు పార్వతీదేవి రూ.3 లక్షలు, ప్రసాద్ నాయుడు రూ.2 లక్షల 116, గాంధీ-వసుమతి రూ.2 లక్షల 16లు, కొత్తపల్లి గాంధీ రూ.1 లక్ష, కెవిఎస్పీ ప్రసాద్ రూ.1 లక్ష, యలమంచిలి విమలాబాయ్ రూ.1 లక్ష, తోటకూర రాజారత్నం బాబు రూ.1 లక్ష, టి.కిషోర్ కుమార్ రూ.1,11,116లు అందించారు. గారపాటి శ్రీలక్ష్మి రూ.1 లక్ష, పులి వెంకటేశ్వర్లు రూ.1 లక్ష, కె. ప్రభాకర్ రావు రూ.75 వేలు, కరణం పద్మజ బంగారపు ఉంగరం, దివ్యాంగుడు వి.బాబూరావు, కెఆర్ జడ్పీహైస్కూల్ ఓల్డ్ స్టూడెంట్ రూ.50 వేలు, కరుసల శైలజా రూ.50 వేలు, ఏ.బాలాజీ ప్రసాద్ రూ.50 వేలు, జీఎస్.బీ.వీ.ప్రసాద్ రావు రూ.50 వేలు, చలసాని సుబ్బారావు రూ.40 వేలు, చలసాని భార్గవి రూ.32 వేలు, జి.సాంబశివరావు రూ.10 వేలు, ఆర్.రాధాకృష్ణ రూ.10 వేలు అందించారు.

























విశాఖపట్నానికి చెందిన జీఎమ్ఆర్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ చల్లా ప్రసన్న, సీఈఓ మనోమేరాయ్ కలిసి రూ.2.5 కోట్లు



వెల్ జాన్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ అధినేత వెలమాటి జనార్ధన్‌రావు రూ.1 కోటి



వరద బాధితుల సహాయానికి 50 లక్షల రూపాయల విరాళం ఇచ్చిన ప్రసాద్ సీడ్స్ చైర్మన్ కారుమంచి ప్రసాద్




తణుకు ఎమ్మెల్యే అరిమిల్లి రాధాకృష్ణ ఆధ్వర్యంలో సింగపూర్ ప్రవాస తెలుగువారు రూ.17 లక్షల 50 వేలు



ఎన్ఆర్ఐలు సురేష్ మానుకొండ, ఉప్పు వినోద్ బాబు, వరదా అమర్ రూ.10 లక్షలు అందించారు.

# విరివిగా విరాళాలు

## మంత్రి లోకేష్‌కు చెక్కులు అందజేసిన దాతలు

విజయవాడ(చైతన్యరథం): సీఎం చంద్రబాబు పిలుపు మేరకు వరద బాధితులను ఆదుకునేందుకు పలువురు దాతలు ముందుకు వస్తున్నారు. ఈ మేరకు పలువురు ప్రముఖులు సోమవారం మంత్రి లోకేష్‌ను కలిసి చెక్కులు అందజేశారు. గూడురు ఎమ్మెల్యే పాశిం సునీల్‌కుమార్, నియోజకవర్గ టీడీపీ నేతలు కలిసి రూ.34,47,442 అందజేశారు. హైదరాబాద్‌కు చెందిన ప్రకాశ్ ఆర్ట్స్ ఛైర్మన్ సీడీవీ సుబ్బారావు రూ.25 లక్షలు, చంద్రగిరి నియోజకవర్గానికి చెందిన డాలర్స్ దివాకర్‌రెడ్డి రూ.10 లక్షలు, విజయవాడకు చెందిన పీవీఎస్ లేబరేటరీస్ అధినేత పీవీ శేషయ్య రూ.10 లక్షలు, పెనమలూరుకు చెందిన ఎంవీఆర్ చౌదరి రూ.5లక్షలు, మచిలీపట్నంకు చెందిన ఎస్ఆర్‌వై రామనాథ్ దేవీప్రసాద్ రూ.లక్ష,ఎస్ఆర్‌వై శిల్పాదేవి రూ.లక్ష, కాకినాడ చెందిన యునైటెడ్ ప్రైవేట్ ఎడ్యుకేషన్ సంస్థ అధినేత ఎమ్ శ్రీవిజయ్ రూ.2 లక్షలు అందజేశారు. వరద బాధితులను ఆదుకునేందుకు సీఎమ్ఆర్ఎఫ్‌కు విరాళాలు అందజేసిన దాతలకు మంత్రి నారా లోకేష్ కృతజ్ఞతలు తెలియజేశారు.


















# 74 ఏళ్ల వయసులోనూ ప్రజల కోసం కష్టపడుతున్న సీఎం చంద్రబాబు

- లలితా జ్యూయలర్స్ అధినేత కిరణ్ ప్రశంస
- వరద బాధితులకు రూ.కోటి విరాళం

విజయవాడ (చైతన్యరథం): ముఖ్యమంత్రి చంద్రబాబు 74 ఏళ్ల వయసులోనూ వరద బాధిత ప్రాంతాల్లో సహాయ కార్యక్రమాలను నిర్విరామంగా పర్యవేక్షిస్తూ ఎంతో కష్టపడుతున్నారని లలితా జ్యూయలర్స్ అధినేత కిరణ్ ప్రశంసించారు. విజయవాడ వరద బాధితుల కోసం కిరణ్ రూ.కోటి విరాళం ఇచ్చారు. సోమవారం సీఎం చంద్రబాబును కలిసి విరాళం అందజేశారు. ఈ సందర్భంగా కిరణ్ మాట్లాడుతూ వరద బాధితుల కోసం రూ.కోటి విరాళం ఇస్తున్నాను.. అందరూ కూడా తోచిన సాయం చేయాలని కోరారు. వరద బాధితులను ఆదుకునేందుకు ప్రభుత్వం శాయశక్తులా కృషి చేస్తోందన్నారు. ఇది ప్రభుత్వానికి అండగా నిలబడాల్సిన సమయం అన్నారు. డబ్బులు ఊరికే రావు.. కానీ సంపాదించిన సొమ్మును దానం చేసినప్పుడే దానికి ఒక సార్థకత ఉంటుందన్నారు. రూ.10, రూ.100 ఎంతైనా సరే ఎవరి స్థోమతను బట్టి వారు వరద బాధితుల కోసం సాయం చేసేందుకు ముందుకు రావాలన్నారు.



చైతన్యరథం

# నాడు 33 మందిని బలిచేసిన సైకో..

- అన్నమయ్య డ్యామ్ ఘటనను గుర్తు చేసుకుంటున్న ప్రజలు
- పూంఛా ప్రాజెక్టు కట్ట కొట్టుకుపోతే డ్యామ్ గేట్లు ఎత్తలేదు
- ఇసుక మాఫియా యంత్రాలు, లారీలను కాపాడుకోవడానికే...
- ఫలితంగా వేలాది మంది ప్రజలు సర్వస్వం కోల్పోయారు
- సొంత జిల్లాలో వరద బాధితులకు చేసింది శూన్యం
- మళ్లీ బుడమేరు పనులు ఆపేసి దురాక్రమణలతో గండ్లు
- ఫలితంగా నేడు విజయవాడను ముంచెత్తిన వరద
- పాపాన్ని కప్పిపుచ్చుకునేందుకు చంద్రబాబుపై విషప్రచారం
- టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు ధ్వజం



మంగళగిరి(చైతన్యరథం): నాడు సొంత జిల్లాలో అన్నమయ్య డ్యామ్ కొట్టుకుపోయిన ఘటనలో 33 మందిని బలిచేసిన పాపం సైకో జగన్‌రెడ్డిదేనని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు ఒక ప్రకటనలో విమర్శించారు. అప్పటి ఘటనలో వేలాది మంది సర్వస్వం కోల్పోతే ఎటువంటి సాయం చేయలేదన్నారు. వైసీపీ నేతల ఇసుక మాఫియా యంత్రాలు, లారీలను కాపాడుకోవడానికి నాడు గేట్లు ఎత్తకపోవడంతోనే ఆ ఘటన జరిగిందన్నారు. నేడు బుడమేరు ఘటన ఇటువంటిదేనని మండిపడ్డారు. చంద్రబాబు చేపట్టిన బుడమేరు పనులను జగన్ నిలిపివేయించారన్నారు. వైసీపీ నేతలు బుడమేరును దురాక్రమణ చేయడంతో నేడు గండ్లు పడి వరద విజయవాడను ముంచెత్తిందని ధ్వజమెత్తారు.

## అన్నమయ్య డ్యామ్ ఘటనకు బాధ్యులెవరు?

వైఎస్సార్ కడప జిల్లాలో 2021 నవంబరు 18న రాత్రి సుమారు 11 గంటల సమయంలో పింఛా ప్రాజెక్టు కట్ట కొట్టుకుపోయి ఆ వరద అన్నమయ్య డ్యామ్‌పై పడింది. నవంబరు 19న ఉదయం 5.30 గంటల ప్రాంతంలో అన్నమయ్య డ్యామ్ కొట్టుకు పోయింది. ఆ వరదలో 33 మంది నిలువునా ప్రాణాలు కోల్పోయారు. రాజంపేట, నంద లూరు మండలాల్లోని దాదాపు పది పల్లెలు మునిగిపోయాయి. వేలాది మంది ప్రజలు తమ ఇళ్లతో పాటు సర్వస్వం కోల్పోయారు. వేలాది ఎకరాల్లో పొలాలు ఇసుక మేటలు వేసి పంటలు కోల్పోయారు. పశువులు, గొర్రెలు వరదల్లో కొట్టుకుపోయి జగన్‌రెడ్డి సొంత జిల్లా ప్రజలు దిక్కులేని వారయ్యారు. దీనికి బాధ్యులెవరు? పింఛా వరద అన్నమయ్య డ్యామ్‌పై పడడానికి 6 గంటలకు పైగా సమయం పట్టింది. ఈ 6 గంటల వ్యవధిలో జగన్ ప్రభు త్వం, వాలంటీర్లు గ్రామస్థులను తగు స్థాయిలో అప్రమత్తం చేయలేదు. పైగా అన్నమయ్య డ్యామ్ గేట్లు కూడా ఎత్తలేదు. నదిలో ఉన్న వైకాపా ఇసుక మాఫియా యంత్రాలు, లారీలను కాపాడుకోవడానికి గేట్లు ఎత్తలేదన్నది వాస్తవం. జగన్‌రెడ్డికి పది గ్రామాల ప్రజలు, పశుపక్షాదుల ప్రాణాలకన్నా తన ఇసుక మాఫియానే ఎక్కువైంది. దీంతో 33 మంది గ్రామస్తుల ప్రాణాలు, వందలాది పశువులు, గొర్రెలు, ఇళ్లల్లోని సర్వస్వం వరదపాలైంది.

## నాటి ప్రభుత్వం నిర్లక్ష్యం... ఈ ఘటన ఇప్పటికీ గుర్తుండిపోతుంది

రాజంపేట రూరల్ మందపల్లె గ్రామంలోని పాలేశ్వరం దేవాలయ పూజారి గిరిప్రసాద్ కార్తీక పౌర్ణమి పూజా కార్యక్రమాల నిర్వహణకు ఉదయం 5 గంటలకు 9 మంది కుటుంబ సభ్యులతో గుడికి చేరారు. ఆ దేవాలయం 60 అడుగుల ఎత్తుగల ప్రాంతంలో నిర్మించి ఉంది. హఠాత్తుగా వచ్చిన అన్నమయ్య డ్యాం వరద నీరు దేవాలయాన్ని ముంచెత్తింది. పూజారి గోపురం యొక్క శిఖరాన్ని పట్టుకుని ప్రాణాలు దక్కించుకున్నారు. తన కళ్లముందే తన 9 మంది కుటుంబసభ్యులు భార్య, ఇద్దరు కుమార్తెలు, కుమారుడు, వదిన, ఆమె కుమార్తె, ఇద్దరు పిల్లలు కొట్టుకుపోతుంటే ఏమీ చేయలేని నిస్సహాయ స్థితిలో ఉండిపో యా డు. ఐదు రోజుల తర్వాత కుళ్లిపోయిన పూజారి కుటుంబం శవాలు బయటపడ్డాయి. ఇలా వరదలకు 33 మంది ప్రాణాలు బలయ్యాయంటే జగన్‌రెడ్డి పాపం కాదా?

## అన్నమయ్య డ్యామ్ బాధితులకు మీరు చేసిందేమిటి?

అన్నమయ్య డ్యామ్ విపత్తు జరిగిన 13 రోజుల తర్వాత అంటే డిసెంబర్ 2న జగన్ రెడ్డి బాధితుల పరామర్శకు పులపత్తూరుకు పరదాల మధ్య మొక్కుబడి పర్యటన చేశారు. కొట్టుకుపోయిన ఇళ్లకు బదులు మూడు నెలల్లో ఇళ్లు నిర్మించి మూడు నెలల్లో తాళాలు బాధితుల చేతుల్లో పెడతామని హామీ ఇచ్చారు. మూడేళ్లయినా పది శాతం అంటే 40 ఇళ్లు మాత్రమే నిర్మించారు. మిగతా వందలాది వరద బాధితులు గుడిసెలు వేసుకుని పాముల తో కాపురం చేస్తున్నారు. అప్పుచేసి బేస్‌మెంట్ వేసుకున్న బాధితులకు బిల్లులు ఇవ్వక మొండి చేయి చూపారు. ఇప్పటికీ పొలాల్లో ఇసుకమేటలు తీయలేదు. దీంతో బాధితులు హైకోర్టును ఆశ్రయించారు. కరెంటు సరఫరా ఇవ్వడానికి 6 నెలలకు పైగా పట్టింది. చెయ్యే రుకు కాంక్రీట్ ప్రొటెక్షన్ వాల్ నిర్మిస్తామన్న హామీని జగన్ నెరవేర్చలేదు. మూడేళ్లయినా కొట్టుకుపోయిన అన్నమయ్య డ్యామ్‌ను తిరిగి నిర్మించలేదు. ఎక్కడి గొంగళి అక్కడే అన్న చందంగా పరిస్థితి ఉంది. సొంత జిల్లా ప్రజలకే ఎగనామం పెట్టిన జగన్‌రెడ్డి విజయవాడ వరద సహాయక చర్యలపై నోరు పారేసుకుంటున్నారు. పచ్చి అబద్ధాలు మాట్లాడుతున్నారు. అన్నమయ్య బాధితులను చంద్రబాబు విపత్తు జరిగిన మూడురోజుల లోనే పరామర్శించారు. చనిపోయిన బాధిత కుటుంబాలకు ఎన్టీఆర్ ట్రస్టు నుంచి నారా భువనేశ్వరి ద్వారా ఒక్కో కుటుంబానికి లక్ష చొప్పున రూ.48 లక్షలు ఆర్థిక సహాయం అం దించారు. టీడీపీ నేతలు, కార్యకర్తలు బాధితులకు పెద్దఎత్తున సహాయ కార్యక్రమాలు చేశారు.

## లక్షల కోట్లు దోచి రూ.కోటి సాయమా?

బుడమేరు వరద బాధితులకు తగుస్థాయిలో సాయం చేయడానికి జగన్‌కు చేతులు రాలేదు. లక్షల కోట్ల దోపిడీ సొమ్ము గల ఆయన కేవలం కోటి ఇస్తానని ఒక ప్రకటన చేసి చేతులు దులుపుకున్నారు. ఆయన ఆస్తితో పోలిస్తే వెయ్యో వంతు కూడా లేని కొందరు సినిమా నటులు, దాతలు జగన్ కన్నా పెద్ద మొత్తంలో బాధితులకు సహాయం చేశారు. ఆయన సహాయం చేయకపోగా బెంగళూరులో కూర్చుని కాంగ్రెస్ నాయకులతో విందులు చేసుకుంటూ నిద్రాహారాలు మాని పనిచేస్తున్న చంద్రబాబుపై బురద జల్లుతున్నారు.

## పాపాన్ని కప్పిపుచ్చుకునేందుకు చంద్రబాబు, వేమూరిపై అబద్ధాలా?

బుడమేరు ప్రజలకు చంద్రబాబు ప్రభుత్వం రూ.220 కోట్లతో కాంట్రాక్టరుకు పనులు అప్పగించగా జగన్ ఆ పనులను నిలిపివేశారు. రూ.23 కోట్ల వరకు పనులు చేసిన కాం ట్రాక్టర్‌కు 13 కోట్లు బిల్లులు చెల్లించనందున పనులు జరగలేదు. ఆ పనులు జరిగి ఉంటే నేడు ఈ విపత్తు జరిగి ఉండేది కాదు. బుడమేరు పాపం జగన్‌రెడ్డిదే. ఆ దుర్మార్గాన్ని కప్పిపుచ్చుకోవడానికి చంద్రబాబు ఇంటి కోసం, వేమూరి రాధాకృష్ణ మినీ హైడల్ కోసం వెలగలేరు గేట్లు ఎత్తారని అబద్ధాలు చెబుతున్నారు. వెలగలేరు నుంచి వరద కృష్ణా నది లో కలిసే స్థితి లేదు. కృష్ణా నది వరద ఎగతన్నింది. బుడమేరు వరద తీసుకొనే స్థితి లేద నేది వాస్తవం. వెలగలేరు గేట్లు ఎత్తకపోతే పై గ్రామాలు, ఎన్టీపీసీ విద్యుత్ ప్లాంట్ పూర్తిగా దెబ్బతిని పోయేవి. అన్నమయ్య డ్యామ్ లాగా మొత్తం వెలగలేరు డ్యామ్ కొట్టుకుపోయి పెద్ద ఎత్తున విజయవాడలో ప్రాణ నష్టం జరిగి ఉండేది. బుడమేరును వైసీపీ మంత్రులు, నేతలు దురాక్రమణ చేశారు. కాంట్రాక్టు పనులు నిలిపేశారు. ఈ రెండు కారణాల వల్ల విజయ వాడ సగం మునిగిపోయిందన్నది వాస్తవం.

## యంత్రాంగాన్ని కదిలించిన చంద్రబాబు

చంద్రబాబు క్షేత్రస్థాయిలో వరద ప్రాంతాల్లోనే మకాం వేసి తొమ్మిది రోజుల నుంచి అక్కడే ఉంటూ ప్రభుత్వ యంత్రాంగం, కేంద్రం, స్వచ్ఛంద సంస్థలు, సైన్యం, ఎన్‌డీఆర్‌ఎఫ్, ఎస్‌డీ ఆర్‌ఎఫ్‌లను కదిలించి ప్రాణ, ఆస్తి నష్టం తగ్గించగలిగారు. తక్కువ సమయంలోనే బాధితు లకు ఎక్కువ భాగం సాయం అందించేలా చూశారు. 1.10 లక్షల కుటుంబాలకు నిత్యావస ర సరుకులు అందించడం రికార్డు. అలాగే 97 లక్షల మందికి భోజనాలు, 94 లక్షల వాటర్ బాటిల్స్ పంపిణీ, 28 లక్షల లీటర్ల పాలు సరఫరా, 41 లక్షల బిస్కెట్స్ పాకెట్స్, 163 మెట్రిక్ టన్నుల కూరగాయలు, 2,090 ట్రిప్పుల వాటర్ ట్యాంకర్లు, ఫైరింజన్ల ద్వారా 27 వేల ఇళ్లు క్లీనింగ్ చేయడం దేశానికే ఆదర్శం. ఈ విపత్తు సేవా యజ్ఞంలో సీఎం చంద్రబాబు, నారా లోకేష్‌తో పాటు 11 మంది ఎన్డీయే మంత్రులు, 36 మంది ఎమ్మెల్యేలు, టీడీపీ డివిజన్, క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్‌చార్జ్‌లు 1,700 మందితో పాటు వేల మంది కార్యకర్తలు నిద్రాహారాలు మాని పాల్గొన్నారు.

## వరదల్లో సాయం చేస్తుంటే విష ప్రచారమా?

వరద ప్రాంతాలలో 77,500 వాటర్ కనెక్షన్లలో 65,353కు పైగా కనెక్షన్లు పునరు ద్ధరించారు. చంద్రబాబు ప్రభుత్వం ప్రతి ఇంటికి 25 కిలోల బియ్యం, రెండు కిలోల బం గాళాదుంపలు, రెండు కిలోల కందిపప్పు, ఒక కిలో చక్కెర, ఒక లీటర్ పామాయిల్, బిస్కెట్లు వరద బాధితులకు అందించింది. జగన్ ప్రభుత్వం గోదావరి వరద బాధితులకు ఐదు కిలోల బియ్యం, 50 గ్రాముల కందిపప్పు, నాలుగు టమోటాలు, నాలుగు బంగాళా దుంపలు మాత్రమే బాధితులకు విదిలించింది. మానవత్వం లేని జగన్ ఆపద్బాంధ వుడైన చంద్రన్నను నిందిస్తున్నాడు. ప్రకాశం బ్యారేజీలో వరద సమయంలోనే 17 టన్నుల బరువు గల మూడు కౌంటర్ వెయిట్ బార్లను యుద్ధప్రాతిపదికన ఏర్పాటు చేయించారు. వర్షంలోనే బుడమేరుకు ఏర్పడ్డ మూడు గండ్లను పూడ్చించారు. కొండవీటి కాల్వ గుర్రపు డెక్కను తొలగించారు. వరద నష్టాన్ని అంచనా వేయించి రూ.6,800 కోట్ల కేంద్ర సాయం కోరారు. కేంద్రమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ వరద ప్రాంతాల్లో పర్యటన చేశారు. వైసీపీ జెండా రంగులు కలిగిన మూడు పెద్ద బరస్ పడవలను ఒకటిగా ఇనుప గొలుసులతో కట్టి ప్రకాశం బ్యారేజీని ఢీకొట్టించారు. దీంతో కౌంటర్ వెయిట్‌లు పగిలిపోయాయి. ఆ పెద్ద ఇనుప పడవలు గేటు దిమ్మెలను ఢీకొట్టి ఉంటే ప్రకాశం బ్యారేజ్ గల్లంతై పెను ఉపద్రవం జరిగి ఉండేది. ఈ కుట్రపై ఎఫ్ఐఆర్ నమోదు చేసి విచారణ చేస్తున్నారు. వైసీపీ నేతలైన నందిగం సురేష్, తలశిల రఘురాం అనుచరులవిగా ఆ పడవలు గుర్తింపబడ్డాయి.

## హార్డ్‌వర్క్ చంద్రబాబు ప్రత్యేకం.. జగన్‌ను నమ్ముకుంటే జైలుపాలే

ఉండవల్లి ఇల్లు మునిగిపోతుంది కాబట్టి విజయవాడకు మకాం మార్చారని పచ్చి అబద్ధాలు చెప్పారు. నేడే కాదు హుదుహుద్ తుఫాన్ సమయంలో విశాఖలో తొమ్మిది రోజులు మకాం వేశారు. కోనసీమ తుఫాన్ సందర్భంగా రాజమండ్రిలో మకాం వేసి చంద్ర న్న బాధితులను ఆదుకున్నది నిజం కాదా? ప్రజలు ఎక్కడ ఆపదలో ఉంటే వెంటనే అక్కడ చంద్రన్న వాలిపోవడం ఆయన స్వభావం. రోమ్ నగరం తగలబడిపోతుంటే ఫిడేల్ వాయిం చుకుంటూ రాజప్రసాదంలో కూర్చున్న నీరో చక్రవర్తిలాగా జగన్ తాడేపల్లి లేదా బెంగుళూ రు ప్యాలెస్‌లకు పరిమితం అవుతారు. తన దుర్మార్గాలను కప్పిపుచ్చుకోవడానికి సీఎం క్షేత్రస్థాయికి వెళితే పనులకు ఆటంకం అంటూ జగన్ తప్పుడు మాటలు చెబుతు న్నారు. జగన్ క్షేత్రస్థాయిలో ఉండకుండా గాలిలో హెలికాప్టర్లలో తిరిగినప్పుడు గోదావరి వరదల్లో, అన్నమయ్య డ్యామ్ వరద సహాయ చర్యలు ఎందుకు వైఫల్యం చెందాయి? వాలంటీర్లవల్ల అక్కడ ప్రత్యేకంగా ఒరిగిందేమిటి? నాయకుడు ముందుండి జట్టును విజయం వైపు నడిపించడం నాయకత్వం కళ. స్మార్ట్, హార్డ్‌వర్క్ చంద్రబాబు ప్రత్యేకత. అందుకే 17 మంది ఏపీ సీఎంలలో చంద్రబాబు ఒక్కరే 14 ఏళ్లు సీఎంగా ఉండగలిగారు. చంద్రబాబు నాయకత్వ విధానమే అడ్వాన్స్‌డ్ లీడర్‌షిప్ మోడల్. జగన్ వద్ద నాయకత్వ పాఠాలు నేర్చుకునే వారి భవిష్యత్తు జైలుపాలే. నాయకత్వ విధానం గురించి చంద్రబాబుకు జగన్ చెప్పడమంటే ఆంజనేయుని ముందు కల్లుతాగిన కోతి కుప్పిగంతులు వేయడం కాక మరేమౌతుంది?

## బోడిగుండుకు మోకాలికి ముడివేయడం కాదా?

వేమూరి రాధాకృష్ణ మినీ హైడల్ ప్రాజెక్టు వల్ల విజయవాడ విపత్తు జరిగిందని చెప్పడం బోడి గుండుకు మోకాలికి ముడివేయడం కాదా? నష్టపరిహారం ఇచ్చి మినీ హైడల్‌ను తీసుకోవచ్చని రాధాకృష్ణ కోర్టుకు వెళ్లారు. జగన్ నిజంగా విజ యవాడను ఉద్ధరించదలచుకుంటే చట్టప్రకారం నష్టపరిహారమిచ్చి మినీ హైడల్‌ను తీసుకుని బుడమేరు ఆధునికీకరణ పనులు ఎందుకు పూర్తిచేయలేదు? ఐదేళ్ల తన అరాచక పాలనలో దుర్మార్గాలను కప్పిపుచ్చుకోవడానికి చంద్రబాబు, వేమూరి రాధాకృష్ణపై పచ్చి అబద్ధాలు ప్రచారం చేస్తూ ప్రజలను వంచించే పనికి తెగబడ్డారు. అవినీతి, అబద్ధాలు, నేరాలు, కుట్రలు, విద్వేష రాజకీయాలు ఎల్లకాలం సాగవని, ప్రజలు ఎక్కువ కాలం మోసపోరని జగన్ తెలుసుకుని తన తీరు మార్చుకోకుంటే రాష్ట్ర ప్రగతి రథచక్రాల కింద పడి నలిగిపోక తప్పదు.

# ప్రకాశం బ్యారేజీలో బోట్ల ఘటనపై ముమ్మర దర్యాప్తు

- విచారణలో ఒక్కో అంశం వెలుగుచూస్తోంది
- అన్నదాతలకు నష్టం చేయాలని చూశారు
- ఎంతటివారైనా కఠినచర్యలు తీసుకుంటాం
- ఘటనపై ముఖ్యమంత్రి సీరియస్‌గా ఉన్నారు
- రెండురోజుల్లో కౌంటర్ వెయిట్ల పునరుద్ధరణ
- రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు



విజయవాడ(చైతన్యరథం): ప్రకాశం బ్యారేజీని ఐదు బోట్లు ఢీకొన్న ఘటనపై ముమ్మర దర్యాప్తు జరుగుతుందని, అన్నదాతలను నష్టపరిచేందుకు ప్రయత్నించిన వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని జలవనరుల మంత్రి నిమ్మల రామానాయుడు హెచ్చరించారు. సోమవారం మంత్రి ఎన్టీఆర్ జిల్లా కలెక్టరేట్‌లో మీడియాతో మాట్లాడారు. 1854 నుంచి 1952 వరకు దాదాపు 100 సంవత్సరాల పాటు ఉమ్మడి కృష్ణా, గుంటూరు, ప్రకాశం, పశ్చిమగోదావరి జిల్లాలకు బ్యారేజీ సేవలందించిందని, 1952లో వచ్చిన వరదలకు బ్యారేజీ దెబ్బతినడంతో ప్రభుత్వం పునర్నిర్మాణం చేసి మాజీ ముఖ్యమంత్రి టంగుటూరి ప్రకాశం పంతులు పేరు పెట్టడం జరిగిందన్నారు. 1957 నుంచి దాదాపు 13.8 లక్షల ఎకరాలకు సాగునీరు, లక్షలాది మంది ప్రజలకు తాగునీరు అందుతున్నాయని, బ్యారేజీ ఉమ్మడి కృష్ణా, గుంటూరు, ప్రకాశం, పశ్చిమగోదావరి జిల్లాలకు వరప్రదాయనిగా నిర్విరా మంగా సేవలందిస్తోందని తెలిపారు. పాత ఆనకట్ట వంద సంవత్సరాలు, కొత్త ఆనకట్టకు దాదాపు 70 సంవత్సరాల చరిత్ర ఉంది. అంటే దాదాపు 170 ఏళ్ల ఘన చరిత్ర ప్రకాశం బ్యారేజీకి ఉంది. 11,42,000 క్యూసెక్కుల వరద నీరు వచ్చిన కీలక పరిస్థితిలో ఐదు బోట్లు ప్రకాశం బ్యారేజీని ఢీకొనడం వెనుక కుట్రకోణం ఉందనే అభిప్రాయం అందరిలోనూ ఉందన్నారు. ఘటనపై వాస్తవాలను వెలికి తీసేందుకు దర్యాప్తు సంస్థలు ముమ్మరంగా విచా రణ చేస్తున్నాయని తెలిపారు.

### ఘటనపై చాలా అనుమానాలు ఉన్నాయి

ఒక్కొక్కటీ 40-50 టన్నుల బరువున్న ఐదు బోట్లు అధిక వరద వస్తున్న సమయంలో ప్రకాశం బ్యారేజీకి చెందిన 67, 69, 70 గేట్లను దాటుకుని కౌంటర్ వెయిట్‌ను బలంగా ఢీకొట్టాయి. కౌంటర్ వెయిట్‌ను కాకుండా గేట్లను, ప్రధాన కట్టడాన్ని ఢీకొని ఉంటే ఐదారు జిల్లాలకు ఎంత నష్టం జరిగేదో ఊహించడానికి కష్టంగా ఉంది. ఈ మొత్తం ఘటనపై దర్యాప్తు చేయాలని ఇరిగేషన్ శాఖ నుంచి పోలీస్ శాఖకు ఫిర్యాదు చేయడంతో వేగంగా దర్యాప్తు జరుగుతుంది. ఈ మొత్తం ఘటనపై పలు అనుమానాలు ఉన్నాయని రైతులు, రైతు సంఘాలు చెబుతున్నాయి. ఇలాంటి అధిక బరువు కలిగిన బోట్లను సాధారణంగా నది ఒడ్డున లంగర్ వేసి ఉంచుతారు. ఒక్కో బోటు విలువ రూ.40-50 లక్షలు ఉంటే.. అంతటి విలువైన 3 బోట్లను ఒకే ప్లాస్టిక్ తాడుతో కట్టడం చాలా అనుమానాలకు తావిస్తోంది. ఇంతటి విలువైన పడవలను జాగ్రత్త చేసుకోకుండా ఉద్దేశ పూర్వకంగానే ఇలా బ్యారేజీని ఢీకొట్టేలా చేశారా అనే అనుమానాలు వస్తున్నాయి.

### బోట్ల యజమానికి వైసీపీతో సంబంధాలు

మొత్తం ఐదు బోట్లలో ఒకటి గేట్ల మధ్య నుంచి కిందకు వెళ్లిపోగా మూడు బోట్లను గుర్తించడం జరిగింది. మరో బోటు ఆచూకీ తెలుసుకుంటున్నాం. గుర్తించిన మూడు బోట్లకు యజమాని ఒకరే కావడంతో అనుమానానికి దారితీస్తోంది. వాటి యజమాని అయిన ఉషాద్రి అనే వ్యక్తి కోమటి రామ్మోహన్‌కు అనుచరుడిగా ఉన్నారు. ఈ రామ్మోహన్‌కు తలశిల రఘురాంతో బంధుత్వం ఉంది. గత ప్రభుత్వ అండదండలతో నందిగం సురేష్ వీరంతా సిండికేట్‌గా ఏర్పడి డ్రెడ్జింగ్ ద్వారా ఇసుకను అక్రమంగా లూటీ చేశారు. పడవలకు వైసీపీ రంగులు కూడా ఉండడం ఇలా దర్యాప్తులో ఒక్కో విషయం బయటకు వస్తోందని వివరించారు. బోట్లను లంగరు వేసుకొని జాగ్రత్తగా పెట్టుకోవాలని స్థానికులు చెప్పినా సరే నిర్లక్ష్యం చేశారంటే వారి మనసులో వేరే తప్పుడు భావన ఉందని దర్యాప్తులో కూడా అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఈ మూడు బోట్లు అంతకుముందు గుంటూరు జిల్లా ఉద్దండరాయునిపాలెం వైపు ఉండేవి.. ఈ వరదకు కొన్ని రోజుల ముందే వాటిని ఎన్టీఆర్ జిల్లా గొల్లపూడి వైపు తీసుకొచ్చి ప్లాస్టిక్ వైరుతో కట్టి ఉంచినట్లు తెలుస్తోంది. అంటే ఉద్దేశపూర్వకంగానే వరద వేగానికి కొట్టుకొచ్చేలా ఉంచారా అనే అనుమానం వస్తోంది. ప్రకాశం బ్యారేజీకి నష్టం కలిగించి ప్రభుత్వానికి చెడ్డపేరు కలిగించాలనే ఆలోచన వారిలో ఉందా అనే అనుమానం కలుగుతుంది. వైసీపీకి మొదటి నుంచి కూడా కుర్చీ కోసం, పద వుల కోసం బరితెగించే మనస్తత్వం ఉంది. రైతు ఆరుగాలం శ్రమించి కష్టపడి పంట పండిస్తే ఆ పంటకు సైతం నిప్పు పెట్టిన చరిత్ర వారిది. తప్పులు చేసిన వారు ఎంతటి వారైనా వదిలిపెట్టేది లేదని కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

### రెండురోజుల్లో కౌంటర్ వెయిట్ల పునరుద్ధరణ

ప్రస్తుతం అనుభవజ్ఞులైన కన్నయ్యనాయుడు నేతృత్వంలో కౌంటర్ వెయిట్లను ఐరన్ దిమ్మ లతో ఏర్పాటుచేసే పనులు జరుగుతున్నాయి. రెండురోజుల్లోగా పనుల పూర్తి చేసేందుకు కృషిచేస్తున్నాం. దేశ చరిత్రలో ఎప్పుడూ లేని విధంగా వరద ప్రవాహం వెళుతుండగానే తుంగభద్ర డ్యామ్ గేటును బిగించే పని కన్నయ్య నాయుడు నేతృత్వంలోనే జరిగింది. వరద ప్రవాహానికి గేటు కొట్టుకుపోతే రైతుల కళ్లల్లో నీళ్లు చూశాను.. మళ్లీ తిరిగి గేటు అమర్చిన తర్వాత అదే రైతుల కళ్లల్లో ఆనందం చూశానని ఆరోజు కన్నయ్య నాయుడు చెప్పారు. అందుకే ఆయన సూచనలతోనే ప్రకాశం బ్యారేజీ విషయంలో కూడా ముందు కెళ్లాలని ముఖ్యమంత్రి సూచించారు. ఎక్కడా చిన్న పొరపాటుకు తావు లేకుండా ప్రస్తుతం పనులు జరుగుతున్నాయి. రాజకీయంగా కాకుండా ప్రకాశం బ్యారేజీ భద్రత పరంగా గేటు కొట్టుకుపోయిన ఘటనపై ముమ్మర దర్యాప్తు చేస్తున్నట్లు వివరించారు.

---

## రాష్ట్ర ప్రజలకు నిజమైన దీపావళి రోజు

- చంద్రబాబును జైల్లో పెట్టినా బ్రహ్మరథం పట్టారు
- నేడు ప్రజలు కష్టాల్లో ఉంటే వారి కోసం శ్రమిస్తున్నారు
- సహాయక చర్యల్లో ఉంటే విమర్శలు చేయడం సిగ్గుచేటు
- బుడమేరు ఘటన వెనుక కుట్రకోణంపై సమగ్ర దర్యాప్తు
- గనులు, భూగర్భవనరులు, ఎక్సైజ్ మంత్రి కొల్లు రవీంద్ర



విజయవాడ(చైతన్యరథం): రాష్ట్ర ప్రజలకు సెప్టెంబరు 9 నిజమైన దీపావళి అని గనులు, భూగర్భవనరులు, ఎక్సైజ్ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. ఎన్టీఆర్ జిల్లా విజయవాడ కలెక్టరేట్‌లో సోమవారం మంత్రి కొల్లు రవీంద్ర మీడియాతో మాట్లాడారు. గత ఏడాది ఇదే సెప్టెంబరు 9 సమయానికి చంద్రబాబును జైల్లో పెట్టి ఇబ్బందులకు గురి చేసినా ప్రజలు బ్రహ్మరథం పట్టారు. నేడు ప్రజల కోసం పండగ రోజుల్లో కూడా సీఎం చంద్రబాబు రాష్ట్ర ప్రజల కోసం పరితపిస్తున్నారన్నారు. తొమ్మిదిరోజులుగా విజయవాడలోనే ప్రభుత్వ యంత్రాంగం యుద్ధప్రాతిపదికన పనులు చేస్తుందని, గత ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే విజయవాడలో ఈ పరిస్థితులు నెలకొన్నాయని తెలిపారు. ప్రకాశం బ్యారేజీను డ్యామేజ్ చేయాలని చూశారు.. దీనిపై సమగ్ర విచారణ జరుగుతుందని చెప్పారు. విజయవాడ కలెక్టరేట్‌లోనే ఉండి సీఎం సహాయక చర్యలు చేపడుతుంటే విమర్శలు చేయడం సిగ్గుచేటని మండిపడ్డారు. ప్రజల కోసం ప్రతి నిమిషం కష్టపడుతున్నారు. ముంపు ప్రాంతాల్లో తాగునీరు, ఆహారం, పాలు, మెడిసిన్స్ తదితర నిత్యావసరాలు సరఫరా జరుగుతున్నాయి. అయినా చంద్రబాబు తన ఇల్లు కాపాడుకోవడం కోసం ఇక్కడ కు వచ్చారని విమర్శలు చేస్తుండటం బాధాకరమన్నారు. విజయవాడలో ప్రస్తుత పరిస్థితులకు గత ప్రభుత్వమే కారణమని మండిపడ్డారు. బ్యారేజీని డ్యామేజీ చేయా లని చూసిన వారిని ఎట్టి పరిస్థితుల్లో వదిలేది లేదని హెచ్చరించారు.

---

## ప్రకాశం బ్యారేజీ గేట్ల మరమ్మతులు పూర్తి



విజయవాడ(చైతన్యరథం): ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ప్రకాశం బ్యారేజీకి వరద పోటెత్తిన సమయంలో వరదలో కొట్టుకొని వచ్చిన బోట్లు బలంగా తాకడంతో దెబ్బతిన్న బ్యారేజీ 67,69,70గేట్ల మరమ్మతులు సోమవారం పూర్తయ్యాయి. బ్యారేజీ వద్ద మరమ్మతు పనులు ముగిశాయి. నిపుణుడు కన్నయ్య నాయుడు మార్గదర్శనంలో బెకెమ్ ఇన్‌ఫ్రా సంస్థకు చెందిన ఇంజినీర్లు పనులు పూర్తిచేశారు. స్టీల్‌తో తయారు చేసిన భారీ కౌంటర్ వెయిట్లను ఇంజనీర్లు అమర్చారు. కాగా 5 రోజుల్లో మరమ్మతు పనులు పూర్త య్యాయని అధికారులు ప్రకటించారు. కాగా ప్రాజెక్టు మరమ్మతు పనుల్లో కీలక సూచనలు చేసిన నిపుణుడు కన్నయ్య నాయుడిని ఇంజనీర్లు సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయు డు సహకారం, ప్రోత్సాహంతోనే పనులు త్వరగా పూర్తి చేశామని అన్నారు. ఏపీలో లక్షల ఎకరాల్లో పంటను కాపాడటం ఆనందంగా ఉందని,అన్నదాతలకు నష్టం వాటిల్లకూడదనే ఉద్దేశంతో రేయింబవళ్లు కృషి చేసి మరమ్మతు పనులను పూర్తి చేశామని చెప్పారు. దెబ్బతిన్న ప్రకాశం బ్యారేజీ మూడు గేట్లు ఇప్పుడు సమర్ధ వంతంగా పని చేస్తున్నాయని కన్నయ్య నాయుడు చెప్పారు. తుంగభద్ర, ప్రకాశం బ్యారేజీ గేట్లకు మరమ్మతులు చేసి పంట పొలాలను రక్షించడం సంతోషం కలిగించిందని ఆయన వ్యాఖ్యానించారు.

### ఇద్దరి అరెస్ట్, రిమాండ్

ప్రకాశం బ్యారేజీని భారీ బోట్లు ఢీ కొట్టిన ఘటనలో విజయవాడ పోలీసులు ఇద్దరిని అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే. కుక్కలగడ్డకు చెందిన ఉషాద్రి, సూరాయ పాలెంకు చెందిన కోమటి రామ్మోహన్‌ను సోమవారం విజయవాడ కోర్టులో ప్రవేశ పెట్టారు. కేసును విచారించిన కోర్టు... ఇద్దరు నిందితులకు 14రోజుల రిమాండ్ విధించింది. దీంతో నిందితులను పోలీసు లు జిల్లా జైలుకు తరలించారు.

ఈనెల 1న ప్రకాశం బ్యారేజీ కౌంటర్ వెయిట్లను 4 పడవలు ఢీ కొట్టిన సంగతి తెలిసిందే. దీంతో 67, 69, 70 గేట్ల వద్ద సుమారు 17 టన్నుల కౌంటర్ వెయిట్లు ధ్వంసమయ్యాయి. కొట్టుకొచ్చిన బోట్ల కోసం ఇప్పటి వరకు వాటి యజమాను లు రాలేదు. ఘటనపై విచారణ జరపా లని పోలీసులకు ఇరిగేషన్‌శాఖ అధికారు లు ఫిర్యాదు చేశారు. పడవలు కొట్టుకు రావడంలో యజమానుల నిర్లక్ష్యంఉందని గుర్తించిన పోలీసులు.. వాటిని దిగువకు వదలడంలో ఏదైనా కుట్రకోణం ఉందా అనే కోణంలోనూ దర్యాప్తు చేస్తు న్నారు. 3 పడవలపై వైకాపా రంగులు ఉండటం తో, ఆపార్టీ నేతల ప్రమేయమేమైనా ఉందా? అన్న కోణంలోనూ దర్యాప్తు జరు పుతున్నారు. నిందితులకు కోర్టు రిమాండ్ విధించడంతో... ఘటనపై లోతైన దర్యాప్తు జరిపేందుకు నిందితులను పోలీసులు కస్టడీకి కోరే అవకాశం ఉంది.

---



## చిట్టిచేతుల పెద్దసాయం

- చిన్నారులను ప్రశంసించిన సీఎం చంద్రబాబు
- వరద బాధితులకు పాఠశాల విద్యార్థుల విరాళం

అమరావతి(చైతన్యరథం): విజయవాడలో వరద బాధితులకు పశ్చిమ గోదావరి జిల్లా పడమర విప్పర్రు గ్రామంలోని శ్రీ విద్యా నికేతన్ పాఠశాల విద్యార్థులు విరాళం ఇచ్చారు.

వారి పాకెట్ మనీని విరాళంగా ఇస్తున్న వీడియోను సీఎం చంద్రబాబు ఎక్స్‌లో పోస్ట్ చేశారు. చిట్టిచేతులు పెద్ద సాయం చేశాయంటూ ప్రశంసించారు. ఆ వీడియో తనకు ఎంతో సంతోషాన్ని ఇచ్చిందన్నారు. విద్యార్థులకు ఉన్నత విలువలు నేర్పుతున్న స్కూల్ యాజమాన్యాన్ని సీఎం అభినందించారు. ఆపదలో ఉన్నవారిని ఆదుకోవడం, ఇతరులను గౌరవంగా చూడటం లాంటి లక్షణాలు మానవత్వాన్ని పెంచుతాయని, చిన్నారులను బాధ్యతగల పౌరులుగా తీర్చిదిద్దుతాయని సీఎం అన్నారు.

# నష్టపోయిన ప్రతి ఇంటికీ పరిహారం

- వరద నష్టం అంచనాకు మొత్తం 1,700 బృందాలు
- నష్టం అంచనా నమోదుకు ప్రత్యేక యాప్
- త్వరితగతిన శానిటేషన్ ప్రక్రియ పూర్తి
- ప్రజలు, రైతులందరికీ ప్రభుత్వం అండగా ఉంటుంది
- విపత్తులో సీఎం చంద్రబాబు పనితీరుపై సర్వత్రా ప్రశంసలు
- బురదజల్లే విమర్శలు సరికాదు
- మంత్రి కొలుసు పార్థసారథి స్పష్టీకరణ



విజయవాడ(చైతన్యరథం): వరదల సమయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అవలంబిస్తున్న విధానాలు, వ్యవహరిస్తున్న తీరును ప్రశంసిస్తూ జాతీయస్థాయిలో చర్చ జరుగుతోందని రాష్ట్ర గృహ నిర్మాణం, సమాచార, పౌర సంబంధాల శాఖల మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు. సోమవారం విజయవాడ లోని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మీడియా తో ఆయన మాట్లాడుతూ గత 9 రోజులుగా విజయ వాడ చరిత్రలో ఎన్నడూ చూడని ఉపద్రవం ముంచు కొచ్చిందన్నారు. ప్రకాశం బ్యారేజీ నిర్మాణం తర్వాత రికార్డు స్థాయిలో వరదలు వచ్చాయన్నారు. ఇలాంటి విపత్కర పరిస్థితులను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సారథ్యంలోని ప్రభుత్వం దీటుగా ఎదుర్కొం టోందన్నారు. ఈ ఉపద్రవాన్ని ఎదుర్కోవడంలో వయసు, ఆరోగ్యాన్ని సైతం లెక్కచేయకుండా బస్సు లోనే ఉంటూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చూపిస్తున్న చొరవ, కృషి, పనితీరు భవిష్యత్ తరాలకు, తనలాంటి ప్రజాప్రతినిధులకు ఆదర్శమని కొనియాడా రు. వరదల నేపథ్యంలో ఐఏఎస్ అధికారులు, ఉన్నతా ధికారులు, మంత్రులు, ప్రజా ప్రతినిధులు, అధికార, పార్టీ యంత్రాంగం,సచివాలయాల సిబ్బంది ఇలా ప్రతి ఒక్కరూ నిరంతరం పర్యవేక్షిస్తూ సమస్య పరిష్కారం దిశగా పాటుపడుతున్నారన్నారు.

ఒకవైపు గత వారం రోజులుగా లోతట్టు ప్రాంతాల్లో నీరు నిలిచిఉండగా,మరో వైపు అల్పపడీన ప్రభావంతో మళ్లీ వర్షాలు పడుతున్నాయన్న వార్తలు ప్రజల్లో భయాందోళనలు రేకెత్తిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల కోసం అధికార యంత్రాంగం క్షేత్ర స్థాయిలో పర్యటిస్తున్నారని, ప్రజలెవరూ ఆందోళన చెందవద్దని, ప్రభుత్వం ప్రతిఒక్కరికీ అండగా నిలు స్తుందని భరోసానిచ్చారు.

### అందరికీ సాయం.. ప్రభుత్వ ధ్యేయం

సహాయక కార్యక్రమాల్లో భాగంగా ప్రభుత్వం అంది స్తున్న సాయం అందడంలో ఏవైనా తప్పులు ఉంటే ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహించి అందరికీ సహా యం అందేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఆహా రం వృథా అయినా ఫర్వాలేదు కానీ బాధిత ప్రజలం దరికీ సాయం అందాలన్నదే తమ తాపత్రయం అన్నా రు. రోజుకు 6 నుండి 8 లక్షల అల్పాహారం, మధ్యా హ్న, రాత్రి భోజనం ప్యాకెట్లు బాధితులకు అందిస్తు న్నామని వివరించారు. బోట్లు, వాహనాలు, యంత్రాం గం వెళ్లలేని ప్రాంతాలకు డ్రోన్ల ద్వారా ఆహారం సరఫరా చేస్తున్నామన్నారు. కొన్ని చోట్ల హెలికాప్టర్ల ద్వారా బాధితులకు ఆహారం అందిస్తున్నామని పేర్కొ న్నారు. ప్రజలకు భరోసా కల్పించే లక్ష్యంతో పని చేస్తున్నామని స్పష్టం చేశారు.

### ముమ్మరంగా పారిశుద్ధ్య కార్యక్రమాలు

వర్షాల నేపథ్యంలో విష జ్వరాలు ప్రబలే అవకాశ ముండటంతో ప్రభుత్వం ముందే అప్రమత్తమై 4,5 వేల మంది సిబ్బందితో పారిశుద్ధ్య కార్యక్రమాలు నిరంత రంగా చేపడుతోందన్నారు. దాదాపు 100-120 ఫైర్ ఇంజిన్లు, పంపులతో ఎప్పటికప్పుడు రోడ్లు, బాధితుల గృహాల్లో బురద తొలగించి శుభ్రం చేస్తున్నామన్నారు. బురదను తొలగించే పనిలో ప్రభుత్వం ఉంటే కొందరు ప్రభుత్వంపై బురదజల్లేలా విమర్శలు చేయడం సరికా దన్నారు.

ఇలాంటి విపత్కర పరిస్థితుల్లో నిర్మాణాత్మక సలహాలు, సూచనలు అందివ్వాలని, విషం కక్కే వార్తల తో నీలి పత్రికల్లో విష ప్రచారాలు చేయడం తగద న్నారు. ప్రజాప్రతినిధులతో మాట్లాడటానికి ఇబ్బంది ఉంటే చీఫ్ సెక్రటరీ, ఇతర ఉన్నతాధికారులకు సమ స్యలు చెప్పవచ్చని సూచించారు.

### మట్టి తవ్వకాలపైనే గత ప్రభుత్వ దృష్టి

గత ప్రభుత్వానికి కాలువలో వెలికి తీసిన మట్టిని అమ్ముకోవడంలో ఉన్నంత శ్రద్ధ అదే కాలువల మరమ్మ తులకు నిధులు కేటాయించడంలో లేదని ఆరోపించా రు. గత ప్రభుత్వం కాలువల్లో మట్టి తవ్వకుని అమ్ము కున్నారే తప్ప డ్రైనేజీ కాలువలకు మరమ్మతులు చేద్దా మని, గండ్లు పూడుద్దామని ఆలోచించలేదన్నారు. కనీ సం కబ్జాకు గురవుతున్నా పట్టించుకోలేదన్నారు. రాష్ట్ర అభివృద్ధి, భవిష్యత్ కోసం ఎలాంటి ఆలోచన చేయ లేదన్నారు. గత ప్రభుత్వం పట్టించుకోకపోవడం వల్లే ఈ దుస్థితి ఏర్పడిందని ఆరోపించారు.

ఇప్పుడిప్పుడే వరదఉధృతి తగ్గుతోందని త్వరితగతిన శానిటేషన్ ప్రక్రియ పూర్తి చేస్తామన్నారు.శానిటేషన్ సిబ్బంది పనితీరును ప్రజలు మెచ్చుకుంటున్నారు. తాను కృష్ణలంక ప్రాంతంలో పర్యటించినప్పుడు ప్రజ లు సహాయక చర్యలపై సంతృప్తి వ్యక్తం చేశారని పేర్కొ న్నారు. బాధితులకు ప్రభుత్వంపై నమ్మకముందన్నారు.

### పకడ్బందీగా నష్టం అంచనాలు

వరదలు, భారీ వర్షాల వల్ల నష్టపోయిన వివరాలను వెల్లడిస్తామన్నారు. వరద నష్టం అంచనా వేయటానికి మొత్తం 1700 ఎన్యూమరేషన్ బృందాలను ఏర్పాటు చేశామన్నారు. డిప్యూటీ తహసిల్దార్, రెవెన్యూ ఇన్ స్పెక్టర్, వార్డు అసిస్టెంట్, పోలీసుతో కూడిన బృందం ఎన్యూమరేషన్ ప్రక్రియలో పాల్గొంటుందన్నారు. ప్రతి సచివాలయంలో ఒక ఐఏఎస్ అధికారి, జిల్లా స్థాయి అధికారి, స్థానిక ప్రజా ప్రతినిధి పర్యవేక్షిస్తారన్నారు. ప్రాథమికంగా 2,50,000ఇళ్లు దెబ్బతిన్నాయని, నష్టం వాటిల్లిందని అంచనా వేశామన్నారు. నష్టం అంచనా నమోదుకు అధికారులు ప్రత్యేక యాప్ రూపొందించా రని తెలిపారు. ఎన్యుమరేషన్ సమయంలో ఇంట్లో ఎవరూ లేకుంటే తర్వాత అయినా నమోదు చేసుకునే అవకాశం ఉందని తెలిపారు. ఈ విషయంలో ప్రజ లెవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ఎన్యూ మరేషన్‌లో తమ గృహం, పేరు రాకపోతే స్థానిక ప్రజా ప్రతినిధిని కలవాలని సూచించారు. వివరాలు సేక రించి యాప్‌లో నష్టపోయిన ప్రతిఒక్కరి వివరాలు నమోదు చేస్తామన్నారు. నష్టపోయిన ప్రతి ఒక్కరికీ నష్ట పరిహారం అందించేందుకు ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని ఈ సందర్భంగా మంత్రి పేర్కొన్నారు.

జిల్లాల్లో వ్యవసాయ, ఉద్యాన రైతాంగం తీవ్రంగా నష్టపోవడం బాధ కలిగించే అంశమని మంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు ఎవరూ అధైర్యపడవద్దని, ప్రభు త్వం అందరికీ అండగా ఉంటుందన్నారు. గన్నవరం, నూజివీడు, ముదినేపల్లి లాంటి ప్రాంతాల్లో పొలాలు, గ్రామాలు చెరువులను తలపిస్తున్నాయని, సంబంధిత ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించామని వివ రించారు. ప్రజలు ఇబ్బందుల్లో ఉంటే బాధ్యతతో వ్యవ హరించకుండా కొందరు బురద చల్లుతున్నారని మంత్రి పార్థసారథి ఆగ్రహం వ్యక్తం చేశారు

### కృష్ణలంకలో మంత్రి పార్థసారథి పర్యటన

మంత్రి సార్థసారథి సోమవారం విజయవాడ, కృష్ణలంకలోని 21వార్డు ఆర్చ్ వీధి వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించి.. బాధితులను పరామర్శించారు. ప్రభుత్వం నుంచి అందుతున్న సహాయ చర్యలను బాధితులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అంది స్తున్న సహాయంపై ప్రజలు సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మంత్రి పార్థసారథి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం భారీ వర్షాలు, వరదల వల్ల నష్ట పోయిన ప్రతి ఒక్కరికి సహాయం అందించాలనే కృత నిశ్చయంతో ఉందని.. ఈ రోజు నుంచి నష్ట అంచనా లను రూపొందించేందుకు క్షేత్రస్థాయిలో ప్రత్యేక బృం దాలు పనిచేస్తున్నాయని తెలిపారు. ఈ నివేదిక ప్రకారం ప్రతిఒక్కరికి న్యాయం జరిగేలా ప్రభుత్వం చూస్తుం దని..ఎవరూ అధైర్యపడాల్సిన అవసరం లేదని భరోసా కల్పించారు. ఇళ్లకు, వ్యాపార వాణిజ్య కార్యకలాపాలకు వాటిల్లిన నష్టాలను ప్రత్యేక యాప్‌లో నమోదు చేసి, సహాయం అందించడం జరుగుతుందని తెలిపారు. మీరు ప్రభుత్వంపై పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టు కునేందుకు అహర్నిశలు కృషిచేస్తున్నట్లు మంత్రి తెలిపారు.

# చరిత్రలో చీకటి రోజు చంద్రబాబు అక్రమ అరెస్ట్

- సెప్టెంబరు 9న బ్లాక్ డేగా ప్రకటిస్తున్నాం
- ఐదేళ్లు జగన్‌రెడ్డి ఒక ఉగ్రవాదిలా రాష్ట్రాన్ని పాలించాడు
- ఆయన వికృతానందం కోసం ఎంతకైనా దిగజారతాడు
- స్కిల్ కేసులో 30 పైసల అవినీతిని కూడా చూపించలేదు
- నేడు బెంగళూరులో కూర్చుని పచ్చి అబద్ధాలు ఆడుతున్నాడు
- వరద బాధితులకు సాయం చేయకపోగా పిచ్చి ప్రేలాపనలు
- చంద్రబాబు చొరవ వల్లే విరాళాలు వరదలా వస్తున్నాయి
- రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి



మంగళగిరి(చైతన్యరథం): జగన్‌రెడ్డి తన తప్పులను కప్పిపుచ్చుకోవడానికి ఎవరి మాన ప్రాణాలనైనా తీస్తాడు..తన వికృతానందంకోసం ఎంతకైనా దిగజారు తాడు.. అందులో భాగంగానే చంద్రబాబుపై తప్పుడు కేసులు పెట్టించి 53 రోజులు జైలులో పెట్టించాడు..ఆ చీకటి రోజుకు ఏడాది అయిన సందర్భంగా సెప్టెంబరు 9న బ్లాక్ డేగా ప్రకటిస్తున్నామని రవాణా మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి తెలిపారు. చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేసి సోమవారంతో ఏడాది పూర్త యిన సందర్భంగా మంగళగిరి టీడీపీ కేంద్ర కార్యాల యంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గత ఐదేళ్లు టెర్రరిస్టులా జగన్‌రెడ్డి రాష్ట్రాన్ని పరిపాలించా డని ధ్వజమెత్తారు. 40ఏళ్ల రాజకీయాల్లో ఉండి తెలుగు రాష్ట్రాల అభివృద్ధి కోసం నిరంతరం పాటుబడిన వ్యక్తి చంద్రబాబుపై స్కిల్ డెవలప్‌మెంట్ కేసు ఎందుకు పెట్టారో రాష్ట్ర ప్రజలకు తెలుసన్నారు. మొదట రూ.3 వేల కోట్ల అవినీతి చెప్పి చివరకు 30 పైసలు కూడా తేల్చలేకపోయారన్నారు. అమరావతిని నిర్మించి అభి వృద్ధిలో దేశం తలెత్తుకునేలా చేయాలని చూసిన చంద్ర బాబుకు మంచి పేరు వస్తుందనే కుట్రకు తెరతీసి అరెస్టు చేశారని మండిపడ్డారు. గత ఐదేళ్ల జగన్‌రెడ్డి పాలనలో ల్యాండ్, వైన్, మైన్, శాండ్ ఇలా దేనిని వద లకుండా దోచుకున్నారు. నాసిరకం మద్యంతో ప్రజల ప్రాణాలు తీశారు. ఇంట్లో నుంచి బయటకు వస్తే ప్రజ ల ప్రాణాలకు రక్షణ లేదు. ఎక్కడ చూసినా అరాచ కాలే. వైసీపీలో జరిగిన తప్పిదాలను పరిష్కరించి భూ తగాదాలను పరిష్కరించేందుకు గ్రామాల్లో రెవెన్యూ సదస్సులను పెట్టేందుకు నిర్ణయించినట్టు చెప్పారు.

### చెప్పిన హామీలు అమలు చేస్తున్నాం

నాల్గోసారి చంద్రబాబు ముఖ్యమంత్రి పదవి చేపట్టాక ప్రజలు సంతోషంగా ఉన్నారు. మేనిఫెస్టోలో చెప్పిన హామీలు తప్పకుండా అమలు చేస్తున్నాం. ఏ స్కిల్ డెవలప్‌మెంట్ కేసు లో అయితే చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేశారో అదే స్కిల్ డెవలప్‌మెంట్‌తో ప్రతి ఒక్కరికీ ఉద్యోగం ఇచ్చేలా స్కిల్ సెన్సెస్‌కు కేబినెట్‌లో ఆమోదం తెలిపారు. వరదలతో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా యంత్రాంగాన్ని పరుగులు పెట్టించి ప్రజలను కాపాడిన ఘనత చంద్ర బాబుదే. ప్రజలకు సంక్షేమ పథకాలు నూటికి నూరు శాతం అందేలా మేము పనిచేస్తాం. మా పాలనలో ఎక్క డా కక్షలకు కార్పణ్యాలకు చోటు ఉండదు. జగన్ రెడ్డి పాలనలో ప్రతిపక్షాన్నే లేకుండా చేయాలని చూశారు. ఇప్పుడు మేము స్నేహ హస్తం ఇస్తున్నాం. కూటమి ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి ఏ విధమైన సంక్షేమ ఫలాలు అవసర మో వాటన్నింటిని అందిస్తాం.

### ఇప్పటికైనా మనిషిగా మారు జగన్‌రెడ్డి

ముఖ్యమంత్రి హోదా కోల్పోయి మూడునెలలు కాకముందే ప్రజలను విడిచిపెట్టి బెంగ ళూరుకు మకాం మార్చిన వ్యక్తి జగన్‌రెడ్డి. వరద బాధితులు కష్టాల్లో ఉంటే నామమాత్రపు పర్యటనలు చేసి జగన్ రెడ్డి.. వాగులు, వంకలు, స్పిల్ వేకు, గేట్లకు కూడా తేడా తెలియ కుండా అర్థం పర్థం లేకుండా మాట్లాడుతున్నాడు.

రాష్ట్రానికి జీవనాడి అయిన పోలవరాన్ని ఏ విధంగా నాశనం చేశారో అందరికీ తెలుసు. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత ఏ విధమైన అవగాహన లేకుండా ముఖ్యమంత్రిగా పనిచేసిన వ్యక్తి ఎవరైనా ఉన్నారంటే అది జగన్‌రెడ్డికే దక్కుతుంది. 11 సీట్లు ఇచ్చి ప్రతిపక్ష హోదా కూడా లేకుండా ప్రజలు తీర్పు ఇచ్చారు. జగన్‌కు ఇప్పటికైనా సిగ్గు, శరం ఉంటే ఎమ్మెల్యేగా గెలిపించిన ప్రజల కోసం పనిచేయాలని హితవుపలికారు. లేకుంటే ఆ 11 సీట్లలో ఒకటే మిగులుతుందని ఎద్దేవా చేశారు. ఇప్ప టికైనా జగన్ మనిషిగా మారాలి. ఇలాంటి విపత్తులు గతంలో వచ్చినప్పుడు కేంద్రం నుంచి ఒక్క నాయకుడినైనా మీరు తీసుకవచ్చారా? అని ప్రశ్నించారు. దేశమంతా నేడు ఏపీ వైపు చూస్తున్నారు.. కేంద్రమంత్రులు వచ్చి పరిశీలించి వెళుతున్నారు. ప్రతిఒక్కరూ సంఘీభావం తెలుపుతూ మేము సైతం అంటూ వందలాది కోట్లు విరాళం ఇస్తున్నారు. పచ్చకామెర్లోడికి లోకమంతా పచ్చగా కనిపించినట్లు అబద్ధపు నిందలు వేయడం తప్ప మీకు ఏమి చేతగాదు. ఇప్పటికైనా బుద్ధి తెచ్చుకుని మీకు ఓట్లు వేసిన ప్రజల కోసం పనిచేసి మీ ఉనికి కాపాడు కోవాలని హితవుపలికారు.



# డ్రోన్.. ఒక ఐకాన్!!

**మానవ బృందాలకు అసాధ్యమైన వరద సహాయక కార్యక్రమాల నిర్వహణను.. రంగంలోకి దిగిన డ్రోన్లు చిటికెలో చక్కబెట్టేశాయి. ముఖ్యమంత్రి చంద్రబాబు సారథ్యంలో వ్యవసాయ మంత్రి అచ్చెన్నాయుడు తీసుకున్న చొరవ -దేశంలో విపత్తులు ఎదుర్కొంటున్న రాష్ట్రాలకు పాఠ్యాంశమే అనడంలో సందేహం లేదు. ప్రపంచంలోనే ఈ తరహా ప్రయత్నం మొట్టమొదటిదిగా అభివర్ణించడంలో ఎంతమాత్రం సంకోచాలూ అక్కర్లేదు. 10 కిలోల బరువును మోయగల డ్రోన్లను ఉపయోగించి ఇప్పటివరకు దాదాపు లక్ష 30 వేల మందికి సరైన సమయంలో ఆహార పొట్లాలు, నీళ్లు, మందులు అందించారు. అదేవిధంగా దాదాపు మూడు కెమెరా డ్రోన్లతో కొండపల్లి దగ్గర బుడమేరు గండ్లను ఐటీ మంత్రి లోకేష్ అనునిత్యం పర్యవేక్షించి.. పూడ్చివేత పనులను సమర్థంగా నిర్వహించారు. క్షేత్రస్థాయిలోవున్న ఇరిగేషన్ మంత్రి నిమ్మల రామానాయుడు ఇరిగేషన్ అధికారులకు సమన్వయం చేస్తే.. డ్రోన్ లైవ్ పర్యవేక్షణతో ఎప్పటికప్పుడు కార్యనిర్వహణా బృందాలకు సూచనలిస్తూ త్వరితగతిన బుడమేరు గండ్లను పూడ్చేశారు. అందుకే -వరద విపత్తు నివారణ, నియంత్రణలో డ్రోన్లు పాత్రను ఏమాత్రం తక్కువ చేసి చెప్పలేం. డ్రోన్లు, రోబో జాకెట్లు, డేటా అనలిటిక్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఇలా రకరకాల డిజిటల్ అప్లికేషన్స్‌ను ఒకవైపు వరద నియంత్రణ చర్యల్లోనూ, మరోవైపు ప్రజలను ఆపదనుంచి గట్టెక్కించే సహాయక చర్యల్లోనూ ఉపయోగించడమనేది రాష్ట ముఖ్యమంత్రి చంద్రబాబు అనుభవానికి, కార్యదక్షతకు నిలువెత్తు నిదర్శనం!!**

మనిషికంటే శక్తివంతమైనది, విస్తృతమైనది -సాంకేతికత. కాని, టెక్నాలజీని ఎలా వాడుకోవాలన్నది మనిషి మేధకు సంబంధించిన అంశమే. విజయవాడను ముంచెత్తిన బుడమేరు వరద విపత్తు నిర్వహణలో సాంకేతికతను భాగం చేయాలన్న ముఖ్యమంత్రి చంద్రబాబు ఆలోచన.. భవిష్యత్ విపత్తుల నివారణకు ఒక కేస్ స్టడీ. అందులో ఎలాంటి సందేహాలు అక్కర్లేదు. ముఖ్యమంత్రి ఆలోచనను శరవేగంగా అందిపుచ్చుకున్న ఐటీ మంత్రి నారా లోకేష్ -సాంకేతిక పరిజ్ఞానాన్ని వాడుకుంటూ నిర్వహించిన 'ఫ్లడ్ ఆపరేషన్'.. కేస్ స్టడీలో ఒక చాప్టర్‌గా చూడాలి. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి.. పీకల్లోతు వరదలో చిక్కుకున్న ఏడు లక్షలమంది ప్రాణాలను ఉపశమనమివ్వడం చిన్న విషయంగా చూడలేం. ఆ టెక్నాలజీ వినియోగంలో కీలక పాత్ర పోషించిన వన అండ్ ఓన్లీ ఐకాన్ -డ్రోన్!

ప్రతి వార్డూ ముంపులోవున్న సమయంలో.. వరదకు ఎదురెళ్లి బాధితులకు ఆహారం, నీళ్లు, మందులు సరఫరా చేయడం ప్రభుత్వానికీ అసాధ్యమైన పరిస్థితే అయ్యింది. సరిగ్గా -ఆ సమయంలో వ్యవసాయ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ఆదేశాల మేరకు వ్యవసాయంలో క్రిమికీటకాల నివారణకు మందులను పిచికారీ చేసే డ్రోన్లను ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయ పరిశోధన సంచాలకులు డా పీవీ సత్యనారాయణ తెరపైకి తెచ్చారు. డ్రోన్ నిపుణుడు, సీనియర్ శాస్త్రవేత్త, డా ఎ సాంబయ్య బృందంతో అప్పటికప్పుడు 115 వ్యవసాయ డ్రోన్లను ఏపీ డ్రోన్ కార్పొరేషన్ ఎండీ దినేష్ సహకారం, సమన్వయంతో మార్పులు చేయించి విపత్తుల నిర్వహణకు రంగంలోకి దించారు. మానవ సహాయక బృందాలకు అసాధ్యమైన వరద సహాయక కార్యక్రమాల నిర్వహణను.. రంగంలోకి దిగిన డ్రోన్లు సులువుగా చక్కబెట్టేశాయి. ముఖ్యమంత్రి చంద్రబాబు సారథ్యంలో వ్యవసాయ మంత్రి అచ్చెన్నాయుడు తీసుకున్న చొరవ -దేశంలో విపత్తులు ఎదుర్కొంటున్న రాష్ట్రాలకు ఓ పాఠ్యాంశమే అనడంలో సందేహం లేదు.

- వరద విపత్తు సహాయక చర్యల్లో దేశానికే ఆదర్శం
- బాధితుల చెంతకే.. ఆహారం, నీరు, మందులు..
- సుదూర గమ్యాన్ని అధిగమించడంలో సేవలు భేష్
- బుడమేరు గండ్ల పూడ్చివేతలోనూ... కీలక పాత్ర
- పారిశుద్ధ్య కార్యక్రమాల్లో కీలక భాగస్వామిగా...
- డ్రోన్లు, రోబో జాకెట్లు, ఏఐ, డేటా ఆనలిటిక్స్..
- సాంకేతికత మేథకు పదునుపెట్టిన సీఎం చంద్రబాబు
- భవిష్యత్ విపత్తుల నివారణకు ఇదొక కేస్ స్టడీ

ప్రపంచంలోనే ఈ తరహా ప్రయత్నం మొట్టమొదటిగా అభివర్ణించడంలో ఏమాత్రం తప్పులేదు. 10 కిలోల బరువును మోయగల డ్రోన్లను ఉపయోగించి ఇప్పటివరకు దాదాపు లక్ష 30 వేల మందికి సరైన సమయంలో ఆహార పొట్లాలు, నీళ్లు, మందులు అందించారు. అదేవిధంగా దాదాపు మూడు కెమెరా డ్రోన్లతో కొండపల్లి దగ్గర బుడమేరు గట్టు గండ్లను మంత్రి నారా లోకేష్ అనునిత్యం పర్యవేక్షించారు. క్షేత్రస్థాయిలోవున్న ఇరిగేషన్ మంత్రి నిమ్మల రామానాయుడు సమన్వయంతో ఇరిగేషన్ అధికారులకు ఎప్పటికప్పుడు సూచనలిస్తూ త్వరితగతిన బుడమేరు గండ్లను పూడ్చి, వరద నీటిని నియంత్రించడంలో డ్రోన్లు పాత్రను ఏమాత్రం తక్కువ చేసి చెప్పలేం. ఇవేకాకుండా మరో 17 కెమెరా డ్రోన్లను వివిధ వరద ముంపు ప్రాంతాల్లో తిప్పుతూ ఎప్పటికప్పుడు ఎంతమేరకు నీరు తగ్గుతుంది? ఎక్కడెక్కడ నీటిమట్టం పెరుగుతుంది? ఎక్కడెక్కడ ఎలాంటి చర్యలు తీసుకోవాలి? అనే ప్రశ్నలకు సమాధానాలు రాబట్టి.. సమయానుకూలంగా తగిన రక్షణ చర్యలు తీసుకోవడంలో డ్రోన్ల పాత్ర కీలకమే అయ్యింది. పారిశుద్ధ్య కార్యక్రమాల్లోనూ డ్రోన్లు సేవలు విస్తృతం, అపారం. అంటువ్యాధుల ప్రబలకుండా.. కెమికల్స్ స్ప్రే చేసేందుకు డ్రోన్లు ఇతోధిక సేవలే అందించాయి. వరద విపత్తు సమయంలో వివిధ సహాయ కార్యక్రమాలకు డ్రోన్ టెక్నాలజీని వాడటం.. దేశానికే గర్వకారణం. విపత్తు నివారణా ఆధునిక విధానానికి ఇదొక కేస్ స్టడీ!

## ప్రజాప్రతినిధుల సమష్టి భాగస్వామ్యం

వైద్య ఆరోగ్య మంత్రి సత్యకుమార్ యాదవ్ సమన్వయంతో వైద్య వ్యవస్థను క్రియాశీలం చేసి ముంపునకు గురైన ప్రాంత ప్రజల ఆరోగ్య రక్షణకు చర్యలు తీసుకోవడం జరిగింది. పురపాలక, పట్టణాభివృద్ధి మంత్రి పొంగూరు నారాయణ సమన్వయంతో డ్రోన్లను ఉపయోగించి వివిధ క్రిమిసంహారక మందులను వీధుల్లో చల్లిస్తూ 31 వార్డుల్లో పారిశుద్ధ్య కార్యక్రమాలను వేగవంతం చేయించడం, మరోవైపు క్రస్ట్ గేట్ల నిపుణులు కన్నయ్యనాయుడు సాంకేతిక సలహాలు, సంప్రదింపులతో ప్రకాశం బ్యారేజ్‌కి కౌంటర్ వెయిట్‌కు త్వరితగతిన మరమ్మత్తులు చేపట్టటం, బుడమేరు వరదకు సంబంధించిన విపత్తు నుండి ప్రజలను రక్షించుకుంటూ ఎప్పటికప్పుడు డేటా సెంటర్లకు డేటా తెప్పించుకొని అనలటిక్స్‌తో నిర్ణయాలు తీసుకుంటూ సమర్థమైన, సమగ్రమైన విపత్తు నిర్వహణ చేపట్టటం భావితరాలకు మార్గదర్శకమే.

హోంమంత్రి వంగలపూడి అనిత సమన్వయంతో విపత్తు ప్రాంతంలో నిరంతర ఆహారం తదితరాల సరఫరా కోసం పోలీస్ యంత్రాంగాన్ని సమర్థంగా ఉపయోగించగలిగారు. రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ సమన్వయంతో రెవిన్యూ శాఖ అధికారులు వివిధ రకాల నష్టాల అంచనాలను వేస్తూ ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయడం జరుగుతుంది. ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ సమన్వయంతో విపత్తు నిర్వహణకు కావలసిన ఆర్థిక వనరులను సమకూర్చుకోవడం జరిగింది. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఎక్సైజ్ మంత్రి కొల్లు రవీంద్ర, టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ యాదవ్, రాష్ట్ర గృహ నిర్మాణం, సమాచార, పౌర సంబంధాల మంత్రి కొలుసు పార్థసారథి.. ఇలా గౌరవ ప్రజాప్రతినిధులు, అధికారులు వరద ప్రభావిత ప్రాంతాల్లో రేయింభవళ్లు పనిచేస్తూ సమష్టి కృషితో ప్రజలకు అండగా నిలిచారు. ఇలాంటి సమర్థమైన విపత్తు నిర్వహణ మన రాష్ట్రానికే కాకుండా.. ఇతర రాష్ట్రాలకూ ఆచరణీయం.. ఆదర్శనీయం... అభినందనీయం.

డ్రోన్లు, రోబో జాకెట్లు, డేటా అనలిటిక్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఇలా రకరకాల డిజిటల్ అప్లికేషన్స్‌ను ఒకవైపు వరద నియంత్రణ చర్యల్లోనూ, మరోవైపు ప్రజలను ఆపదనుంచి గట్టెక్కించే సహాయక చర్యల్లోనూ ఉపయోగించడం అనేది రాష్ట్ర ముఖ్యమంత్రి అనుభవానికి, కార్యదక్షతకు నిలువెత్తు నిదర్శనం!!

# లక్ష ప్రాణాలు బలిగొన్న బూచి!

## వైసీపీ ఐదేళ్ల పాలనా నిర్వాకానికి జనం బలి

## జగన్ రాజకీయ భ్రష్టత్వానికి విమర్శలే పరాకాష్ట

ఐదేళ్ల పాలనలో బుడమేరు కట్టల మట్టినీ దోచుకుని.. ప్రజల బతుకుల్ని వరదల పాల్జేసిన వైసీపీ -పీకల్లోతు మునిగిన ప్రజలను రక్షించేందుకు ప్రాణాలు ఫణంపెట్టిన ముఖ్యమంత్రి చంద్రబాబును విమర్శించడం.. ఆ పార్టీ నిస్సిగ్గు రాజకీయానికి పరాకాష్ట. అసమర్థ పాలనా విధానాలతో రాష్ట్రాన్ని భ్రష్టుపట్టించి బెంగళూరు ప్యాలెస్‌కు చేరిన జగన్.. ఇప్పుడు వైసీపీ పాపపంకిల విపత్తును ఎదుర్కోడానికి సర్వశక్తులూ ఒడ్డుతున్న ప్రజాప్రభుత్వంపై నిందలు వేయడం.. ఆ పార్టీ అనైతిక రాజకీయానికి నిలువెత్తు నిదర్శనం. వైసీపీ పాపపు పాలనకు లక్షలాది ప్రాణాలు కష్టంలో పడితే.. 'నేనున్నానంటూ' కష్టానికి ఎదురెళ్లి రక్షించిన ముఖ్యమంత్రి చంద్రబాబుపై విమర్శలు గుప్పించే నైతిక హక్కు -ఐదేళ్ల అసమర్థ పాలనతో లక్ష ప్రాణాలు బలిగొన్న బూచికి ఉందా? అన్నదే పెద్ద ప్రశ్న! బెజవాడను వరదలు ముంచెత్తింది మొదలు.. వైసీపీ పాపాలను కూటమి సర్కారుకు అంటగట్టి చేతులు దులుపుకోవాలన్న ప్రయత్నమే చేశాడు జగన్. తన పాపాలను ఇతరులకు అంటగట్టి, అబద్ధాలను నిజాలుగా నమ్మించే సహజ లక్షణాన్ని పదేపదే ప్రదర్శిస్తున్నాడు కూడా.

'ఒక్క ఛాన్స్' అంటూ గద్దెను కోరాడు జగన్. ప్రజలను ఆదుకుంటానని ప్రామిస్‌లు చేశాడు. టీడీపీ ప్రభుత్వం చేయలేని పనులను చేసి చూపుతానన్నాడు. నోటికొచ్చిన వాగ్దానాలిచ్చి నమ్మబలికాడు. అసత్యాలతో అన్ని వర్గాలను ఏమార్చి.. తండ్రిపై ప్రజలకున్న సానుభూతిని వాడుకుని.. చివరకు ముఖ్యమంత్రి పీఠమెక్కిన అసమర్థుడు జగన్. నమ్మిన ప్రజలు ఒక్కఛాన్స్ ఇచ్చినందుకు.. ఐదేళ్ల పాలనలో అక్షరాలా 1,04,446 మంది ఉసురు తీసిన చరిత్ర జగన్‌దే.

తండ్రి ముఖ్యమంత్రి పదవిని అడ్డుపెట్టుకుని లక్షకోట్ల ప్రజా ధనాన్ని లూటీ చేశాడని, 34వేల కోట్ల అవినీతికి పాల్పడి అక్రమంగా సంపాదించాడని పక్కా ఆధారాలతో సహా దొరికిపోయి సీబీఐ, ఈడీ కేసుల్లో ఏ1 ముద్దాయిగా 16నెలలు చంచల్‌గూడ జైల్లో చిప్పకూడు తిన్న వ్యక్తి పులివెందుల ఎమ్మెల్యే వైఎస్ జగన్మోహన్ రెడ్డి. జగన్మోహన్ రెడ్డి దోపిడీ గురించి తెలంగాణ టీడీపీ నాయకులు నన్నూరి నర్సిరెడ్డి తూర్పారబట్టిన విషయాన్ని ఓసారి రాష్ట్ర ప్రజలు గుర్తు చేసుకోవాల్సిన అవసరం ఉంది. 2018లో విజయవాడలో జరిగిన మహానాడు కార్యక్రమంలో తెలంగాణ టీడీపీ నేత నర్సిరెడ్డి తన ప్రసంగంలో తనదైన యాసలో మాట్లాడుతూ జగన్ పాదయాత్రలో చేసే ఓవర్ యాక్షన్‌పై ఛలోక్తులు విసిరిన అనంతరం జగన్ దోపిడీని తూర్పారబడుతూ..."ఓ జగన్మోహన్ రెడ్డి లక్షకోట్ల ప్రజాధనాన్ని లూటీ చేసినవ్. బ్రాహ్మణి స్టీల్స్, రఘురామ్ సిమెంట్స్, కర్ణాటకలో పవర్ ప్రాజెక్టులు, సిక్కింలో పవర్ ప్రాజెక్టులు, అరుణాచల్ ప్రదేశ్ లో పవర్ ప్రాజెక్టులు, జిన్ పెక్ సంస్థ, సాక్షి దినపత్రిక, బెంగళూరు బెన్నగడ్డ రూట్ లో వెయ్యి ఎకరాల భూమి, రూ.250కోట్లు విలువైన షాపింగ్ కాంప్లెక్స్, హైదరాబాద్ లో 60ఎకరాల జాగా నీ అయ్యా జాగీరా? ఎట్లొచ్చినాయ్ అయ్యా జగన్మోహన్ రెడ్డి? అని అడుగుతున్నాను" అని జగన్మోహన్ రెడ్డి దోపిడీపై దుమ్ముదులిపిన ఘట్టాన్ని తెలుగు ప్రజలు నేటికీ మరచిపోలేదు.



అంతేగాకుండా జగన్మోహన్ రెడ్డి ఊరికొక ప్యాలెస్ కట్టుకున్న విషయాలను కూడా రాష్ట్ర ప్రజలు గమనించాల్సిన అవసరం ఉంది. బెంగళూరులో ఎలహంక ప్యాలెస్, చెన్నై ప్యాలెస్, హైదరాబాద్‌లో లోటస్‌పాండ్ ప్యాలెస్, తాడేపల్లి ప్యాలెస్, విశాఖలో విలాసవంతంగా నివసించేలా ప్రజాధనం రూ.456కోట్లతో అక్రమంగా ప్యాలెస్ నిర్మించుకున్నాడు. కానీ 2024 ఎన్నికల్లో ఓడిపోవడంతో వైసీపీ నేతలు నాలుక మడతేసి అది టూరిజంశాఖ నుండి కట్టించామని, హై ప్రొఫైల్ ఉన్న వారు ఏపీకి వస్తే నివసించడానికే ఈ ప్యాలెస్ రుషికొండకు గుండు కొట్టి నిర్మించామని బుకాయించే ప్రయత్నం చేశారు. కానీ అది కేవలం జగన్మోహన్ రెడ్డి నివసించడం కోసమే నిర్మించారని, ఈ విషయం బయటకు పొక్కకుండా ఉండేందుకే దాదాపు రెండేళ్లపాటు రుషికొండ సమీప ప్రాంతాల్లో పోలీసు బందోబస్తు నిర్వహించి ఎవర్నీ అటువైపు వెళ్లకుండా ప్రభుత్వం నిరంకుశంగా వ్యవహరించిందని రాష్ట్రప్రజలు అర్థం చేసుకున్నారు.

ఇతర రాష్ట్రాల్లో వ్యాపారాలు నడుపుతూ, అధికారాన్ని దుర్వినియోగం చేయడంలో దిట్ట జగన్మోహన్‌రెడ్డి. ఇలాంటి వ్యక్తి వ్యాపారాలు చేసుకోవడం, ధనార్జనపై దృష్టి పెడతాడే తప్ప.. సామాన్య ప్రజల కోసం ఎందుకు ఆలోచిస్తాడు? అనే చిన్న లాజిక్ ను తెలుగు ప్రజలు విస్మరించడంతో గడిచిన ఐదేళ్లు విధ్వంసకర పాలనను రుచిచూడాల్సిన పరిస్థితి ఏర్పడింది అనడంలో సందేహం లేదు. ప్రజలకు బిస్కెట్లు మాదిరి అరకొర సంక్షేమ పథకాలను అందించి, ప్రజలకు వాటిపై విపరీతమైన ప్రచారంతో కళ్లుకప్పి పరదాలు మాటున జగన్మోహన్ రెడ్డి దోచుకున్న ప్రజాధనం సుమారు రూ.2లక్షల కోట్లు పైబడి ఉంటుందని రాజకీయ విశ్లేషకులు చర్చించుకుంటున్నారు. పరిపాలన విభాగంపై కనీస అవగాహన లేని వ్యక్తి జగన్మోహన్ రెడ్డి అనే విషయాన్ని తానే రుజువు చేసుకున్నాడు. వందలాది మంది సలహాదారులను, కోట్లాది రూపాయల ప్రజాధనాన్ని ఖర్చు చేసి రాష్ట్ర ఖజానాను వైసీపీ నేతలకు దోచిపెట్టాడని ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. వందలాది మంది సలహాదారులు (వైసీపీ రాజకీయ నిరుద్యోగులు), ముఖ్యమంత్రి, ప్రభుత్వ ప్రధాన సలహాదారుడు సజ్జల రామకృష్ణారెడ్డి (జగన్మోహన్ రెడ్డి ఆత్మ?), జగన్ భక్త ఐఏఎస్, ఐపీఎస్, గ్రూప్ ఉద్యోగులు, చివరకు సబ్ ఇన్స్పెక్టర్లు కూడా ప్రజాస్వామ్యాన్ని కూలదోయడంలో కీలకపాత్ర పోషించారు. ప్రజల ప్రాణాలు గాల్లో కలిసిపోతున్నా కనీసం చీమకుట్టినట్లు కూడా లేదని ఐదేళ్ల పాలనలో జగన్మోహన్ రెడ్డి అసమర్థ పాలన అర్థం పడుతుంది. జగన్మోహన్ రెడ్డి కమీషన్ల కక్కుర్తి, అసమర్థ పాలన, నిరంకుశ విధానాలు, కక్షపూరిత రాజకీయాలకు వివిధ ఘటనల్లో 1,04,446మంది బలయ్యారు. జగన్ ఐదేళ్ల పాలనలో నెలకు సరాసరిన 1,740 మంది, రోజుకు 57 మంది చొప్పున బలయ్యారన్నది రాజకీయ విశ్లేషకుల లెక్కలే చెబుతున్నాయి.

**అసమర్థుడు జగన్మోహన్‌రెడ్డి పాలనకు బలైన వివిధ ఘటనల వివరాలు:**

| ప్రమాద ఘటన/ హత్యలు | మృతుల సంఖ్య |
|---|---|
| కచ్చులూరు బోటు ప్రమాదం | 39 |
| అన్నమయ్య ప్రాజెక్టు ఘటన | 33 |
| విశాఖ ఎల్జీ పాలిమర్స్ ఘటన | 13 |
| జంగారెడ్డిగూడెం కల్తీ మద్యం ఘటన | 27 |
| జగన్ నిర్లక్ష్యంతో కరోనా మృతులు | 47,000 |
| రుయా ఆసుపత్రి, ఆక్సిజన్ అందక మరణాలు | 112 |
| నిరుద్యోగ యువత ఆత్మహత్యలు (కేంద్రం నివేదిక) | 21,572 |
| రైతుల ఆత్మహత్యలు | 4,000 |
| కల్తీ మద్యం, శానిటైజర్ తాగి చనిపోయిన వారు | 30,000పైబడి |
| మహిళల హత్యలు | 991 |
| టీడీపీ నేతల, కార్యకర్తల హత్యలు | 98 |
| బీసీల హత్యలు | 300 |
| ఎస్సీల హత్యలు | 192 |
| ఎస్టీల హత్యలు | 58 |
| మైనార్టీల హత్యలు | 11 |
| మొత్తం | 1,04,446 |

రాష్ట్రాన్ని, ప్రజలను, సహజ సంపదను దోచుకుని లక్షల కోట్లు తాడేపల్లి ప్యాలెస్‌లో జమ వేసుకున్న అవినీతిపరుడు జగన్మోహన్‌రెడ్డి నేడు లెవన్ రెడ్డిగా మిగిలాడు. అధికారంలో ఉండగా కన్ను మిన్ను కానకుండా సామాన్యులను చిన్న చూపు చూసి, నోరెత్తిన వాళ్లను చంపి డోర్‌డెలివరీ చేసిన నీచచరిత్ర జగన్మోహన్‌రెడ్డి సర్కారుది. నా ఎస్సీలు, నా ఎస్టీలు, నా బీసీలు, నా మైనార్టీలు అని పైకి చెబుతూనే ఐదేళ్ల పాలనలో 561మందిని పొట్టన పెట్టుకున్నారు. నేడు వివిధ సామాజికవర్గాలవారు ఛీకొట్టి 151 సీట్ల నుండి 11 సీట్లకు పరిమితం చేసి కేవలం ఒక ఎమ్మెల్యే స్థానానికి జగన్మోహన్‌రెడ్డిని ప్రజలు పరిమితం చేశారు. ఇలాంటి తరుణంలో జగన్మోహన్‌రెడ్డి మరోసారి 2018నాటి డ్రామాలకు తెరలేపాడు. సామాన్య ప్రజలపై ఎక్కడలేని ప్రేమచూపిస్తూ మరోసారి వాళ్లను మాయ చేయడానికి ప్రయత్నం చేస్తున్నాడు. ఐదేళ్ల పాలనలో బుడమేరు కట్టలను గాలికొదిలేసి, బుడమేరు కట్టల మట్టిని కూడా దోచుకున్న నీచులు వైసీపీ నాయకులు. వైసీపీ నాయకుల పాపాలను జగన్మోహన్‌రెడ్డి కూటమి ప్రభుత్వానికి అంటగట్టి చేతులు దులుపుకోవాలని ప్రయత్నం చేస్తున్నాడు. తన పాపాలను ఇతరులకు అంటగట్టి, అబద్ధాలను నిజాలుగా నమ్మించే తన సహజలక్షణాన్ని ప్రదర్శిస్తున్నాడు. ఇలాంటి ప్రజా ద్రోహులను, ఆర్థిక ఉగ్రవాదులను, రాజకీయ భ్రష్టులను రాష్ట్ర ప్రజలే తమ గళంతో తిప్పి కొట్టాలి. తాడేపల్లి ప్యాలెస్ కుట్రలను ఎక్కడికక్కడ తిప్పికొట్టకపోతే ప్రజాస్వామ్యానికి జగన్మోహన్‌రెడ్డి ఓ భారీ విపత్తులా తయారవుతాడు... మరోసారి రాష్ట్ర ప్రజలు జగన్మాయకు బలి కావాల్సి ఉంటుంది.

- మునీంద్ర కొడాలి



## అమాత్యునికి ఆహ్వానం పలికిన బెంగళూరు టీడీపీ ఫోరం సభ్యులు

కర్ణాటక రాష్ట్ర రాజధాని బెంగళూరుకు అధికార పర్యటన నిమిత్తం వెళ్ళిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన, ప్రవాస ఆంధ్రుల సాధికారత సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్‌కు బెంగళూరు టీడీపీ ఫోరం సభ్యులు ఘనస్వాగతం పలికారు. మంత్రి అధికార పర్యటన పట్ల వారు తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా బెంగళూరులో తెలుగుదేశం ఫోరం సభ్యులు చేపడుతున్న వివిధ కార్యక్రమాలు, పార్టీకి అందిస్తున్న సేవల గురించి మంత్రికి వివరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ ఫోరం సభ్యులు శివ, ఫణి, లెనిన్, సురేష్, ప్రతీష్, భార్గవ్, చైతన్య తదితరులు పాల్గొన్నారు.

## 630 మత్స్యకార కుటుంబాలకు

# నిత్యావసరాల పంపిణీ

నాగాయలంక(చైతన్యరథం): అవనిగడ్డ శాసనసభ్యుడు మండలి బుద్ధప్రసాద్ తో కలిసి సోమవారం నాగాయలంక మండలం ఏటిమొగ ఎంపీపీ స్కూల్లో వరద బాధితులకు కృష్ణా జిల్లా కలెక్టర్ డికే బాలాజీ బియ్యం, నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ఏటిమొగ గ్రామ పరిధిలో 630 మత్స్యకార కుటుంబాలకు ఒక్కో కుటుంబానికి 50 కేజీల బియ్యం, ఒక కేజీ చొప్పున కందిపప్పు, బంగాళాదుంపలు, ఉల్లిపాయలు, పంచదార, లీటరు పామాయిల్ వరద బాధితులకు అందించారు. అనంతరం ఎదురు మొండి దీవుల్లో కృష్ణ వరద ఉధృతికి కోతకు గురైన గొల్లమంద-జింకపాలెం గ్రామాల కరకట్ట రహదారి నదిలో పంటు మీద ప్రయాణించి పరిశీలించారు. అనంతరం గ్రామస్తులను కలిసి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వరద ఉధృతికి కరకట్ట కోసుకుపోకుండా పటిష్టపరిచేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అందుకోసం అంచనాలు రూపొందించాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. కరకట్ట కోసుకుపోవడంతో దెబ్బతిన్న రహదారి నిర్మాణానికి, దాని పక్కన కాలువ ఏర్పాటుకు అవసరమైన భూసేకరణ అంచనాలు సిద్ధం చేయాలని ఇరిగేషన్, పంచాయతీరాజ్ అధికారులకు కలెక్టర్ సూచించారు.

చైతన్యరథం

# ముంపు పాపం వైసీపీదే!



- లోతట్టుప్రాంతాలని తెలిసీ జగనన్న కాలనీలు
- కనీస సౌకర్యాల కల్పనలోనూ మోసాలే..
- ఏలేరు, సుద్దగడ్డ ముంపుపై ప్రత్యేక చర్యలు
- ప్రజలు, రైతులను ప్రభుత్వం ఆదుకుంటుంది
- విపత్తులో సీఎం పనితీరు అనన్యసామాన్యం
- ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రశంస
- నియోజకవర్గ ముంపు ప్రాంతాల్లో పర్యటన

అమరావతి (చైతన్య రథం): 'వైఎస్సార్.. జగనన్న కాలనీల పేరిట గత ప్రభుత్వం చేసిన తప్పులకు ప్రజలు బలైపోయారు. గత ప్రభుత్వంలో చేసిన తప్పులను మేం సరిదిద్దాల్సిన పరిస్థితి వచ్చింది. చినుకు పడితే చాలు మునిగిపోయే భూములను కాలనీల కోసం కొని, కనీస వసతులు కూడా కల్పించకుండా ప్రజలకు ఇచ్చింది. గత ప్రభుత్వం ఆ కాలనీలు పేరుతో కొన్న స్థలాల మార్కెట్ ధరకు, చెల్లించిన పరిహారానికి చాలా వ్యత్యాసం ఉంది' అని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అన్నారు. ఏలేరు వరద పరిస్థితి పరిశీలను సోమవారం పిఠాపురం నియోజకవర్గంలో పర్యటించిన పవన్.. గొల్లప్రోలులోని వైఎస్సార్ కాలనీ ముంపు పరిస్థితిని తెలుసుకునేందుకు స్వయంగా రంగంలోకి దిగారు. సుద్దగడ్డ పొంగడంతో కాలనీకి వెళ్లే రోడ్డులేక.. పడవలో వెళ్లి బాధితులను పరామర్శించారు. వరదలోనే ఉన్న బాధితులకు తక్షణ సహాయం అందించేలా అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్, ఎస్పీ, రెవెన్యూ, సివిల్ సప్లైస్, పంచాయతీరాజ్ అధికారులకి పలు సూచనలు చేశారు.

ఈ సందర్భంగా పవన్ మీడియాతో మాట్లాడుతూ 'గత ప్రభుత్వంలో ఇచ్చిన జగనన్న కాలనీలో చినుకు పడితే వరద వచ్చే పరిస్థితి ఉంది. నాలుగడుగుల లోతట్టు ప్రాంతంలో గొల్లప్రోలులో 38 ఎకరాల్లో రెండు వేల మందికి స్థలాలిచ్చారు. ముంపు ప్రాంతమని తెలిసినా, ఎకరా రూ.30 లక్షలు మించని భూమిని రూ.60 లక్షల పరిహారం చెల్లించారు. పట్టాలు తీసుకున్నవాళ్లు 10 శాతం కూడా రాలేదు. లోతట్టు ప్రాంతమని తెలిసీ గత ప్రభుత్వం ప్రజలను ముంచేసిందని వ్యాఖ్యానించారు.

## ఏలేరు పరిస్థితిపై నిరంతర సమీక్ష

రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాలకు ఎప్పటికప్పుడు ఏలేరు రిజర్వాయర్ వరద పరిస్థితిని సమీక్షిస్తున్నామన్నారు. భారీ వర్షాలతో రిజర్వాయర్‌కు అన్నివైపులనుంచీ వరద ముంచెత్తింది. దీంతో పరిస్థితిని సమీక్షించేందుకు వచ్చిన తనకు.. గత ప్రభుత్వం ఎంత మోసం చేసిందో అర్థమైందన్నారు. గత ప్రభుత్వ తప్పులపై అప్పటి పాలకులు సమాధానం చెప్పాలన్నారు. సుద్దగడ్డ వాగు ముంపు సమస్యకు శాశ్వత పరిష్కరిస్తాము చూడాల్సిన అవసరముందన్నారు. కాలనీకి కనీసం వంతెన నిర్మించివుంటే అనువుగా ఉండేదన్నారు. ఏలేరు, సుద్దగడ్డ ముంపునుంచి రైతాంగానికి, ప్రజలకు ఉపశమనం కలిగించే ప్రత్యేక చర్యలు తీసుకోవాలని నిర్ణయించినట్టు చెప్పారు.

## సీఎం నేతృత్వంలో సమష్టి కృషి

బుడమేరు వరద నుంచి విజయవాడ కోలుకోవడానికి కాస్త సమయం పడుతుందని అంటూ... విపత్తునుంచి ప్రజలను రక్షించి ఉపశమనం కలిగించేందుకు సీఎం చంద్రబాబు రేయింభళ్లు పని చేస్తున్నారని డిప్యూటీ సీఎం పవన్ అన్నారు. అధికార యంత్రాంగం సమర్థంగా పనిచేసేలా పూర్తిస్థాయిలో దృష్టి పెట్టారని, వరద బాధితులను సీఎం చూపిన చొరవ ప్రశంసనీయమన్నారు. కూటమి ప్రభుత్వం విపత్తును సమర్థంగా, సమష్టిగా ఎదుర్కోగలిగిందన్నారు. వరద బాధితులను ఆదుకునేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని, వరద బాధితులు ప్రతి ఒక్కరికి ప్రభుత్వం నుంచి సహాయం అందేలా చర్యలు ఉంటాయన్నారు.

## ఆక్రమణలపై చర్చ జరగాలి..

బుడమేరు ఆక్రమణల తొలగింపునకు హైడ్రాను మించిన బలమైన వ్యవస్థ తేవాలని పవన్ అభిప్రాయపడ్డారు. నదీ పరివాహక ప్రాంతాల్లో, వాగులు వంకలు ప్రవహించే ప్రాంతాల్లోని ఆక్రమణదారులను గుర్తించి మొదట వారితో చర్చలు జరిపి సమస్యను సామరస్యంగా పరిష్కరించడం మంచిదని అభిప్రాయపడ్డారు. వరద కష్టంలో ఉన్న పంచాయతీలకు బాధ్యతగా సొంత నిధులతో విరాళం అందించానని, ఆ నిధులు కచ్చితంగా పంచాయతీల ప్రాథమిక అవసరాలకు సరిపోతాయని భావిస్తున్నట్టు పవన్ వెల్లడించారు.



# ఉత్తరాంధ్రను ముంచెత్తిన వాన

## - పూరీ వద్ద తీరం దాటిన తీవ్ర వాయుగుండం

విశాఖపట్నం: తీవ్ర వాయుగుండం పూరీ వద్ద సోమవారం సాయంత్రం తీరం దాటింది. ప్రస్తుతం పూరీకి వాయవ్య దిశగా పయనిస్తూ ఛత్తీస్‌గఢ్ దిశగా వెళ్లి బలహీనపడి వాయుగుండంగా మారుతుందని ఐఎండీ తెలిపింది. ఈ తీవ్ర వాయుగుండం ప్రభావంతో సోమవారం ఉత్తరాంధ్ర, కాకినాడ జిల్లాల్లో భారీవర్షాలు ముంచెత్తగా, రాష్ట్ర వ్యాప్తంగా పలు జిల్లాల్లో విస్తారంగా వర్షాలు కురిశాయి.

అల్లూరి జిల్లాను భారీ వర్షాలు అతలాకుతలం చేశాయి. రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలతో ఎక్కడికక్కడ వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. భారీ వర్షాల నేపథ్యంలో అరకులోయ ప్రముఖ పర్యాటక కేంద్రం బొర్రా గుహలను మూసివేశారు. భారీ వర్షాల నేపథ్యంలో ముందస్తు చర్యల్లో భాగంగా బొర్రా గుహల పర్యాటక కేంద్రాన్ని మూసివేయాలని కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. ఇప్పటికే చాపరాయి, కటికి జలపాతాలు, పద్మాపురం ఉద్యానవన కేంద్రం, గిరిజన మ్యూజియంలను మూసివేశారు. అలాగే అరకు ఘాట్ రోడ్డులో రాకపోకలను నిలిపివేశారు. ప్రస్తుతం అరకుకు పర్యాటకులు వెళ్లకపోవడమే మంచిదని అధికారులు సూచిస్తున్నారు.

మరోవైపు...విశాఖ సమీపంలోని మెఘాద్రిగడ్డ రిజర్వాయర్ నీటి మట్టాన్ని జిల్లా కలెక్టర్ హరేంద్ర ప్రసాద్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. మేఘాద్రి గడ్డ రిజర్వాయర్ పూర్తి నీటిమట్టం 61 అడుగులు కాగా ప్రస్తుత నీటిమట్టం 57.4 అడుగులు చేరుకుందన్నారు. ప్రస్తుతం ఎగువ ప్రాంతాలలో వర్షం లేకపోవడంతో ఎటువంటి ఇబ్బంది లేదన్నారు. రిజర్వాయర్‌లో నీటిమట్టం పెరిగినట్లయితే 6 గేట్లలో 4 గేట్లు తెరవడానికి ఇరిగేషన్ అధికారులు అప్రమత్తమయ్యారన్నారు. డ్యాం దిగువ ప్రాంతంలో ఉన్న ప్రజలను ఇరిగేషన్ అధికారులు అప్రమత్తం చేసి గేట్లు తెరిచే అవకాశం ఉందన్నారు.

భారీ వర్షాల నేపథ్యంలో అల్లూరి, అనకాపల్లి జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్ ప్రకటించారు. అటు సీలేరు కాంప్లెక్స్‌లోని డొంకరాయి జలాశయానికి ఎగువ ప్రాంతం నుంచి అధికసంఖ్యలో నీటినిల్వలు వస్తున్నాయి. సోమవారం తెల్లవారుజాము నుంచి డొంకరాయి జలాశయం నుంచి లక్ష 10వేలు క్యూసెక్కులు నీటిని దిగువకు విడుదల చేశారు. డొంకరాయి జలవిద్యుత్ కేంద్రంలో విద్యుదుత్పత్తి అనంతరం పవర్ కెనాల్ నుంచి 4వేల క్యూసెక్కులు నీటిని విడుదల చేశారు. డొంకరాయి జలాశయానికి లక్ష 10వేలు క్యూసెక్కులు నీటి నిల్వలు ఇన్‌ఫ్లోగా వస్తున్నాయి. మరోవైపు రెండు రోజుల వర్షానికి ఏజెన్సీలో కొండ చరియలు విరిగిపడి గిరిజన గ్రామాల్లో గృహాలు ధ్వంసమయ్యాయి. ఒక బాలిక వరదలో గల్లంతైంది. నలుగురు గిరిజనులకు గాయాలయ్యాయి. గూడెం కొత్తవీధి మండలం గాలికొండ పంచాయితీ చట్రపల్లి గ్రామంలో ఈ ఘటన చోటు చేసుకుంది. ఆదివారం రాత్రి భారీగా కురిసిన వర్షానికి కొండపై నుంచి కొండచరియలు జారిపడ్డాయి. ప్రభుత్వం తమను ఆదుకోవాలని గిరిజన గ్రామాల ప్రజలు మొర పెట్టుకుంటున్నారు.

అల్లూరి జిల్లా చింతపల్లి- నర్సీపట్నం ప్రధాన రహదారిలో రాకపోకలు బంద్ అయ్యాయి. రెండు రోజుల వర్షానికి పలుచోట్ల కాజ్‌వేలు కొట్టుకుపోయాయి. మడిగుంట, రాజుపాకలు గ్రామాల వద్ద వరద ఉధృతికి కాజ్ వేలు కొట్టుకుపోయాయి. గిరిజన ప్రాంతంలో ఆదివారం రాత్రి కురిసిన భారీ వర్షానికి వాగులు, వంకలు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. దీంతో తెల్లవారుజాము నుంచి చింతపల్లి- నర్సీపట్నం మార్గంలో రాకపోకలు నిలిచిపోయాయి. రింతాద గ్రామం వద్ద మరో కాజ్‌వే కూడా కొట్టుకొని పోవడంతో సీలేరు -చింతపల్లి మార్గంలో కూడా రాకపోకలు నిలిచిపోయాయి.

అనకాపల్లి జిల్లాలోని తాండవ జలాశయంలో నీటిమట్టం ప్రమాదకర స్థాయికి చేరుకుంది. ఇక్కడి రెండు గేట్లు ఎత్తి 600 క్యూసెక్కుల నీరు విడుదల చేస్తున్నారు. జలాశయం పూర్తిస్థాయి. నీటిమట్టం 380 అడుగులు కాగా.. ప్రస్తుత నీటిమట్టం 379 అడుగులుగా నమోదైంది. తాండవ జలాశయం వరద రహదారిపై పొంగి ప్రవహిస్తోంది. దీంతో అధికారులు లోతట్టు ప్రాంతాలను అప్రమత్తం చేశారు. ఉప్పరగూడెం- గన్నవరం మెట్ట గ్రామాల మధ్య రాకపోకలు నిలిచిపోయాయి. కల్యాణపులోవ జలాశయం ప్రమాదకర స్థాయికి చేరుకుంది. 4 గేట్లు ఎత్తి నీటిని విడుదల చేస్తున్నారు. నర్సీపట్నం-తుని మధ్య వాహన రాకపోకలను నిలిపేశారు. నర్సీపట్నం-తుని మధ్య వాగులు పొంగిపొర్లుతున్నాయి.

అల్లూరి జిల్లాలోని పట్టిగెడ్డ జలాశయం పొర్లు కాలువ ఉధృతంగా ప్రవహిస్తోంది. దీంతో రాకపోకలు నిలిచిపోయాయి. రాజవొమ్మంగి మండలం ఎర్రంపాడు వద్ద పట్టిగెడ్డ ఉధృతంగా ప్రవహిస్తోంది. జోలాపుట్ జలాశయం ప్రమాదస్థాయిలో ఉంది. ఆంధ్రా, ఒడిశా ప్రభుత్వాల ఉమ్మడి నిర్వహణలోని మాచ్‌ఖండ్ జల విద్యుత్ కేంద్రాలకు జోలాపుట్ నీరందిస్తుంది. ఈ జలాశయం నుంచి 23 వేల క్యూసెక్కుల నీరు విడుదల చేస్తున్నారు. డుడుమా జలాశయం 4 గేట్లు ఎత్తి 20 వేల క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు. వరద ఉధృతి కారణంగా విద్యుత్ కేంద్రంలోకి నీరు ప్రవేశించే ప్రమాదం ఉంది.

కాకినాడ జిల్లాలో విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. కోటనందూరు మండలంలో అత్యధికంగా 9.6 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది. ఏలూరు జలాశయం నిండుకుండలా మారింది. ఇక్కడి నుంచి దిగువకు 9,500 క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు. ఎగువ నుంచి జలాశయానికి 21 వేల క్యూసెక్కులు వచ్చి చేరుతోంది. కిర్లంపూడి, పిఠాపురం, ఉప్పాడ, కొత్తపల్లిలో లోతట్టు ప్రాంతాల ప్రజలను అధికారులు అప్రమత్తం చేశారు. క్షేత్ర స్థాయిలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశాలు జారీ చేశారు. పెద్దాపురం, సామర్లకోట మండలాలకు ముప్పు పొంచి ఉంది.

కాకినాడ, విశాఖ, అనకాపల్లి, శ్రీకాకుళం, విజయనగరం, మన్యం, అల్లూరి, ఏలూరు, పశ్చిమగోదావరి జిల్లాల్లోని విద్యాసంస్థలకు సెలవు ప్రకటించారు. విశాఖలోని ఆంధ్రా వర్సిటీకి సెలవు ఇచ్చారు. సోమవారం జరగాల్సిన పరీక్షలను వాయిదా వేశారు.

ప్రకాశం బ్యారేజ్ వద్ద మొదటి ప్రమాద హెచ్చరిక కొనసాగుతోంది. ఇక్కడ ఇన్ ఫ్లో, ఔట్ ఫ్లో 4,17,270 క్యూసెక్కులుగా ఉంది. బ్యారేజ్ 70 గేట్లు తెరిచి సముద్రంలోకి నీటిని విడుదల చేస్తున్నారు.

అప్రమత్తంగా ఉండాలి: హోంమంత్రి అనిత

భారీ వర్షాల నేపథ్యంలో హోం, విపత్తుల నిర్వహణ శాఖలను హోం మంత్రి వంగలపూడి అనిత అప్రమత్తం చేశారు. ఉత్తరాంధ్రను వానలు ముంచెత్తుతుండడంతో విజయవాడ నుంచి హోంమంత్రి అనిత బయలుదేరి విశాఖ చేరుకున్నారు. కోస్తాంధ్రలోను అతి భారీ వర్షాలున్నాయన్న వాతావరణ శాఖ సమాచారం నేపథ్యంలో రాబోయే 72 గంటలు జాగ్రత్తగా ఉండాలని హోం మంత్రి సూచించారు. వంశధార, నాగావళి, బహుదా పరివాహక ప్రాంతాల ప్రజల మొబైళ్లకు ఎప్పటికప్పుడు అలెర్ట్ సందేశాలు పంపి అప్రమత్తం చేయాలని ఆదేశించారు.

గోపాలపట్నం, కంచరపాలెం, అరకులోయ పరిసర ప్రాంతాలలో కొండ చరియలు విరిగిపడిన ఘటనలపై హోంమంత్రి విచారం వ్యక్తం చేశారు. జ్ఞానాపురం ఎర్రిగెడ్డ, అల్లూరి జిల్లా మత్స్యగెడ్డల ఉగ్రరూపంపై ఎప్పటికప్పుడు వివరాలందించాలని ఆదేశించారు. ముంపు బారిన పడే అవకాశమున్న ప్రాంతాలలో అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని హోంమంత్రి అనిత ఆదేశాలు జారీ చేశారు.

చైతన్యరథం

# వైద్య సిబ్బంది సైనికుల్లా పనిచేయాలి




- వరద ప్రభావిత ప్రాంతాల్లో 11 నుండి దోమల లార్వాల నిర్మూలనా కార్యక్రమం
- వరద ప్రభావిత ప్రాంతాల్లో వైద్య,ఆరోగ్యశాఖ పెద్ద యజ్ఞాన్నే చేపట్టింది
- 190 ఉచిత వైద్య శిబిరాల్ని ఏర్పాటు చేశాం
- వెయ్యికి పైగా సిబ్బంది క్షేత్ర స్థాయిలో పనిచేస్తున్నారు
- లక్ష మందికి పైగా మెడికల్ క్యాంపుల్లో వైద్య సేవల్ని పొందారు
- ఇంటింటికీ అత్యవసర మెడికల్ కిట్లు అందజేశాం
- ముఖ్యమంత్రి చంద్రబాబు దిశానిర్దేశంతోనే నిర్విరామంగా పనిచేస్తున్నాం
- వైద్య సిబ్బంది శిక్షణా కార్యక్రమంలో మంత్రి సత్యకుమార్ యాదవ్

విజయవాడ(చైతన్యరథం): వరద ప్రభావిత ప్రాంతాల్లో సేవలందించేందుకు వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది సైనికుల్లా పనిచేయాలని ఆ శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ పిలుపునిచ్చారు. 190 ఉచిత వైద్య శిబిరాల్ని ఏర్పాటు చేశామని, లక్ష మందికి పైగా బాధితులు ఈ శిబిరాల్ని సందర్శించారన్నారు. వెయ్యి మందికి పైగా వైద్య సిబ్బంది క్షేత్ర స్థాయిలో పనిచేస్తున్నారన్నారు. సోమవారం నాడు తుమ్మలపల్లి కళా క్షేత్రంలో మల్టీపర్పస్ హెల్త్ అసిస్టెంట్లు, సూపర్‌వైజర్లు, సబ్ యూనిట్ ఆఫీసర్లకు నిర్వహించిన శిక్షణా శిబిరంలో మంత్రి మాట్లాడారు. వారం రోజులకు పైగా నీట మునిగిన ప్రాంతాల్లో దోమల లార్వాలు పెరిగి మలేరియా వంటి వ్యాధులు ప్రబలే అవకాశమున్నందున ఆరోగ్య శాఖ శిబ్బంది లార్వాల నిర్మూలనా కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొనాలన్నారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో ఈనెల 11 నుండి దోమల లార్వాల నిర్మూలనా కార్యక్రమం చేపడుతున్నామన్నారు. గుంటూరు, కృష్ణా, నెల్లూరు, ఎన్టీఆర్, కాకినాడ, పల్నాడు జిల్లాల నుండి వైద్య సిబ్బంది వరద ప్రభావిత ప్రాంతాల్లో దోమల లార్వాల నిర్మూలనా కార్యక్రమంలో పాల్గొనడం అభినందనీయమన్నారు. వారం రోజుల పాటు అంకిత భావంతో పనిచేసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. వరద పీడిత ప్రాంతాల్లో నాలుగు రోజుల పాటు ఇంటింటి సర్వే చేసేందుకు ఇప్పటికే 150 బృందాలు రంగంలోకి దిగాయన్నారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో వైద్య ఆరోగ్య శాఖ పెద్ద యజ్ఞాన్నే చేపట్టిందన్నారు. వరదలు ప్రారంభమైనాటి నుండి వైద్య ఆరోగ్య శాఖకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దిశానిర్దేశం చేస్తూ వస్తున్నారని, ఆ స్ఫూర్తితోనే మంత్రులుగా తాము కూడా నిరంతరమూ పనిచేస్తున్నామన్నారు. సీఎం చంద్రబాబు రేయింబవళ్లూ ఎన్టీఆర్ జిల్లా కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన వార్ రూంలోనే ఉంటూ వరద ప్రభావిత ప్రాంతాలపై సమీక్షిస్తున్నారన్నారు. వార్డుకో ఐఏఎస్ ఆఫీసర్‌ను నియమించడంతో పాటు మంత్రులు కూడా నిరంతరమూ పర్యటిస్తూ బాధితులకు అండగా నిలుస్తున్నారన్నారు. వరద బాధితులకు కూటమి ప్రభుత్వం పూర్తి భరోసా ఇచ్చేలా పనిచేస్తోందన్నారు.

వైద్య ఆరోగ్య శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం.టి.కృష్ణబాబు మాట్లాడుతూ ఉచిత వైద్య శిబిరాల్లో దాదాపు 5003 మంది జ్వరాలకు చికిత్స పొందారన్నారు. నీటి నిల్వ‌ఉండం వల్ల దోమల లార్వాలు పెరిగే అవకాశముందని, లార్వాల నిర్మూలనకు స్పెషల్ డ్రైవ్‌ను చేపట్టామన్నారు. వరద బాధిత ప్రాంతాల్లో దోమల లార్వాలు వృద్ధి చెందకుండా ఉండేందుకు ముందస్తు చర్యల్ని చేపట్టమన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్టీఆర్ కలెక్టరేట్లో ఉంటూ పరిస్థితిని సమీక్షిస్తున్నారని, ఉద్యోగులుగా మనవంతు బాధ్యతను నిర్వర్తిస్తూ బాధితులకు వైద్య సేవలందించాలన్నారు. దోమల లార్వాల నివారణా కార్యక్రమాన్ని సీరియస్‌గా తీసుకుని అన్ని ప్రాంతాల్నీ కవర్ చేయాలన్నారు.

ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ సి.హరికిరణ్ మాట్లాడుతూ వార్డు సచివాలయాన్ని యూనిట్ గా తీసుకుని యాంటీ లార్వా ఆపరేషన్ చేపట్టామన్నారు. వరద ప్రభావిత 32 డివిజన్లలో 150 వార్డు సచివాలయాలున్నాయని, వీటిలో నీరు పూర్తిగా లేని 88 వార్డు సచివాలయాల్లో శిక్షణ పొందిన 330 మంది సిబ్బంది దోమల లార్వాల నిర్మూలనా కార్యక్రమంలో ఈనెల 11 నుండి పాల్గొంటారన్నారు. నీరు పూర్తిగా వెళ్లిపోయాక మిగతా వార్డు సచివాలయాల్లో కూడా ఈ కార్యక్రమాన్ని మొదలు పెడతామన్నారు. విజయవాడ మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ సహకారంతో యాంటీ లార్వా ఆపరేషన్ పకడ్బందీగా నిర్వహించేందుకు వైద్య ఆరోగ్య శాఖ అన్ని ఏర్పాట్లూ చేసిందన్నారు. వార్డు సచివాలయాల్లో స్టాక్ పాయింట్లు పెట్టామనీ, రోజుకు 100 ఇళ్ల చొప్పున తీసుకుని వారం రోజుల్లోగా ఈ కార్యక్రమాన్ని పూర్తి చేస్తామని చెప్పారు. వార్డు సచివాలయానికి ముగ్గురు చొప్పున ఎంపిహెచ్‌ఎలు పనిచేస్తారని, మూడు నాలుగు వార్డు సచివాలయాలకు ఒక మల్టీ పర్పస్ హెల్త్ సూపర్ వైజర్ బాధ్యత వహిస్తారన్నారు. వీరందరినీ సబ్ యూనిట్ ఆఫీసర్ పర్యవేక్షిస్తారని, మరో నలుగురు అడిషన్ డైరెక్టర్లను కూడా పర్యవేక్షణ కోసం నియమించామని కమిషనర్ తెలిపారు. ఇప్పటికే ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాలు ఈ నెల 15 వరకు పనిచేస్తాయన్నారు. విజయవాడ మునిసిపల్ కమిషనర్ ధ్యానచంద్ర, సెకండరీ హెల్త్ డైరెక్టర్ డాక్టర్ ఎ.సిరి, ప్రజారోగ్య కుటుంబ సంక్షేమ డైరెక్టర్ డాక్టర్ పద్మావతి, డిసీజ్ కంట్రోల్ ప్రోగ్రాం అడిషనల్ డైరెక్టర్ డాక్టర్ సుబ్రహ్మణ్యేశ్వరి, సెకండరీ హెల్త్ జాయింట్ కమిషనర్ టి.రమేష్ కిషోర్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## వరద ప్రాంతాల్లో పెద్దఎత్తున వైద్యసేవలు

- సిబ్బందితో డోర్ టు డోర్ వ్యాధుల సర్వే చేస్తున్నాం
- 28 సెక్రటేరియట్ల పరిధిలో యాంటీ లార్వా ఆపరేషన్
- వైద్య ఆరోగ్యమంత్రి అనగాని సత్యకుమార్ వెల్లడి




విజయవాడ(చైతన్యరథం): వరద ప్రభావిత ప్రాంతాల్లో పెద్దఎత్తున వైద్యసేవలు అందిస్తున్నట్లు వైద్య ఆరోగ్యశాఖ మంత్రి అనగాని సత్యకుమార్ యాదవ్ తెలిపారు. ఎన్టీఆర్ జిల్లా కలెక్టరేట్‌లో సోమవారం ఆయన మీడియాతో మాట్లాడారు. ఇప్పటికే 32 డివిజన్లలో 131కు పైగా మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేసి ప్రజలకు వైద్యసేవలు అందిస్తున్నామని, వీటికి అదనంగా డోర్ టు డోర్ డిసీజ్ సర్వేను 450 మంది ఏఎన్ఎం, ఆషా కార్యకర్తలు, నగర పాలక వైద్య సిబ్బందితో నిర్వహిస్తున్నట్టు వివరించారు. దోమకాటు కారణంగా మలేరియా, డెంగ్యూ తదితర సీజనల్ వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందన్నారు. ఒక్కొక్క వార్డు సెక్రటేరియట్ పరిధిలో ముగ్గురు మల్టీపర్పస్ హెల్త్ అసిస్టెంట్లు, మల్టీపర్పస్ హెల్త్ సూపర్‌వైజర్లు, శానిటేషన్ వర్కర్లు, వీఎంసీ వైద్య సిబ్బందిని సర్వేకు నియమించటం జరిగిం దని తెలిపారు.

### దోమల నివారణకు స్ప్రేయింగ్, ఫాగింగ్

వరద నీటి ప్రభావం తగ్గిన 28 సెక్రటేరియట్ల పరిధిలో స్ప్రేయింగ్, ఫాగింగ్ వంటి యాంటీ లార్వా ఆపరేషన్ నిర్వహిస్తామని చెప్పారు. చికెన్ గున్యా, మలేరియా, డెంగ్యూను అరికట్టేందుకు ముందుచూపుతో మల్టీపర్పస్ హెల్త్ అసిస్టెంట్లు, సూపర్‌వైజర్లు 900 మంది సిబ్బందికి వారంరోజుల పాటు ఓరియంటేషన్ క్లాసులు కూడా నిర్వహించినట్టు చెప్పారు. సెక్రటేరియట్ పరిధిలో నీళ్ల లేనిచోట దోమల వల్ల వచ్చే వ్యాధులను నిర్మూలించి వాటి నుంచి ప్రజలను కాపాడేందుకు 7 రోజుల పాటు సర్వే నిర్వహిస్తామని వివరించారు. సర్వే కోసం వచ్చే వైద్య సిబ్బందికి ప్రజలు సహకారం అందించాలని కోరారు. ప్రజలు కూడా వ్యాధుల బారినపడకుండా తగిన ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఇళ్లల్లో వరద నీరు ఎక్కువ కాలం పాటు నిల్వ ఉన్నందున దోమల లార్వా ఇళ్లలోనే గోడలు, ఫ్రిజ్‌లు, పూల కుండీలు ఆవాసంగా చేసుకుని ఉంటాయని అక్కడ స్ప్రే చేయాల్సిన అవసరం ఉందన్నారు. అందుకే వైద్యసిబ్బంది ఇంట్లోకి వస్తారని, ప్రజలు ఇబ్బంది పడకుండా సిబ్బందికి సహకరించాలని కోరారు.

### బీజేపీ తరఫున సీఎంఆర్‌ఎఫ్‌కు విరాళం

ఎమ్మెల్యే విష్ణుకుమార్‌రాజు మాట్లాడుతూ విజయవాడ నగరంలో వరదలను అపార అనుభవం ఉన్న ముఖ్యమంత్రి చంద్రబాబు కారణంగా సమర్ధవంతంగా ఎదుర్కొన్నామన్నారు. మంత్రులు, ఎమ్మెల్యేలు ఎంతో శ్రమించి వీరిని ఆదుకుంటున్నారని చెప్పారు. దేశంలో ఎక్కడా లేని విధంగా వరద బాధితులను ఆదుకోవటంలో రాష్ట్ర ప్రభుత్వం చాలా ముందుందన్నారు. బీజేపీ తరఫున 8మంది ఎమ్మెల్యేలు, మంత్రి నెలరోజుల వేతనాన్ని ముఖ్యమంత్రి సహాయ నిధికి విరాళంగా అందిస్తామని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు నుంచి తమ కొచ్చే విరాళాలను కూడా సీఎం సహాయనిధికి ఒకేసారి ఇస్తామని చెప్పారు.



## గణనాథునికి మూడోరోజు టీడీపీ నేతల పూజలు



అమరావతి(చైతన్యరథం): రాష్ట్ర ప్రజల శ్రేయస్సును కాంక్షిస్తూ... వినాయక చవితి వేడుకల్లో భాగంగా మూడో రోజైన సోమవారం మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన గణనాథుని మండపంలో టీడీపీ నేతలు ఘనంగా పూజలు నిర్వహించారు. విఘ్నాలను తొలగించే విఘ్నేశ్వరుడు, గణాలకు అధిపతి అయిన ఆ గణపతి దయతో.. రాష్ట్రంలో అన్ని విఘ్నాలు తొలగి.. ప్రజలకు విజయాలు, సుఖ సంతోషాలను అందించాలని వేడుకున్నారు.

విద్యకు, బుద్ధికి గణపతి ప్రతిరూపమని.. ఉమామహేశ్వరుల పుత్రుడైన లంబోదరుడి దయతో.. ఏపీలో గత అరాచక పాలన వలన కలిగిన చీకట్లు తొలగి.. అభివృద్ధి వెలుగులు నిండేలా ఆశీర్వదించాలని కోరుకున్నారు.. వరదలు తగ్గి ప్రజలు ఉపశమనం పొందేలా చూడాలని ప్రార్థించారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి పట్టు వదలని విక్రమార్కుడిలా నిద్రాహారాలు మానుకొని నిరంతరాయంగా పనిచేస్తున్న సీఎం చంద్రబాబుకు మరింత ఆయురారోగ్యాలు ఇచ్చి.. ఏపీని అభివృద్ధిలో దేశంలోనే నెంబర్ 1 గా ఉండేలా చూడాలని ఉమా పుత్రున్ని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ అశోక్ బాబు, పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యుడు టీడీ జనార్థన్, ఏ.వీ రమణ, ధారపనేని నరేంద్రబాబు, బుచ్చిరాంప్రసాద్, కృష్ణ, శంకర్ నాయుడు, హాజీ హసన్ భాష, చప్పిడి రాజశేఖర్, పార్టీ కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు

చైతన్యరథం

# 400 పంచాయతీలకు రూ.4 కోట్లు

- వరదలతో నష్టపోయిన పంచాయతీలకు రూ.లక్ష చొప్పున చెక్కులు పంపిణీ
- ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ విరాళం
- రాష్ట్రవ్యాప్తంగా 19 కేంద్రాల్లో ఏకకాలంలో పంపిణీ
- పవన్ కళ్యాణ్ నిర్ణయం చరిత్రలో నిలిచిపోతుంది: నాదెండ్ల మనోహర్
- పవన్ స్ఫూర్తితో పంచాయతీలను అభివృద్ధి చేసుకుందాం: కూటమి నేతలు



అమరావతి(చైతన్యరథం): మహాత్ముడు కలలుగన్న గ్రామ స్వరాజ్యాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో సాకారం చేసుకుందామని ఆహార, పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ స్పష్టం చేశారు. గత ప్రభుత్వం పంచాయతీలను పూర్తిగా నిర్వీర్యం చేసిందని, సర్పంచులకు ఇవ్వాల్సిన అధికారం ఇవ్వలేదని ధ్వజమెత్తారు. బటన్లు నొక్కాం... బటన్లు నొక్కాం అంటూనే రాత్రికి రాత్రే 14వ ఆర్థిక సంఘం, 15వ ఆర్థిక సంఘం నిధులను పక్కదారి పట్టించారని చెప్పారు. గత ఐదేళ్ల పాలనలో కనీసం వీధి దీపాలు వేయించుకునే పరిస్థితి కూడా గ్రామాల్లో లేదన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో పంచాయతీలకు భారీ విరాళం ప్రకటించి, ఆ మొత్తాలను నేరుగా పంచాయతీల ఖాతాల్లోకి జమ చేసిన ఘనత పవన్ కళ్యాణ్‌కి దక్కుతుందన్నారు.

భారీ వర్షాలు, వరదలు కారణంగా ముంపునకు గురైన 400 గ్రామ పంచాయతీలకు ఉప ముఖ్యమంత్రి, పంచాయతీ రాజ్ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ సొంత నిధుల నుంచి ప్రకటించిన విరాళం మొత్తం రూ.4 కోట్లలో పంచాయతీకి రూ. లక్ష చొప్పున పంపిణీ కార్యక్రమం సోమవారం రాష్ట్రవ్యాప్తంగా జరిగింది. మొత్తం 19 కేంద్రాల్లో నాలుగు వందల చెక్కులను ఆయా పంచాయతీల సర్పంచ్‌లు, కార్యదర్శులకు జనసేన పార్టీ ఆధ్వర్యంలో కూటమి పక్షాలకు చెందిన ప్రజా ప్రతినిధుల చేతుల మీదుగా అందజేశారు. తెనాలిలో ఈ చెక్కులను మనోహర్ చేతుల మీదుగా 25 పంచాయతీలకు అందజేశారు. బాపట్ల పార్లమెంట్ సభ్యుడు తెన్నేటి కృష్ణప్రసాద్, వేమూరు శాసనసభ్యుడు నక్కా ఆనందబాబు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ... కొంతమంది నాయకులు పెద్ద పెద్ద ఉపన్యాసాలు ఇస్తారు కానీ ఆచరణలోకి వచ్చేసరికి ప్రజలకు చేసింది శూన్యం అన్నారు. పవన్ కళ్యాణ్ ప్రతి క్షణం రాష్ట్ర అభివృద్ధి, ప్రజాక్షేమం గురించే ఆలోచిస్తారు. 400 వరద ప్రభావిత పంచాయతీలకు లక్ష చొప్పున రూ. 4 కోట్లు అందించి పెద్ద మనసు చాటుకున్నారన్నారు. పంచాయతీలకు అందించిన ఈ సొమ్ముతో వ్యాధులు ప్రబలకుండా వైద్య సేవలు, శానిటేషన్ పనులకు ఉపయోగించుకోవాలి. ప్రతి పంచాయతీని రోల్ మోడల్‌గా మార్చాలని పవన్ కళ్యాణ్ కష్టపడుతున్నారు. అందుకు తగ్గ ప్రణాళికలు రూపొందిస్తున్నారని మనోహర్ తెలిపారు.

### పంచాయతీలను అభివృద్ధి చేయాలి: మండలి బుద్ధప్రసాద్

మహాత్ముడు కలలుగన్న గ్రామ స్వరాజ్య స్థాపన దిశగా అడుగులు వేస్తున్న ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన నాటి నుంచి పంచాయతీ వ్యవస్థ బలోపేతానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నారని అవనిగడ్డ శాసనసభ్యులు మండలి బుద్ధప్రసాద్ అన్నారు. గత ప్రభుత్వం



కేంద్రం నుంచి వచ్చిన పంచాయతీల అభివృద్ధి నిధులు సైతం స్వాహా చేస్తే, పవన్ కళ్యాణ్ వరద ప్రభావిత ప్రాంతాల్లో పంచాయతీలకు రూ.4 కోట్ల సొంత నిధులు సమకూర్చారని తెలిపారు. గ్రామీణ ప్రగతికి సొంత నిధులు సమకూర్చిన మహోన్నత వ్యక్తిత్వం కలిగిన నేతను ఆదర్శంగా తీసుకుని ప్రతి సర్పంచ్ తమ పంచాయతీలను అభివృద్ధి పథంలోకి తీసుకువెళ్లాలని సూచించారు. సోమవారం అవనిగడ్డ నియోజకవర్గ కేంద్రంలో వరద ముంపుకు గురైన 9 పంచాయతీలకు పవన్ కళ్యాణ్ పంపిన రూ.9 లక్షల మొత్తాన్ని ఆయా గ్రామాల సర్పంచులు, కార్యదర్శులకు అందజేశారు. ఇందులో అవనిగడ్డ నియోజకవర్గానికి చెందిన ఐదు, పామర్రు నియోజకవర్గానికి చెందిన నాలుగు పంచాయతీలు ఉన్నాయి.

### చరిత్రలో నిలిచిపోయే నాయకుడు పవన్: ఎంపీ బాలశౌరి

చరిత్రలో ఎన్నడూ లేని విధంగా వరదల రూపంలో ముంచుకొచ్చిన విపత్తు నుండి పంచాయతీలకు తక్షణ ఉపశమనం కల్పించేందుకు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సొంత నిధుల నుంచి రూ. 4 కోట్లు ప్రకటించారని, రాష్ట్ర రాజకీయ చరిత్రలో ఇంత భారీ మొత్తంలో సొంత నిధులు ఖర్చు చేసిన ఏకైక నాయకుడు పవన్ కళ్యాణ్ మాత్రమేనని మచిలీపట్నం పార్లమెంటు సభ్యుడు వల్లభనేని బాలశౌరి స్పష్టం చేశారు. పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో సర్పంచులు పంచాయతీలను అభివృద్ధి చేసుకోవాలని పిలుపునిచ్చారు. పెనమలూరు, పామర్రు, గుడివాడ నియోజకవర్గాల పరిధిలో వర్షాలు, వరద కారణంగా ముంపుకు గురైన 22 గ్రామ పంచాయతీలకు పవన్ కళ్యాణ్ ప్రకటించిన రూ. లక్ష చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఎంపీ బాలశౌరి పాల్గొన్నారు. కంకిపాడు రాయల్ ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కూటమి ఎమ్మెల్యేలు బోడే ప్రసాద్, వర్ల కుమార్ రాజాతో కలసి పంచాయతీల సర్పంచ్‌లు, కార్యదర్శులకు చెక్కులు అందజేశారు.



విజయవాడ రూరల్ గన్నవరం, మైలవరం నియోజకవర్గాల పరిధిలో వరద ముంపుకు గురైన 17 పంచాయతీలకు ప్రసాదంపాడులోని హోటల్ మధువన్ గ్రాండ్ లో పవన్ కళ్యాణ్ పంపిన చెక్కులు పంపిణీ చేశారు. పార్టీ రాష్ట్ర కార్యదర్శి అమ్మిశెట్టి వాసు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో తాడేపల్లిగూడెం శాసనసభ్యుడు బొలిశెట్టి శ్రీనివాస్, గన్నవరం శాసనసభ్యుడు యార్లగడ్డ వెంకట్రావు పాల్గొని చెక్కులు అందజేశారు.

పశ్చిమ గోదావరి జిల్లా, పాలకొల్లు నియోజకవర్గం పరిధిలోని యలమంచిలి మండల కేంద్రంలో జనసేన పార్టీ ప్రచార విభాగం చైర్మన్ గవర ఉదయ శ్రీనివాస్ (బన్నీ వాస్) ఆధ్వర్యంలో పంచాయతీలకు రూ. లక్ష చెక్కుల పంపిణీ కార్యక్రమం జరిగింది. శ్రీతమ్మినీడి ఉమానరసింహ కళ్యాణ మండపంలో ముంపునకు గురైన 11 పంచాయతీలకు రూ. లక్ష చొప్పున మొత్తం రూ. 11 లక్షలు నరసాపురం శాసన సభ్యుడు బొమ్మిడి నాయకర్ పార్టీ ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా అధ్యక్షుడు కొటికలపూడి గోవిందరావు, తదితరుల చేతుల మీదుగా ఆయా గ్రామాల సర్పంచులు, కార్యదర్శులకు అందజేశారు.

### మైలవరం, తిరువూరుల్లో రూ.46 లక్షల చెక్కులు

రాష్ట్రంలో కురిసిన భారీ వర్షాలు, వరదల కారణంగా విజయవాడ తర్వాత తీవ్ర నష్టం సంభవించిన నియోజకవర్గాలు మైలవరం, తిరువూరు. ఈ రెండు నియోజకవర్గాల పరిధిలో 46 గ్రామాలు వరద ప్రభావానికి లోనైనట్లు పంచాయతీరాజ్ శాఖ గుర్తించింది. ఈ మొత్తం పంచాయతీలకు ఒకే వేదికపై పవన్ కళ్యాణ్ పంపిన రూ.46 లక్షల చెక్కులను ఆయా గ్రామ సర్పంచులు, కార్యదర్శులకు అందజేశారు. సోమవారం జి.కొండూరు మండల కమ్యూనిటీ హాల్లో జరిగిన ఈ కార్యక్రమానికి మైలవరం శాసనసభ్యుడు వసంత కృష్ణప్రసాద్ ముఖ్యఅతిథిగా హాజరై చెక్కులు పంపిణీ చేశారు.

పోలవరం నియోజకవర్గ పరిధిలో 31 పంచాయతీలకు ఒక్కో పంచాయతీకి రూ. లక్ష చొప్పున రూ.31 లక్షల చెక్కులను స్థానిక ఎమ్మెల్యే చిర్రి బాలరాజు అందజేశారు. కొయ్యలగూడెం మండలం, శ్రీ వెంకటేశ్వర ఫంక్షన్ హాల్లో నిర్వహించిన కార్యక్రమంలో 31 పంచాయతీలకు చెందిన సర్పంచులు, కార్యదర్శులకు ఈ చెక్కులను పంపిణీ చేశారు. ఎన్డీఏ ప్రభుత్వానికి వేసిన ఓటు వృథా కానివ్వమని, పవన్ కళ్యాణ్ నాయకత్వంలో ప్రతి పంచాయతీని అభివృద్ధి చేసే ప్రణాళికలు ముందుకు తీసుకువెళ్తామని హామీ ఇచ్చారు.

జగ్గయ్యపేట నియోజకవర్గం పరిధిలో 21 గ్రామ పంచాయతీ లు అధిక వర్షాల కారణంగా వచ్చిన వరదల్లో ముంపుకు గురయ్యాయి. ఈ 21 పంచాయతీలకు పంచాయతీకి రూ. లక్ష చొప్పున సోమవారం సాయంత్రం కూటమి ప్రజాప్రతినిధుల చేతుల మీదుగా జనసేన పార్టీ నాయకులు దగ్గరుండి పంపిణీ చేశారు. స్థానిక శాసనసభ్యుడు శ్రీరాం రాజగోపాల్ చేతుల మీదుగా ఆయా పంచాయతీల సర్పంచులు, కార్యదర్శులకు చెక్కులు అందజేశారు.

పెదకూరపాడు నియోజకవర్గం పరిధిలోని 40 గ్రామ పంచాయతీలకు శాసనసభ్యుడు భాష్యం ప్రవీణ్ చేతుల మీదుగా రూ. లక్ష చొప్పున చెక్కుల పంపిణీ చేశారు.

కర్నూలు జిల్లాలోనూ రెండు గ్రామ పంచాయితీలు వరద ముంపుకు అతలాకుతలం అయ్యాయి. నందికొట్కూరు. నియోజకవర్గం పరిధిలోని ఆ రెండు పంచాయతీలకు రూ. లక్ష చెక్కులు స్థానిక శాసన సభ్యుడు గిత్త జయసూర్య చేతుల మీదుగా అందజేశారు.

నూజివీడు నియోజకవర్గం పరిధిలో ముంపుకు గురైన 23 గ్రామ పంచాయతీలకు చెక్కుల పంపిణీ కార్యక్రమం జరిగింది. రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి చేతుల మీదుగా సర్పంచులు, గ్రామ కార్యదర్శులకు చెక్కులు అందజేశారు.

కైకలూరు పరిధిలో మొత్తం ఆరు గ్రామాలు ముంపుకు గురికాగా సోమవారం స్థానిక శాసనసభ్యుడు కామినేని శ్రీనివాస్ చేతుల మీదుగా చెక్కులు పంపిణీ చేశారు.

మంగళగిరి, తాడికొండ, పొన్నూరు నియోజకవర్గాల పరిధిలో ముంపుకు గురైన 21 గ్రామ పంచాయతీలకు రూ. లక్ష చొప్పున చెక్కుల పంపిణీ కార్యక్రమం మంగళగిరిలోని సీఎస్ఆర్ బాంక్వెట్ హాల్ లో జరిగింది. కూటమికి చెందిన తాడికొండ, పొన్నూరు నియోజకవర్గాల శాసనసభ్యులు తెనాలి శ్రావణ్ కుమార్, ధూళిపాళ్ల నరేంద్ర చేతుల మీదుగా ఈ చెక్కులు పంపిణీ చేశారు. పార్టీ మంగళగిరి ఇంచార్జ్ చిల్లపల్లి శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శులు వడ్రాణం మార్కండేయబాబు, బేతపూడి విజయ్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో సంభవించిన భారీ వర్షాలు, వరదల కారణంగా ఎక్కువ గ్రామాలు నష్టపోయిన నియోజకవర్గాల్లో నందిగామ ఒకటి. ఈ నియోజకవర్గ పరిధిలో 38 గ్రామాలు తీవ్రంగా నష్టపోగా సోమవారం పంచాయతీకి రూ. లక్ష చొప్పున చెక్కుల పంపిణీ కార్యక్రమం జరిగింది. స్థానిక ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య చేతుల మీదుగా సర్పంచులకు ఈ చెక్కులు అందజేశారు.

దెందులూరు, గోపాలపురం నియోజకవర్గాల పరిధిలో 20 గ్రామ పంచాయతీలు వరద ముంపుకు గురయ్యాయి. సోమవారం 20 పంచాయతీలకు రూ. లక్ష చొప్పున చెక్కుల పంపిణీ కార్యక్రమం ఏలూరులో నిర్వహించారు. ఉంగుటూరు శాసనసభ్యుడు పత్సమట్ల ధర్మరాజు, దెందులూరు శాసనసభ్యుడు చింతమనేని ప్రభాకర్, ఏలూరు శాసనసభ్యుడు బడేటి రాధాకృష్ణయ్య, గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు చేతుల మీదుగా ఈ చెక్కులు పంచాయతీలకు అందజేశారు.

కాకినాడ జిల్లా అధ్యక్షుడు తుమ్మల రామస్వామి ఆధ్వర్యంలో తునిలో ఏడు గ్రామ పంచాయతీలకు రూ. లక్ష చెక్కులు పంపిణీ చేశారు. కాకినాడ రూరల్ శాసనసభ్యులు పంతం నానాజీ, మాజీ మంత్రి యనమల రామకృష్ణుడు, టీడీపీ నేత రాజా అశోక్ బాబుల చేతుల మీదుగా ఈ చెక్కులు పంపిణీ జరిగింది.

చింతలపూడి నియోజకవర్గంలో పార్టీ ఇంచార్జ్ మేకా ఈశ్వరయ్య అధ్యక్షతన, పోలవరం శాసనసభ్యుడు చిర్రి బాలరాజు, పార్టీ నాయకులు కరాటం రాంబాబు, కరాటం సాయి చేతుల మీదుగా ముంపుకు గురైన పది పంచాయతీలకు రూ. లక్ష చొప్పున చెక్కులు అందజేశారు.

ముమ్మిడివరం నియోజకవర్గంలో 20 గ్రామ పంచాయతీలకు రూ. 20 లక్షల చెక్కులు ఆయా గ్రామాల సర్పంచులకు ఇచ్చారు. స్థానిక శాసనసభ్యుడు దాట్ల బుచ్చిబాబు, మాజీ ఎమ్మెల్యే చెల్లి వివేకానంద కార్యక్రమంలో పాల్గొన్నారు.

గుంటూరు జిల్లా నరసరావుపేట నియోజకవర్గంలో పల్నాడు జిల్లాలో ముంపుకు గురైన 15గ్రామ పంచాయతీలకు చెక్కుల పంపిణీ కార్యక్రమం జరిగింది. నియోజకవర్గ జనసేన పార్టీ కార్యాలయంలో ఇంఛార్జ్ సయ్యద్ జిలానీ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పార్లమెంటు సభ్యుడు లావు శ్రీకృష్ణదేవరాయలు, జనసేన నేతలు రాయల నాగ శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

# నిత్యావసరాల పంపిణీని పరిశీలించిన మంత్రి అచ్చెన్న

- ఎంపీ కేశినేని చిన్ని, ఎమ్మెల్యే ప్రత్తిపాటితో కలిసి ముంపు ప్రాంతాల్లో పర్యటన







విజయవాడ(చైతన్యరథం): వరద ముంపు ప్రాంతాల్లో ప్రజలకు ప్రభుత్వం అందచేస్తున్న నిత్యావసర సరుకుల పంపిణీ తీరును సోమవారం రాష్ట్ర వ్యవసాయ శాఖామంత్రి అచ్చెన్నాయుడు పరిశీలించారు. ప్రతి ఇంటికి బియ్యం, నిత్యావసరాల పంపిణీ పారదర్శకంగా జరగాలని అధికారులను, సిబ్బందిని ఆదేశించారు. నిత్యావసర సరుకుల పంపిణీ, రాయితీపై తక్కువ ధరకు కూరగాయల విక్రయాలు బాధితులకు అందుతున్నాయా లేదా అని నేరుగా స్థానికులను అడిగి మంత్రి అచ్చెన్నాయుడు తెలుసుకున్నారు.

విజయవాడ వరద ముంపు ప్రాంతాల్లో పర్యటించిన రాష్ట్ర వ్యవసాయ శాఖామంత్రి అచ్చెన్నాయుడు, ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని), ఎమ్మెల్యే పత్తిపాటి పుల్లారావు తో కలిసి కబేళా సెంటర్, చిట్టీ నగర్, ఆర్ఆర్ నగర్, చనుమోలు వెంకటరావు బ్రిడ్జి పరిధిలో ముంపు ప్రభావిత ప్రాంతాల్లో మంత్రి అచ్చెన్నాయుడు పర్యటించి నీట మునిగిన ఇళ్లలో బాధిత కుటుంబాలను పరామర్శించి పండ్లు, కూరగాయలు, నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. చనుమోలు వెంకటరావు బ్రిడ్జి క్రింద వరద నీటి తొలగింపు చర్యలు వేగవంతం చేయాలని ఆదేశించారు. నిర్విరామంగా పనిచేసి వరద నీటిని మళ్లించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. మంగళవారంలోగా బాధిత కుటుంబాలకు నిత్యావసర సరుకుల పంపిణీ నూరు శాతం పూర్తి చేయాలని ఆదేశించారు.

# వరద బాధితులకు యూబీఐ ఆపన్న హస్తం

- 500 కుటుంబాలకు బట్టలు, నిత్యావసర సరుకుల కిట్ల పంపిణీ
- ఎంపీ కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే బొండా చేతుల మీదుగా అందజేత





విజయవాడ (చైతన్యరథం): వరద ప్రభావిత ప్రాంత ప్రజలకు ఆపన్న హస్తం అందించేందుకు లీడ్ బ్యాంక్ యూబీఐ ముందుకు కదిలింది. సోమవారం సింగ్ నగర్, శాంతినగర్ కాలనీలో వరద ప్రభావిత ప్రజలకు బట్టలు, నిత్యావసర సరుకులతో కూడిన కిట్లను అందించింది. యూబీఐ విజయవాడ జోనల్ కార్యాలయం ఆధ్వర్యంలో ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని), విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ శాసనసభ్యుడు బొండా ఉమామహేశ్వరరావు, జోనల్ హెడ్ సీవీఎన్ భాస్కర్ రావు చేతుల మీదుగా 500 కుటుంబాలకు ప్రత్యేక కిట్లను అందించింది. 12 కిలోల బరువు, రూ. 3వేలు విలువైన ఒక్కో కిట్‌లో చీరలు, పంచెలు, బెడ్‌షీట్, టవల్, బియ్యం, పప్పు, చక్కెర, ఉల్లిపాయలు, వంటనూనె, పసుపు, చింతపండు, కారం, తదితరాలు ఉన్నట్లు జోనల్ హెడ్, ఎస్ఎల్బీసీ కన్వీనర్ సీవీఎన్ భాస్కర్ తెలిపారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలకు సహాయ సహకారాలు అందించడంలో తమ బ్యాంకు ముందుంటుందని.. ఆహార పంపిణీ, పాఠశాలల నవీకరణ తదితర సహాయ కార్యక్రమాలు చేపట్టనున్నట్లు వివరించారు. కార్యక్రమంలో డిప్యూటీ జోనల్ హెడ్ ఎ.శారదామూర్తి, రీజనల్ హెడ్ ఎం.శ్రీధర్, డిప్యూటీ రీజనల్ హెడ్స్ హరీష్, బి ఎస్ ఎస్ మూర్తి, బ్యాంకు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# చంద్రబాబు అక్రమ అరెస్టుతోనే వైసీపీ భూస్థాపితం

- వేధింపులే లక్ష్యంగా తప్పుడు కేసులు
- చంద్రబాబుపై అవినీతి ఆరోపణలను రాష్ట్ర ప్రజలు నమ్మలేదు
- ఓటుతో సైకో జగన్ పాలనకు ముగింపు పలికారు
- మంత్రి ఎన్ఎండి ఫరూక్ ధ్వజం



అమరావతి (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో నాలుగు దశాబ్దాలకు పైగా మచ్చలేని ప్రజానాయకుడిగా, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా, కార్యదక్షత కలిగిన నాయకుడిగా అహర్నిశలు ప్రజా సంక్షేమం కోసం కృషి చేస్తున్న టీడీపీ జాతీయ అధ్యక్షుడు, అప్పటి ప్రతిపక్ష నేత నారా చంద్రబాబు నాయుడుపై అక్రమ కేసులు బనాయించి అరెస్టు చేసి టెర్రరిస్ట్ పాలనను తలపింపచేసిన సైకో జగన్ ప్రభుత్వానికి ప్రజలందరూ తిరుగులేని విధంగా ఓటుతో బుద్ధి చెప్పి 11 సీట్లకు పరిమితం చేశారని రాష్ట్ర మైనార్టీ సంక్షేమ, న్యాయ శాఖల మంత్రి ఎన్ఎండి ఫరూక్ అన్నారు. టెర్రరిస్టు పాలనను తలపించేలా సైకో జగన్ సాగించిన ఐదేళ్ల వైసీపీ పాలనలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కోలుకోలేని విధంగా నష్టపోయిందని సోమవారం ఒక ప్రకటనలో మంత్రి ఫరూక్ ధ్వజమెత్తారు. చంద్రబాబుపై అవినీతి ఆరోపణలను రాష్ట్ర ప్రజలు నమ్మలేదన్నారు. నంద్యాల నుంచే సైకో జగన్ అరాచక పాలనకు చరమగీతం పాడి ఓటుతో రాక్షస పాలకులను సాగనంపారని మంత్రి పేర్కొన్నారు. ప్రజా నాయకుడు నారా చంద్రబాబు నాయుడి అక్రమ అరెస్టుకు ఏడాది అయిందన్నారు. 14 సంవత్సరాలు ముఖ్యమంత్రి పదవిలో ఉన్న చంద్రబాబు రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం, సామాజిక న్యాయం ధ్యేయంగా పాలన చేశారన్నారు. నీతి, నిజాయితీ, చట్టబద్ధత, పారదర్శకత చంద్రబాబు ప్రత్యేకత అని ప్రజలందరూ విశ్వసించడంతోనే ఆయనను అక్రమంగా అరెస్టు చేస్తే కుల,మత, వర్గాలకు అతీతంగా రాష్ట్ర ప్రజలందరు ఖండించారని పేర్కొన్నారు. అన్ని రాజకీయ పార్టీలు సంఘీభావం చంద్రబాబు అరెస్టును ఖండించాయని, దేశవ్యాప్తంగా మద్దతు పలికారన్నారు. 70 దేశాల్లో చంద్రబాబుకు సంఘీభావ ప్రదర్శనలు చేయటాన్ని బట్టి దేశ రాజకీయాల్లోనే ఒక మచ్చలేని నాయకుడికి ప్రజా మద్దతు ఏ స్థాయిలో ఉంటుందో నిరూపితమయిందన్నారు. జైలు నుంచి విడుదలైన రోజు చంద్రబాబు రాజమండ్రి నుండి విజయవాడ వస్తుంటే రాత్రంతా జనం రోడ్లపై జాగారం చేసి స్వాగతం పలకడం వల్ల ఆ ప్రయాణం దాదాపు 14 గంటలు పట్టిందని,అరెస్టు అయిన ఏ రాజకీయ నేతకు ఇలాంటి సంఘీభావం రాలేదంటే అతిశయోక్తి కాదన్నారు.

వేధింపులే లక్ష్యంగా, ఎలాంటి సాక్ష్యాలు లేని, నిరాధారమైన ఆరోపణలతో చంద్రబాబుపై స్కిల్ డెవలప్మెంట్ కేసులో అవినీతికి పాల్పడ్డారంటూ సైకో జగన్ ప్రభుత్వం అక్రమ కేసులు బనాయించిందని విమర్శించారు. "చంద్రబాబుకు నేర ఘటనలో భాగస్వామ్యం ఉన్నట్లు ప్రాథమికంగా కనిపించడం లేదు. రికార్డులను పరిశీలిస్తే కేసు నమోదు చేసిన 22 నెలల తరువాత ఆయనను నిందితుడిగా చేర్చినట్లు స్పష్టమవుతున్నది. అంతేకాక ఆయనను అరెస్టు చేయడానికి ముందు మాత్రమే ఆయన పేరు చేర్చినట్లు తేటతెల్లమవుతోంది" అని హైకోర్టు వ్యాఖ్యానించడమే చంద్రబాబుపై కావాలనే అక్రమ కేసులు నమోదు చేసి , అర్ధరాత్రి అరెస్టు చేసి జైలుకు పంపి సైకో ప్రభుత్వం రాక్షసానందం పొందిన విషయం స్పష్టమవుతోందని మంత్రి ఫరూక్ అన్నారు.

4 దశాబ్దాలుగా ప్రజల సంక్షేమం, అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తూ ఎటువంటి మచ్చ లేని చంద్రబాబునాయుడిని జగన్ రెడ్డి తప్పుడు కేసులతో అక్రమంగా అరెస్టు చేసి సోమవారానికి ఏడాది అయిందని, ఈరోజు యావత్ తెలుగుజాతి మరిచిపోలేని రోజని, ఏ తప్పూ చేయకపోయినా, అవినీతికి పాల్పడినట్లు ఎటువంటి ఆధారం లేకపోయినా జగన్ రెడ్డి అక్రమంగా అరెస్టు చేసి ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశారని సైకో జగన్ పై మంత్రి ఫరూక్ నిప్పులు చెరిగారు.

***జగన్ జమానా ఐదేళ్లూ టెర్రరిస్టు పాలనే..***

ఐదేళ్ల జగన్ పాలన మొత్తం టెర్రరిస్టు పాలనను తలపిస్తూ అవినీతి, అక్రమాలను ప్రశ్నిస్తే కేసు, నిలదీస్తే అక్రమ అరెస్టుగా సాగిందన్నారు. జగన్ డైరెక్షన్ తో నే గత ఏడాది సెప్టెంబర్ 9న చంద్రబాబునాయుడిని నాటి డీఐజీ కొల్లి రఘురామిరెడ్డి వేలాది మంది పోలీసులను తరలించి నంద్యాలలో అర్ధరాత్రి అక్రమంగా అరెస్టు చేసినప్పుడు రోడ్ల మీదకు వచ్చిన ప్రజలపై కూడా పోలీసులు లాఠీలతో దాడులు చేశారని ఫరూక్ గుర్తు చేశారు. యువతకు ఉపాధి కల్పించాలనే లక్ష్యంతో ఏర్పాటు చేసిన స్కిల్ డెవలప్‌మెంట్ లో మొదట రూ.3 వేల కోట్ల అవినీతి అని, ఆ తర్వాత రూ.300 కోట్లు అని, ఆ తర్వాత రూ.30 కోట్లు అని.. చివరికి 3 పైసలు కూడా అవినీతికి పాల్పడినట్లు సైకో నాయకులు నిరూపించలేకపో యారని ఏద్దేవా చేశారు. 53 రోజులపాటు రాజమండ్రి జైలులో ఉన్న చంద్రబాబుకు మొదట ఎటువంటి వసతులు కల్పించకుండా, వ్యక్తి గతంగా తీవ్ర వేధింపులకు గురిచేశారన్నారు. న్యాయస్థానం ఆదేశంతోనే కనీస వసతులు ఏర్పాటు చేశారని, వైసీపీ అవినీతి, అరాచకాలకు, అక్రమ అరెస్టులకు నిరసనగా తెలుగు ప్రజలు చరిత్రలో నిలిచిపోయేలా వైసీపీని 11 సీట్లకే పరిమితం చేస్తూ 2024 సార్వత్రిక ఎన్నికల్లో తీర్పు ఇచ్చారని మంత్రి ఫరూక్ పేర్కొన్నారు. నీతి, నిజాయితీ, చట్టబద్ధత పాలనకు పెద్దపీట వేసే చంద్రబాబు వ్యక్తిత్వానికి మద్దతుగా, మరోసారి సమున్నతంగా తలెత్తుకుని నిలబడేలా తెలుగు ప్రజలు చారిత్రాత్మక తీర్పు ఇచ్చారు.

చంద్రబాబు నాయుడు లక్ష్యంగా రాజధాని భూముల్లో ఇన్ సైడర్ ట్రేడింగ్, ఇన్నర్ రింగ్ రోడ్, స్కిల్ డెవలప్‌మెంట్ లో అక్రమాలంటూ తప్పుడు కేసులు నమోదు చేశారు. వారి ఆరోపణలకు కనీస ఆధారాలు చూపలేకపోయారు. ఐదేళ్ల జగన్ పాలనలో చంద్రబాబునాయుడుపై 12కు పైగా తప్పుడు కేసులు నమోదు చేశారు. విజిలెన్స్ అండ్ ఎన్ ఫోర్స్‌మెంట్ విభాగాధిపతిగా ఉన్న కొల్లి రఘురామిరెడ్డి.. చంద్రబాబునాయుడు, నారా లోకేష్‌ను వేధించడమే లక్ష్యంగా పనిచేశారని, సిట్ ఇన్‌చార్జ్‌గా రఘురామిరెడ్డిని నియమించి ఫైబర్ నెట్, స్కిల్ డెవలప్‌మెంట్, అమరావతి కేసుల్లో టీడీపీ నేతలను వేధించారని విమర్శించారు.

***రాష్ట్ర పునర్నిర్మాణమే ధ్యేయంగా..***

కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే అభివృద్ధే లక్ష్యంగా నవ్యాంధ్రప్రదేశ్ పునర్నిర్మాణమే ధ్యేయంగా పనిచేస్తోందన్నారు. వృద్ధాప్య పింఛన్ రూ.4 వేలకు పెంచడం, 16,347 ఉద్యోగాలతో మెగా డీఎస్సీ ప్రకటించటం, స్కిల్ సెన్సస్, ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ రద్దు, అన్న క్యాంటీన్ల పునరుద్ధరణ, శరవేగంగా ప్రజా రాజధాని అమరావతి, పోలవరం నిర్మాణం, ప్రకృతి విపత్తుల సమర్థ నిర్వహణ వంటి వాటిపై చంద్రబాబు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం దృష్టి పెట్టిందని అన్నారు. ఐదేళ్ల జగన్ పాలనలో లూటీలు, నేరాలు, కక్షలు, కార్పణ్యాలతో కాలం వెళ్లబుచ్చితే, కూటమి ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధే ధ్యేయంగా ముందుకు వెళుతోందని మంత్రి ఫరూక్ స్పష్టం చేశారు.

# ఆందోళన వద్దు.. సీఎం చంద్రబాబు ఆదుకుంటారు





- వరద బాధితులకు మంత్రి సవిత భరోసా
- సీఎం చంద్రబాబు అన్ని విధాలా సాయమందిస్తున్నారని బాధితుల సంతృప్తి

విజయవాడ (చైతన్యరథం): వరద బాధితులను అన్ని విధాలా ఆదుకోడానికి సీఎం చంద్రబాబునాయుడు ప్రణాళికలు అమలు చేస్తున్నారని, ఆందోళన చెందాల్సిన అవసరం లేదని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత, జౌళి శాఖల మంత్రి ఎస్.సవిత భరోస ఇచ్చారు. సోమవారం విజయవాడ నగరంలో ముంపునకు గురైన 54, 55, 56 డివిజన్లలో మంత్రి సవిత పర్యటించారు. ముందుగా 54 డివిజన్ లోని పంజా సెంటర్ మహబూబ్ సుభానీ స్ట్రీట్, గుల్లాం అబ్బాస్ స్ట్రీట్, వించిపేటలో నిత్యావసర సరుకుల కిట్లను మంత్రి పంపిణీ చేశారు. వరద బాధితులకు చంద్రబాబు ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. రేషన్ కార్డు లేకున్నా నిత్యావసర సరకులు అందజేస్తామన్నారు. వించిపేటలో ఉర్దూ పాఠశాలను మంత్రి పరిశీలించారు. ముందుగా అక్కడున్న వైద్య శిబిరాన్ని పరిశీలించి, ఏయే మందులు అందజేస్తున్నారో అడిగి తెలుసుకున్నారు.

తొమ్మిది రోజులుగా అక్కడి వైద్య శిబిరంలో సేవలందిస్తున్న సచివాలయ హెల్త్ సెక్రటరీ వనిత జ్యోతిని మంత్రి అభినందించారు. అనంతరం స్కూల్లో తరగతి గదులను పరిశీలించారు. విద్యార్థులందరూ స్కూల్‌కు హాజరైనట్లు ఉపాధ్యాయుడు రఘునాథ్ కృష్ణ వెల్లడించారు. ఫైరింజన్ సాయంతో పాఠశాలను శుభ్రం చేసినట్లు ఉపాధ్యాయుడు వెల్లడించారు. వైద్య శిబిరంలో ఆరోగ్య పరీక్షలకు వచ్చిన వారు...పిల్లల చదువులకు ఆటంకం కలగకుండా, యుద్ధ ప్రాతిపదికన పాఠశాలను పునఃప్రారంభించడంపై ఆనందం వ్యక్తంచేశారు. సీఎం చంద్రబాబుకు ధన్యవాదాలు తెలిపారు. అక్కడి నుంచి ఇస్లాం పేట సెంటర్ లో వెళ్లిన మంత్రి పారిశుద్ధ్య పనులు పరిశీలించారు. త్వరితగతిన పారిశుధ్యం మెరుగుపర్చాలని, వీధుల్లో బ్లీచింగ్ చల్లాలని సూచించారు.

***రేషన్ బండ్లతో నిత్యావసరాలు***

54, 55 డివిజన్లో ప్రజలకు అందుబాటులో ఉండేలా స్కూళ్లు, సచివాలయాల వద్ద వైద్య శిబిరాలు ఏర్పాటు చేశామని మంత్రి సవిత వెల్లడించారు. వీధుల్లో ఒకేసారి మూడు నాలుగు రేషన్ బండ్లతో నిత్యావసర సరకులు పంపిణీ చేస్తున్నామన్నారు. వరద బాధితులపై ఆర్థిక భారం తగ్గించాలనే ఉద్దేశంతో, రైతు బజార్ల ద్వారా తక్కువ ధరకే కూరగాయలు విక్రయించేలా సీఎం చంద్రబాబు చర్యలు తీసుకున్నారన్నారు.

***షాపుల శుభ్రంపై వ్యాపారుల ఆనందం***

బురదతో నిండిపోయిన షాపులను, ఇళ్లను ఫైరింజన్ల సాయంతో శుభ్రం చేయడంపై వ్యాపారులు ఆనందం వ్యక్తంచేశారు. తమను కలవడానికి వచ్చి మంత్రి సవితకు వారు ధన్యవాదాలు తెలిపారు. వరద నీటితో నిండా మునిగిపోయిన షాపులను ప్రభుత్వమే శుభ్రం చేయడం అభినందనీయమన్నారు. వీధుల్లో వరద నీరు తొలగించడంతో పాటు రోడ్లలన్నీ శుభ్రం చేయడంపై తోపుడు బండ్ల యజమానులు ఆనందం వ్యక్తంచేశారు. వ్యాపారాలు ఇపుడిపుడే గాడిన పడుతున్నాయన్నారు.

***చంద్రబాబు దయతో తిండికి కొదవ లేదు...***

సీఎం చంద్రబాబు దయ వల్ల ఇంట్లో ఉండి బయటకు కాకుండా నాలుగు మెతుకులు తినగలుగుతున్నాం.. చంద్రబాబు నీళ్లలో పడవలో వచ్చి... పాలు, ఆహారం పొట్లాలు, బియ్యం, నీరు అన్నీ అందించారు. మాకు పనుల్లేకపోయినా.. తిండికి కొదవలేకుండా చూసుకుంటున్నారు...అని వించిపేటకు చెందిన వృద్ధురాలు...మంత్రి సవితకు ధన్యవాదాలు తెలిపారు. రేషన్ బండి వద్ద నిత్యావసర సరుకుల పంపిణీని మంత్రి పరిశీలించారు. అదే సమయంలో అక్కడున్న వారు మంత్రి సవితకు కృతజ్ఞతలు తెలియజేశారు.

***పారిశుధ్య పనుల పర్యవేక్షణ***

56వ డివిజన్ పాత రాజరాజశ్వేరి పేటలో మంత్రి సవిత పర్యటించారు. ఆహార పొట్లాలు, నిత్యావసర సరుకులు, ట్యాంకర్లతో తాగునీటి పంపిణీని పర్యవేక్షించారు. పాత రాజరాజేశ్వరి పేట మెయిన్ రోడ్డులో పారిశుధ్య పనులను పరిశీలించారు. మంగళవారానికి రోడ్లన్నీ శుభ్రం చేస్తామన్నారు. రోడ్లు, కాలువలు శుభ్రం చేస్తున్న పారిశుధ్య కార్మికుల సేవలను మంత్రి కొనియాడారు. అనంతం పాత రాజరాజేశ్వరి పేటలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు సుబ్బారావు, ఫతావుల్లా అహ్మద్, షేక్ ఆషా, తాజుద్దీన్, సయ్యద్ సలీం, తదితరులు పాల్గొన్నారు.







## వరద బాధితులను అన్ని విధాలా ఆదుకుంటాం

- మంత్రులు గొట్టిపాటి, డాక్టర్ డోలా భరోసా
- విద్యుత్ సరఫరా పునరుద్ధరణపై హామీ
- ముంపు ప్రాంతాల్లో పర్యటన



విజయవాడ (చైతన్యరథం): వరద బాధితులను ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకుంటుందని మంత్రులు గొట్టిపాటి రవికుమార్, డాక్టర్ డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి భరోసానిచ్చారు. సోమవారం నాడు సుమారు మూడు గంటల పాటు వరద ప్రభావిత ప్రాంతాలు జక్కంపూడి కాలనీ, చిట్టినగర్, సితారా సెంటర్ ప్రాంతాల్లో విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి విస్తృతంగా పర్యటించారు. మంత్రులు ఇరువురు కలిసి బాధితుల ఇళ్ల వద్దకు వెళ్లి వారి కష్టాలను అడిగి తెలుసుకున్నారు. బాధితులు ప్రధానంగా విద్యుత్, నీటి సరఫరా లాంటి సమస్యలను మంత్రుల దృష్టికి తీసుకుని వచ్చారు. వరద నీరు ఎక్కువగా ఉన్నందును ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా విద్యుత్ సరఫరా నిలిపి వేసినట్లు మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తెలిపారు. జక్కంపూడి కాలనీ లోని ప్రతీ బ్లాక్‌కు విద్యుత్‌ను పునరుద్ధరించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. సోమవారం రాత్రికి పూర్తి స్థాయిలో విద్యుత్‌ను పునరుద్ధరించనున్నట్లు మంత్రులకు అధికారులు వివరించారు. ముంపు బాధితులకు భోజనం, తాగునీరు, పాలు సక్రమంగా అందుతున్నదీ.. లేనిదీ మంత్రులు అడిగి వివరాలు తెలుసుకున్నారు. బాధితులకు అండగా ఉంటామని ధైర్యం చెప్పారు. గతంలో ఎన్నడూ విజయవాడ ఈ స్థాయిలో ముంపునకు గురికావడం చూడలేదని అన్నారు. ముంపు బారిన పడిన ప్రతి ఒక్కరికీ రాష్ట్ర ప్రభుత్వం పరిహారం అందించి ఆదుకుంటుందని మంత్రులు పేర్కొన్నారు. మరో వైపు మంత్రి గొట్టిపాటి రవి కుమార్ స్థానికంగా విద్యుత్ అధికారులు చేపడుతున్న పునరుద్ధరణ పనులను పరిశీలించారు. జక్కంపూడి కాలనీలోని సబ్ స్టేషన్ దగ్గరకు వెళ్లి మంత్రి గొట్టిపాటి విద్యుత్ పునరుద్ధరణకు తీసుకుంటున్న చర్యలను అడిగి తెలుసుకున్నారు. కాలనీలో ఉన్న మొత్తం వెయ్యి సర్వీసులకు పూర్తి స్థాయిలో విద్యుత్ పునరుద్ధరణ జరుగుతుందని హామీ ఇచ్చారు. ఇప్పటికే కాలనీలో కొన్ని బ్లాక్‌లకు విద్యుత్‌ను అందించినట్లు బాధితులు తెలిపారు. యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి తెలిపారు.

## దక్షిణాది రాష్ట్రాల్లో పర్యాటక అభివృద్ధిపై కేంద్రం దృష్టి

- మంత్రి కందుల దుర్గేష్ వెల్లడి
- బెంగళూరులో దక్షిణాది ప్రాంతీయ సదస్సుకు హాజరు





బెంగళూరు: దక్షిణాది రాష్ట్రాల్లో పర్యాటక రంగం అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పన, సాంస్కృతిక వారసత్వాన్ని ప్రోత్సహించడం వంటి కీలక ప్రాజెక్టులపై కేంద్ర ప్రభుత్వం ప్రత్యేకంగా దృష్టి సారించిందని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. ఈ విషయమై సోమవారం బెంగళూరులో దక్షిణాది రాష్ట్రాల ప్రాంతీయ సదస్సును కేంద్ర ప్రభుత్వం నిర్వహించిందన్నారు. పెట్రోలియం, సహజవాయువు, పర్యాటక శాఖల సహాయ మంత్రి సురేష్ గోపి సమక్షంలో కేంద్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి గజేంద్ర షెకావత్ ఈ సదస్సును ప్రారంభించారన్నారు. ఈ సదస్సుకు తనతో పాటు దక్షిణ భారత రాష్ట్రాల పర్యాటక మంత్రులు, లెఫ్టినెంట్ గవర్నర్లు పాల్గొన్నారని తెలిపారు. ఈ సమావేశంలో వివిధ పర్యాటక సంబంధిత ప్రాజెక్టులపై దృష్టి ప్రధానంగా చర్చ జరిగిందన్నారు. దక్షిణాది రాష్ట్రాల్లో కేంద్ర ప్రభుత్వ ప్రాయోజిత పథకాల కింద అన్ని కీలక ప్రాజెక్టులపై సమీక్షించారన్నారు. పర్యాటక మౌలిక సదుపాయాల అభివృద్ధి, సాంస్కృతిక వారసత్వాన్ని ప్రోత్సహించడం లక్ష్యంగా ఈ సమీక్ష జరిగిందన్నారు. దక్షిణాది రాష్ట్రాల్లో పర్యాటక సంబంధిత మౌలిక సదుపాయాలను మెరుగుపరచడంపై కేంద్ర ప్రభుత్వం దృష్టి సారించిందన్నారు.

# వరద ముంపు గ్రామాల్లో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పర్యటన



◆అనమనపుడి ప్రజలను సురక్షిత ప్రాంతాల తరలింపునకు ఎమ్మెల్యే చర్యలు

◆నష్టపోయిన ప్రతిఒక్కరికి పరిహారం అందించే బాధ్యత నాది

◆ ప్రజలకు ధైర్యం చెప్పడానికే పర్యటనలు చేస్తున్నా:ఎమ్మెల్యే రాము

నందివాడ (చైతన్యరథం) : నందివాడ మండలంలో వరద ముంపు గ్రామాల్లో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పర్యటనలు కొనసాగుతున్నాయి. ప్రతి ముంపు గ్రామానికి వెళుతూ.... బాధిత ప్రజలకు ఎమ్మెల్యే రాము మనోధైర్యం కల్పిస్తున్నారు. అధికారులు, పార్టీ నేతలతో కలిసి ప్రత్యేక బస్సులో మండలంలోని ముంపు గ్రామాలైన తమిరిశ,అనమనపూడి, శంకరంపాడు, పోలుకొండ గ్రామాల్లో సోమవారం ఉదయం ఎమ్మెల్యే రాము పర్యటన చేపట్టారు. మండలంలోని ముంపు ప్రాంతాల ప్రజలకు చేసే సహాయ కార్యక్రమాలపై బస్సులోనే పార్టీ నేతలకు ఎమ్మెల్యే రాము దిశా నిర్దేశం చేశారు. పర్యటనలో భాగంగా ఎక్కడికక్కడ ప్రజలు రైతులతో.... ఎమ్మెల్యే రాము రోడ్లపైనే సమావేశం అవుతూ.... ప్రజల సంరక్షణకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను వివరించారు.

తమిరిస గ్రామంలోని డ్రైన్లు, పంట కాలువల్లో నీటి ప్రవాహానికి అడ్డుగా ఉన్న సమస్యలను రైతులు ఎమ్మెల్యే రాము దృష్టికి తీసుకువచ్చారు. తక్షణమే స్పందించిన ఎమ్మెల్యే ఇరిగేషన్ మరియు డ్రైనేజీ శాఖల అధికారులకు ఫోన్లు చేసి యుద్ధ ప్రాతిపదికన కాలువల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలంటూ ఆదేశించారు.

అనమనపూడి గ్రామంలోకి వరద ఉధృతి పెరుగుతుండడంతో ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించే ఏర్పాట్లను ఎమ్మెల్యే రాము ఆదేశాల మేరకు అధికారులు చేపట్టారు.

వాహనాలు వెళ్లలేని మారుమూల ప్రాంతాలకు సైతం మోటార్ బైక్ మరియు నీళ్లలో నడుచుకుంటూ వెళ్తున్న ఎమ్మెల్యే రాము..... ప్రజలతో ముఖాముఖిగా మాట్లాడారు. వరద ఉధృతినీ దృష్టిలో ఉంచుకొని కాలువల్లో నీరు దిగువకు ప్రవహించేలా చర్యలు చేపడుతున్నామని రైతులకు తెలియజేశారు.

పర్యటనలో భాగంగా చంద్రయ్య డ్రైన్ లో నీటి ప్రవాహాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే రాము.... ఎగువ నుండి వస్తున్న వరద నీటి వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రధానమైన చంద్రయ్య డ్రైన్ లో నీటి ప్రవాహ వివరాలను ఎప్పటికప్పుడు తన దృష్టికి తీసుకురావాలంటూ అధికారులకు ఆదేశించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ వర్షాల ప్రభావం, ఎగువ నుండి వస్తున్న వరద నీటి వల్ల మరో రెండు రోజులు ముంపు సమస్య కొనసాగుతుందని.... ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రజల బాధలు తెలుసుకొని వారికి ధైర్యం చెప్పడానికే తాను ముంపు గ్రామాల్లో పర్యటిస్తున్నానని ఎమ్మెల్యే రాము అన్నారు. ప్రతి ఒక్కరిని వచ్చి కలవలేకపోయినా.... నష్టపోయిన ప్రతి ఒక్కరికి సహాయం అందించే బాధ్యత నాదని ఆయన పేర్కొన్నారు. ప్రజలందరూ బాగుండాలనేదే నా తాపత్రయమని ఈ సందర్భంగా రాము అన్నారు.



మధ్యాహ్నం నుండి రుద్రపాక, గాజులపాడు గ్రామాల్లో ఎమ్మెల్యే రాము పర్యటించనున్నారు. ఎమ్మెల్యే రాము పర్యటనలో మాజీ మంత్రి పిన్నమనేని వెంకటేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, సీనియర్ టిడిపి నాయకులు పిన్నమనేని బాబ్జి, మండల పార్టీ అధ్యక్షుడు దానెటి సన్యాసిరావు, టిడిపి నేతలు ఉప్పల వెంకటేశ్వరరావు, చాట్రగడ్డ రవి,కొల్లి పెదబాబు, తమ్మారెడ్డి శీను, కరుణాకరరావు, సాయి గంగరాజు, తోట నాగరాజు, కృష్ణయ్య, మురళి, తిరుమలరెడ్డి ఎంపీ, సుబ్రమణ్యం, రెవెన్యూ మరియు పలు ప్రభుత్వ శాఖల యంత్రాంగం, పోలీసులు, పలు గ్రామాల పెద్దలు, టిడిపి శ్రేణులు పాల్గొన్నారు.

## సరిహద్దుల్లో సైనికుల త్యాగాలతోనే నిశ్చింతగా ఉండగలుగుతున్నాం

◆వినుకొండలో జవాన్ల సైకిల్ యాత్ర ప్రారంభించిన ఎమ్మెల్యే జీవీ దంపతులు, మక్కెన

◆టెరిటోరియల్ ఆర్మీ సేవలు 75 ఏళ్లు పూర్తయిన సందర్భంగా జవాన్ల సైకిల్ యాత్ర



వినుకొండ (చైతన్యరథం): సరిహద్దుల్లో లక్షలమంది సైనికుల త్యాగాల ఫలితంగానే ఇక్కడ ప్రజలంతా గుండెలపై చేయి వేసుకుని నిశ్చింతగా ఉండగలుగుతున్నారని తెలుగుదేశం పార్టీ సీనియర్ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు వ్యాఖ్యానించారు. జై జవాన్ అంటూ నినదిస్తూ వారికి అత్యున్నత గౌరవం ఇస్తోన్న దేశం కూడా మనదేనంటూ సైన్యం సేవలను ఘనంగా కొనియాడారు. దేశంలో టెరిటోరియల్ ఆర్మీ సేవలకు 75 వసంతాల సందర్భంగా 30 మంది జవాన్లతో జులై 30న జమ్ముకశ్మీర్ సియాచిన్‌లోని గ్లేసియర్ బేస్ క్యాంపు నుంచి మొదలై అండమాన్ నికోబార్ దీవుల్లోని ఇందిరా పాయింట్ వరకు నిర్వహిస్తున్న సైకిల్ యాత్ర ఆదివారం వినుకొండ పట్టణానికి చేరుకుంది. ఈ క్రమంలో సోమవారం వినుకొండలో జవాన్లు సైకిల్ ర్యాలీ నిర్వహించారు. స్థానిక కారంపూడి రోడ్డులోని ఎన్నెస్పీ కాల్వ వద్ద జవాన్ల సైకిల్ యాత్రను జెండా ఊపి ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు, లీలావతి దంపతులు, మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు ప్రారంభించారు.



## వరద సహాయక చర్యల్లో ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి

◆విజయవాడ 54వ డివిజన్‌లో రేషన్ అందజేత

◆ప్రభుత్వం అన్నివిధాలా అండగా నిలుస్తుందని భరోసా

విజయవాడ (చైతన్యరథం): ఇటీవల వచ్చిన వరదలకు జనజీవనం అస్తవ్యస్తమైన విషయం విధితమే. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి... సోమవారం విజయవాడ నగరంలో పర్యటించి బాధితులకు అండగా నిలుస్తున్నారు. వారి సమస్యలు తెలుసుకుంటూ పరిష్కారం చూపుతూ.. ప్రభుత్వం తరఫున భరోసా అందిస్తున్నారు. విజయవాడ వెస్ట్ నియోజకవర్గంలోని 54 వ డివిజన్ పరిధిలో వించ్ పేట, మహంతి పురం, గాంధీ బొమ్మ ప్రాంతాల్లో పర్యటిస్తున్న ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి ప్రభుత్వం సమకూర్చిన రేషన్‌ను అందిస్తున్నారు. అలాగే స్థానికులకు కూరగాయలు, పండ్లు, మెడిసిన్స్, పాలు అందించారు. ప్రజలకు ఇంకా అందాల్సిన సేవలు, ఇతర వసతులపై ఆరా తీశారు. వరదల వల్ల నష్టపోయిన బాధితులకు సీఎం చంద్రబాబు నాయుడు సారథ్యంలో ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని, ఎవరూ అధైర్య పడొద్దని ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి ధైర్యం చెప్పారు.

## ముంపు గ్రామాల్లో పర్యటించిన వర్మ

పిఠాపురం (చైతన్యరథం): ముంపుకు గురైన గ్రామాల్లో నియోజకవర్గం టీడీపీ ఇన్‌ఛార్జ్ ఎన్.వీ.ఎస్.ఎన్ వర్మ పర్యటించారు. పిఠాపురం మండలం కోలంక, నవఖండ్రవాడ, గోకివాడ, జములపల్లి, మాధాపురం గొల్లప్రోలు మండలం కొడవలి, చిన్న జగ్గంపేట, చెందుర్తి, తాటిపర్తి, ఎ.పి.మల్లవరం, ఎ.కె.మల్లవరం, చేబ్రోలు, యు.కొత్తపల్లి మండలం యండపల్లి, కొండెవరం, కొత్తపల్లి, నాగులాపల్లి, రమణక్కపేట, గొల్లప్రోలు టౌన్ ప్రాంతాలు ముంపుకు గురైయ్యాయి. ఈ సందర్భంగా వర్మ మాట్లాడుతూ... ఏలేరు రిజర్వాయర్ కు భారీగా వరద వస్తుందని, ఏజెన్సీ ప్రాంతాలలో విపరీతమైన వర్షాలు కారణంగా 40వేల క్యూసెక్కులు ఇన్‌ఫ్లో ప్రాజెక్ట్‌లో నీరు భారీగా చేరుతుందన్నారు. ప్రాజెక్ట్ కెపాసిటీ 24 టీఎంసీ అని, ఔట్ ఫ్లో సుమారుగా 20 వేల క్యూసెక్కులు విడుదల చేసారని, ప్రాజెక్ట్ ప్రొటెక్ట్ చేసుకోవాలన్నారు. ఎక్కడిక్కడ వరద నీరు పెద్దాపురం, గోర్రిఖండి వద్ద మళ్ళిస్తున్నారని, వరద ముంపు ప్రభావిత ప్రాంతాల్లో సీహెచ్‌సీలు 24 గంటలు పని చేస్తాయని, కూటమి ప్రభుత్వం అంబులెన్స్ లను సిద్ధం చేసిందని, టాంకర్స్ ద్వారా నీరు సరఫరాకు చర్యలు తీసుకుంటుందని అన్నారు. ఈ వరదలకు ముఖ్య కారకుడు దుర్మార్గుడు జగన్ రెడ్డి అని మండిపడ్డారు.



## వరద బాధితులకు ధర్మవరం కళాజ్యోతి దాతృత్వం

◆సీఎం రిలీఫ్ ఫండ్‌కు

### రూ.1,01,116 డీడీ అందజేత

పుట్టపర్తి (చైతన్యరథం) : విజయవాడ వరద బాధితులకు ఆదుకునేందుకు సీఎం చంద్రబాబునాయుడు ఇచ్చిన పిలుపుకు అనుహ్యమైన స్పందన లభిస్తోంది. పుట్టపర్తి నియోజకవర్గానికి చెందిన ధర్మవరం కళాజ్యోతి సాంస్కృతిక సంస్థ ఏపీ సీఎం రిలీఫ్ ఫండ్ కు రూ.1,01,116 లు డీడీని జిల్లా కలెక్టర్ కు అందజేశారు. స్థానిక కలెక్టర్ లోని మీకోసం సమావేశం మందిరంలో పీజీఆర్‌ఎస్ కార్యక్రమం అనంతరం జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్‌కు ముఖ్యమంత్రి సహాయ నిధికి చెక్కు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాజ్యోతి అధ్యక్షులు కే. నారాయణ, పి. వెంకటనారాయణ, కార్యదర్శి బి. రామకృష్ణ, ఉపాధ్యక్షులు సింగనమల రామకృష్ణ, కార్యవర్గ సభ్యులు జగ్గా వేణుగోపాల్, గోరకాటి పెద్దారెడ్డి, పల్లెం వేణుగోపాల్, డి.రాంప్రసాద్, సుందరేశం, రమేష్, రామన్న, పోలా వెంకటనారాయణ, మధుసూదన్, జి. మోహన్ దాస్ తదితరులు పాల్గొన్నారు.



## ముంపు బాధితులకు అండగా ఉంటాం

◆ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ



విజయవాడ (చైతన్యరథం): పశ్చిమ నియోజకవర్గం 42 డివిజన్ వరద ముంపు ప్రాంతాల్లో సోమవారం శాసన మండలి సభ్యురాలు పంచుమర్తి అనురాధ పర్యటించారు. బుడమేరు వరద ముంపుకు గురైన ఇళ్లలోని బాధితులను పరామర్శించి ధైర్యం చెప్పారు. సచివాలయ సిబ్బంది ఎమ్మార్వో తదితర సిబ్బందితో నష్టపరిహారం లెక్కింపు విధానాన్ని దగ్గరుండి పర్యవేక్షించారు. నష్ట పరిహారం చెల్లించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని, ఇప్పటికే నిత్యావసరాలు అందుబాటులోకి తీసుకొచ్చిన ప్రభుత్వం మరికొద్ది రోజుల్లో పరిహారం బ్యాంకులు ద్వారా అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక మాజీ కార్పొరేటర్ యేదుపాటి రామయ్య , శివాజీ, సీతా చంద్రశేఖర్, కోనపురెడ్డి నాగభూషణం , పచ్చ మల్లికార్జున, భాను సాంబశివరావు కాశీ విశ్వనాథ్ తదితరులు పాల్గొన్నారు.

# టెర్రరిస్టు పాలనను తలపించేలా ఐదేళ్ల వైసీపీ పాలన కొనసాగింది

**◆అనకాపల్లి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బత్తుల తాతయ్య బాబు విమర్శ**

అనకాపల్లి (చైతన్యరథం): ప్రజా నాయకుడు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టుకు ఏడాది పూర్తయింది. చంద్రబాబు అభివృద్ధి, సంక్షేమం, సామాజిక న్యాయం ధ్యేయంగా పాలన చేశారు. నీతి, నిజాయితీ, చట్టబద్ధత, పారదర్శకత చంద్రబాబు ప్రత్యేకత. అందుచేతనే చంద్రబాబును అక్రమ అరెస్టు చేస్తే వర్గాలకు అతీతంగా రాష్ట్ర ప్రజలందరు ఖండించారు.అన్ని రాజకీయ పార్టీలు సంఘీభావం ప్రకటించాయి. దేశవ్యాప్తంగా మద్దతు పలికారు. 70 దేశాల్లో చంద్రబాబుకు సంఘీభావ ప్రదర్శనలు చేశారు. విడుదలైన రోజు రాజమండ్రి నుండి విజయవాడ చేరడానికి రాత్రంతా జనం రోడ్లపై జాగారం చేసి చంద్రబాబుకు స్వాగతం పలకడం వల్ల తెల్లవారేదాకా అంటే 12 గంటలు పట్టింది. అరెస్టు అయిన ఏ రాజకీయ నేతకు ఇలాంటి సంఘీభావం రాలేదంటే అతిశయోక్తి కాదని ఈరోజు పత్రిక విలేకరులతో నిర్వహించిన సమావేశంలో అనకాపల్లి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బత్తుల తాతయ్య బాబు మాట్లాడారు. "చంద్రబాబుకు నేర ఘటనలో భాగస్వామ్యం ఉన్నట్లు ప్రాథమికంగా కనిపించడం లేదు.రికార్డులను పరిశీలిస్తే కేసు నమోదు చేసిన 22 నెలల తరువాత ఆయనను నిందితుడిగా చేర్చినట్లు స్పష్టమవుతున్నది. అంతేకాక ఆయనను అరెస్టు చేయడానికి ముందు మాత్రమే నమోదు చేసినట్లు తేటతెల్లమవుతుందని



హైకోర్టు వ్యాఖ్యానించింది." 4 దశాబ్దాలుగా ప్రజల సంక్షేమం, అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తూ ఎటువంటి మచ్చ లేని శ్రీ నారా చంద్రబాబునాయుడు గారిని జగన్ రెడ్డి తప్పుడు కేసులతో అక్రమంగా అరెస్టు చేసి నేటికి ఏడాది అవుతోంది. ఏ తప్పూ చేయకపోయినా, అవినీతికి పాల్పడినట్లు ఎటువంటి ఆధారం లేకపోయినా జగన్ రెడ్డి అక్రమంగా అరెస్టు చేసి ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశారు. సైకో తీరుకు నిరసనగా ప్రపంచవ్యాప్తంగా తెలుగువారందరూ స్వచ్ఛందంగా రోడ్ల మీదకు వచ్చి నిరసన తెలియజేసేలా చేశారు. అవినీతి, అక్రమాలను ప్రశ్నిస్తే కేసు, నిలదీస్తే అక్రమ అరెస్టుగా అయిదేళ్ల వైసీపీ పాలన సాగింది. యువతకు ఉపాధి కల్పించాలనే లక్ష్యంతో ఏర్పాటు చేసిన స్కిల్ డెవలప్ మెంట్ లో మొదట రూ.3 వేల కోట్ల అవినీతి అని, ఆ తర్వాత రూ.300 కోట్లు అని, ఆ తర్వాత రూ.30 కోట్లు అని చివరికి 3 పైసలు కూడా అవినీతికి పాల్పడినట్లు నిరూపించలేకపోయారు. 53 రోజులపాటు రాజమండ్రి జైలులో మొదట ఎటువంటి వసతులు లేకుండా తీవ్ర వేధింపులకు గురిచేశారు. న్యాయస్థానం ఆదేశంతోనే కనీస వసతులు ఏర్పాటు చేశారు. జగన్ తన లూటీ నుండి ప్రజల దృష్టి మళ్లించడానికి అధికారంలోకి రాగానే చంద్రబాబునాయుడుగారే లక్ష్యంగా రాజధాని భూముల్లో ఇన్ సైడర్ ట్రేడింగ్, ఇన్నర్ రింగ్ రోడ్, స్కిల్ డెవలప్ మెంట్ లో అక్రమాలంటూ తప్పుడు కేసులు నమోదు చేశారు. వారి ఆరోపణలకు కనీస ఆధారాలు చూపలేకపోయారు. వైసీపీ అవినీతి, అరాచకాలకు, అక్రమ అరెస్టులకు నిరసనగా తెలుగు ప్రజలు చరిత్రలో నిలిచిపోయేలా వైసీపీని 11 సీట్లకే పరిమితం చేస్తూ 2024 సార్వత్రిక ఎన్నికల్లో తీర్పు ఇచ్చారు. నీతి, నిజాయితీ, చట్టబద్ధతకు పెద్దపీట వేసే చంద్రబాబు వ్యక్తిత్వానికి మరోసారి సమున్నతంగా తలెత్తుకుని నిలబడేలా తెలుగు ప్రజలు చారిత్రాత్మక తీర్పు ఇచ్చారు.

అభివృద్ధే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే నవ్యాంధ్రప్రదేశ్ పునర్నిర్మాణమే లక్ష్యంగా పనిచేస్తోంది. వృద్ధాప్య పింఛన్ రూ.4 వేలకు పెంచడం, 16347 ఉద్యోగాలతో మెగా డీయస్సీ, స్కిల్ సెన్సస్, ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ రద్దు, అన్న క్యాంటీన్ల పునరుద్ధరణ, శరవేగంగా ప్రజా రాజధాని అమరావతి, పోలవరం నిర్మాణం, ప్రకృతి విపత్తుల సమర్థ నిర్వహణ వంటి వాటిపై దృష్టి పెట్టింది. అయిదేళ్ల జగన్ పాలన, లూటీలు, నేరాలు, కక్షలకు, కార్పణ్యాలతో కాలం వెళ్లబుచ్చితే, కూటమి ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధే ధ్యేయంగా ముందుకు వెళుతోందనీ తాతయ్య బాబు అన్నారు.

# వరదలతో సామాన్యుడి జీవనం అతలాకుతలం

**◆చంద్రబాబు వయస్సు, ఆరోగ్యం ఏది లెక్కచేయకుండా సహాయక కార్యక్రమాలు చేపడుతున్నారు**

**◆రైతన్నలను కూటమి ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకుంటుంది : ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య**



కంచికచర్ల (చైతన్యరథం): ముంపు ప్రాంతాలను అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని అధికారులకు నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ఆదేశించారు. సోమవారం ఉదయం కంచికచర్ల మండలంలోని గని అత్కూరు, కొత్తపేట గ్రామాల్లో సౌమ్య పర్యటించారు. ఈ క్రమంలో మాట్లాడుతూ... ప్రభుత్వ యంత్రాంగం, మంత్రులు, శాసనసభ్యులు.. బాధితులకు భరోసా కల్పించి సహాయక కార్యక్రమాలలో నిమగ్నమయ్యారన్నారు. ఫుడ్, వాటర్ సకాలంలో అందడంపై ఎప్పటికప్పుడు ఆరా తీస్తున్నారన్నారు. మున్నేరు కృష్ణ వరదల కారణంగా నందిగామ నియోజకవర్గంలో యేటిపట్టులో అనేక గ్రామాలు దెబ్బతిన్నాయన్నారు. రైతులు తీవ్రంగా నష్టపోయారని, దాదాపు 16 వేల హెక్టర్ల పంట నష్టం జరిగిందని అధికారులు వివరించినట్లు తెలిపారు. పత్తి, మిర్చి, మినుము, పెసర నువ్వులు ఇలా పెద్ద ఎత్తున పంట నష్టం జరిగిందని రైతన్నలెవ్వరూ అధైర్య పడవద్దని కూటమి ప్రభుత్వం అన్ని విధాల అండగా ఉండి నష్టపరిహారం అందించే విధంగా చర్యలు తీసుకుంటుందని, జిల్లా కలెక్టర్ దృష్టికి కూడా ఈ సమస్యలన్నింటిని తీసుకెళ్తానని వారికి భరోసా ఇచ్చారు. పూర్తిగా దెబ్బతిన్న ఇళ్లను అధికారులు నమోదు చేస్తున్నారని అన్ని విధాల అందరిని ఆదుకునే బాధ్యత కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తీసుకుంటారని వారికి ధైర్యం చెప్పారు. వరదల సమయంలో విపత్కర పరిస్థితులలో నియోజకవర్గంలోని మండలాలలో మరియు పట్టణంలో ఎక్కడికక్కడ పునరావస కేంద్రాలను ఏర్పాటు చేసి వరద బాధితులకు మౌలిక సదుపాయాలను మరియు భోజన ఏర్పాట్లకు ఎక్కడ అంతరాయం కలగకుండా నిరంతరం పర్యవేక్షణలో నిమగ్నమై పనిచేసిన ఎన్డీఏ కూటమి నేతలు అధికారులు ప్రతి ఒక్కరికి పేరుపేరునా అభినందనలను తంగిరాల సౌమ్య తెలియజేశారు.



# వరద బాధితులకు అండగా ఎమ్మెల్యే దగ్గుపాటి

**◆అనంత నుంచి భారీగా కాయగూరలు విజయవాడకు తరలింపు**

అనంతపురం (చైతన్యరథం): వరద బాధితులకు టీడీపీ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అండగా నిలుస్తున్నారు. సోమవారం అనంతపురం నుంచి విజయవాడకు భారీగా కాయగూరలు తరలించారు. 30టన్నుల టమోటా, 30టన్నుల ఇతర కాయగూరలు సేకరించి ప్రత్యేక వాహనాల్లో విజయవాడకు పంపించారు. ఆపదలో ఉన్న వరద బాధితులను ఆదుకునేందుకు తనవంతుగా కూరగాయలు పంపిణీ చేస్తున్నానని, ఇప్పటికే మా బృందం విజయవాడలో పర్యటించి బాధితులకు పాలు, మంచినీరు అందజేయడం జరిగిందని ప్రసాద్ తెలిపారు. విజయవాడ నగరాన్ని చుట్టుముట్టిన వరదతో ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, బాధితులను ఆదుకునేందుకు ప్రభుత్వం, అధికారులు అహర్నిశలు కృషి చేస్తున్నారని అన్నారు. తన వంత సాయంగా మంగళవారం ముఖ్యమంత్రి సహాయ నిధికి విరాళం అందించనున్నానని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. అడిగిన వెంటనే కాయగూరలు అందించిన అనంతపురం వ్యాపారులకు ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ముంపు పంచాయతీకి రూ.లక్ష పంపిణీ

డిప్యూటీ సీఎం కొణిదల పవన్ కళ్యాణ్ తన సొంత నిధుల నుంచి రూ.4 కోట్లు, 400 ముంపు పంచాయతీలకు లక్ష రూపాయలు చొప్పున చెక్కులను మంజూరు చేశారు. ఈ చెక్కులను మచిలీపట్నం పార్లమెంట్ సభ్యుల వల్లభనేని బాలశౌరి, పెనమలూరు నియోజకవర్గం శాసనసభ్యులు బోడే ప్రసాద్, పామర్రు నియోజకవర్గ శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా చేతులు మీదగా పంచాయితీ సర్పంచులకు లక్ష రూపాయలు చొప్పున చెక్కులను అందించారు. ఈ కార్యక్రమంలో పామర్రు నియోజకవర్గ జనసేనపార్టీ ఇన్‌ఛార్జ్ తాడిశెట్టి నరేష్ వారితో పాటు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఏలేరు పరివాహక ప్రాంత ప్రజలందరూ

# అప్రమత్తంగా ఉండాలి:ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

**◆అధికారులతో పాటు ఇర్రిపాక ఏలేరు నది తీరాన వాటర్ అవుట్ ఫ్లో ప్రతిక్షణం పరిశీలన**

జగ్గంపేట (చైతన్యరథం): అధిక వర్షాలతో ఏలేరు నది నిండు కుండ మారడంతో ఏలేరు నదిలో నీటిని విడుదల చేయడం జరిగింది. 8వ తేదీ ఆదివారం అర్థ రాత్రి వరకు ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అధికారులతో కలిసి ఎప్పటికప్పుడు నీటి ఉధృతిని పర్యవేక్షించారు ఇర్రిపాక గ్రామంలోకి నీరు రాకుండా జెసిబి లతో గట్లు వేయించారు.. తొమ్మిదో తేదీ ఉదయం జగ్గంపేట ఎమ్మార్వో, ఎంపీడీవో, సర్కిల్ ఇన్స్పెక్టర్, సబ్ ఇన్స్పెక్టర్ తో కలిసి అక్కడే ఉండి ఎప్పటికప్పుడు దిగువ ప్రాంతాల పరిస్థితి సమీక్షిస్తున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ నిన్నటి నుండి కిందకు ఏలేరు నది నుండి నీటిని వదలడం జరుగుతుందని 1500 క్యూసెక్కులతో ప్రారంభమైన అవుట్ ఫ్లో 20000 క్యూసెక్కులకు చేరుకునే అవకాశం ఉందని రిజర్వాయర్ ప్రమాదంలో పడే అవకాశం ఉన్నదని ఈరోజు మధ్యాహ్నం కి 20వేల క్యూసెక్కుల అవుట్ ఫ్లో నీటిని అధికంగా విడుదల చేయడం జరుగుతుందని దీనివల్ల ఏలేరు పరివాహక ప్రాంతాల్లో ఉన్న సోమవారం, కృష్ణవరం, ఎస్ తిమ్మాపురం, శృంగారాయుని పాలెం, రాజుపాలెం, రామకృష్ణాపురం, వీరవరం తదితర గ్రామాల ప్రజలు దిగు ప్రాంతంలో ఉన్న వారందరూ ఖాళీ చేసి సురక్షిత ప్రాంతాలకు చేరుకోవాలనిఏలేరు రిజర్వాయర్ సామర్థ్యాన్ని మించి ప్రవాహం వస్తుంది. కాబట్టి ముందు జాగ్రత్తగా చర్యలు చేపట్టాం పునరావాస కేంద్రాలను కూడా రెడీ చేస్తున్నామని హైస్కూల్ అని సిద్ధం చేశామ శబ్దం చేసామని అన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జాగ్రత్తలు తీసుకొని ముందుగానే ముంపు ప్రాంతంలో ఉన్న వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించే ప్రయత్నంలో ఉండాలని అధికారుల ఆదేశించాం అని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అన్నారు.



# పదవి అంటే హోదా కాదు బాధ్యత

**◆ఇతర నేతలకు స్ఫూర్తిగా నిలుస్తున్న వసంత కృష్ణ ప్రసాద్**

**◆గత పది రోజులుగా విస్తృత స్థాయిలో సేవలను అందిస్తున్న ఎమ్మెల్యే కేపీ**



మైలవరం (చైతన్యరథం): వరద బాధితులకు మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ విస్తృత సేవలు అందిస్తున్నారు. నిరంతరం నియోజకవర్గంలోనే క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ నిరాశ్రయులను పరామర్శిస్తున్నారు. వారికి అందుతున్న సేవలను స్వయంగా పర్యవేక్షిస్తున్నారు. గత పది రోజులుగా మైలవరం నియోజకవర్గంలో పరామర్శలు, ఓదార్పులు, విపరీతంగా ఫోన్ కాల్స్, ఆహారం పంపిణీ, బీడీసీ గండ్లు పూడ్చివేత, చెరువుల గండ్లు పూడ్చివేత, రహదారుల మరమ్మత్తులు, పంట నష్టం వివరాలు, పారిశుద్ధ్య పనుల పర్యవేక్షణలో బిజీ బిజీగా ఉన్నారు. విజయవాడ జక్కంపూడి కాలనీ వాసులతో పాటు, నియోజకవర్గ వ్యాప్తంగా వరద బాధితులకు ఆహారం, తాగునీరు, పాలప్యాకెట్లు కొరత లేకుండా చర్యలు చేపట్టారు. జె.ఎన్.ఎన్.యు.ఆర్.ఎం కాలనీలో హెలికాప్టర్లు, డ్రోన్ల ద్వారా ఫుడ్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. మైలవరం నియోజకవర్గ వ్యాప్తంగా ఎన్డీయే శ్రేణులను అప్రమత్తం చేసి, బాధిత ప్రజలకు సమర్ధవంతంగా సేవలు అందించేందుకు కృషిచేశారు. వరద బాధితులు ఆకలితో అలమటించకుండా సర్వశక్తులు ఒడ్డించారు. ఓ వైపు వర్షం పడుతున్నా ఆయన పర్యటన నిరాటంకంగా కొనసాగుతోంది. మరో వైపు బుడమేరు కరకట్టల గండ్లు పూడ్చివేతతో పాటు, మైలవరం నియోజకవర్గ వ్యాప్తంగా ఎన్నో చెరువులు కట్టలకు గండ్లు పూడ్చివేత పనులకు యుద్ధప్రాతిపదికన మరమ్మతులు చేపట్టాలని నాయకులకు దిశానిర్దేశం చేసి, విజయవంతంగా పనులు పూర్తి చేయిస్తున్నారు. కోతకు గురైన రహదారులకు మరమ్మతులు చేయిస్తున్నారు. పారిశుద్ధ్య చర్యలపై ప్రత్యేక దృష్టి సారించారు. వరదల వల్ల ధ్వంసమైన ఇళ్ళు, పంటనష్టం వివరాలు సేకరించి ప్రభుత్వానికి నివేదించారు. ఎప్పటికప్పుడు అధికారులు, నాయకులతో మాట్లాడి వరద బాధితులకు విస్తృత స్థాయిలో సేవలు అందించడానికి శక్తివంచన లేకుండా కృషి చేశారు. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు తెగిపోయే అవకాశం ఉన్న చెరువులకు అలుగుల వద్ద ముందస్తుగా వెడల్పు చేస్తూ వరద ముంపు ప్రభావాన్ని తగ్గించారు. కాలు జారిపోతున్నా ఆయన అడుగులు వేస్తూనే వున్నారు. కొండపల్లి ఆకువాని చెరువుకు పడిన గండిని దగ్గరుండి పూడ్చివేయించారు. వర్షాలు ప్రారంభమైన ఆగస్టు 31వ తేదీ నుంచే ఎమ్మెల్యే కృష్ణప్రసాదు తన సేవలను కొనసాగిస్తున్నారు. నడుం లోతు నీటిలో పర్యటించారు. ఐదు పదుల వయసులో ఆయన మైలవరం నియోజకవర్గ ప్రజల సంక్షేమం కోసం పడుతున్న కష్టాలు వర్ణనాతీతం. పది రోజులుగా ఎమ్మెల్యే కృష్ణప్రసాదు గారు వరదనీటిలో ప్రజల బాధల్లో భాగస్వాములయ్యారు. పదవి అంటే హోదా కాదు బాధ్యత అని ఆయన నిరూపించారు. ఇతర నేతలకు ఎమ్మెల్యే వసంత స్ఫూర్తిగా నిలుస్తున్నారు. తాజాగా నేడు విజయవాడ రూరల్ మండలంలోని గొల్లపూడిలో వరద బాధితులకు దుస్తులను పంపిణీ చేశారు. ఎన్డీయే మహాకూటమి నాయకులు పాల్గొన్నారు.



## వరద ప్రభావిత ప్రాంతాల్లో సహాయక చర్యల్లో పాల్గొన్న ఎమ్మెల్యే గళ్ళా మాధవి

విజయవాడ (చైతన్యరథం): వరద చర్యల్లో భాగంగా మైలవరం నియోజకవర్గం గొల్లపూడి, జక్కంపూడి కాలనీలో ఎమ్మెల్యే గళ్ళా మాధవి స్వయంగా పాల్గొన్నారు. మంత్రులు డోలాబాల వీరాంజనేయ స్వామీ, గొట్టిపాటి రవి, ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్, ఇంటూరి నాగేశ్వరావు తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వరద బాధితులకు భరోసానిస్తూ, ప్రభుత్వం నుండి సహాయ సహకారాలు లభిస్తున్నాయా అని బాధితులను ప్రశ్నించగా వరద బాధితులు ప్రభుత్వం తీసుకున్న చర్యలపై సంతృప్తి వ్యక్తం చేసారు. ప్రభుత్వం పగలు రేయి లేకుండా వరద సహాయక చర్యల్లో పాల్గొంటున్నదని, బాధితులకు అండగా ప్రభుత్వం నిలబడుతున్నదని గళ్ళా మాధవి తెలిపారు. గత ప్రభుత్వ పాపం వలనే బుడమేరు వరద విజయవాడ పరిసర ప్రాంతాలపై పడిందని, కనీసం పూడ్చే ప్రయత్నం చేయకపోవటం వలనే విజయవాడ ముంపునకు గురి అయిందని ఎమ్మెల్యే గళ్ళా మాధవి మండిపడ్డారు. ప్రభుత్వ తీసుకుంటున్న చర్యలతో ప్రజలు సాధారణ జీవితానికి వచ్చేస్తారని గళ్ళా మాధవి ఆశాభావం వ్యక్తం చేశారు.



**ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ అర్చక, పురోహిత సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు వెలగలేటి సతీష్ కుమార్ శర్మ, విశాఖ జిల్లా కమిటీ సభ్యులు సహకారంతో నిత్యవసర సరుకుల పంపిణీ కార్యక్రమం బ్రాహ్మణ సాధికార సమితి కన్వీనర్ కే. బుచ్చిరాం ప్రసాద్ పర్యవేక్షణలో తమ వంతుగా 250 కుటుంబాలకు సాయం చేశారు.**

## ఇండియన్ ఆర్మీ ర్యాలీని ప్రారంభించిన గొట్టిపాటి లక్ష్మి

దర్శి (చైతన్యరథం): టెరిటోరియల్ ఆర్మీ 75 వసంతాలు పూర్తి చేసుకున్న నేపథ్యంలో సైనిక సిబ్బంది దేశవ్యాప్త సైకిల్ ర్యాలీ చేపట్టారు. కాశ్మీర్ లోని సియాచిన్ బేస్ నుంచి మొదలైన ఆర్మీ సైకిల్ యాత్ర సోమవారం దర్శి కి చేరుకుంది. సోమవారం ఉదయం దర్శి పట్టణం, శివరజనగర్‌లో మొదలైన ఆర్మీ ర్యాలీని దర్శి నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ గొట్టిపాటి లక్ష్మి ప్రారంభించారు. ఆర్మీ యాత్రకు చిహ్నంగా దర్శిలో గొట్టిపాటి లక్ష్మి చేతుల మీదుగా సైనికులతో కలిసి మొక్కలు నాటి దేశభక్తికి చిహ్నంగా వీరు చేస్తున్న యాత్ర యువతకు ఆదర్శప్రాయమని కొనియాడారు. అటవీశాఖ అధికారులు సిబ్బంది పాఠశాల విద్యార్థిని విద్యార్థులు ఆర్మీ ర్యాలీకి సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు నారపుశెట్టి పాపారావు, దర్శి నగర పంచాయతీ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, మహిళలు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



# సాధారణ పరిస్థితులు వచ్చే వరకు విశ్రమించేది లేదు

**◆వరద బాధితులకు అందుతున్న సాయాన్ని చంద్రబాబుకు వివరించిన ప్రత్తిపాటి**



విజయవాడ (చైతన్యరథం): ముంపు బారిన పడిన విజయవాడ నగరంలో తిరిగి సాధారణ పరిస్థితులు నెలకొనే వరకు ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ విభాగాల అధికారులెవరూ విశ్రమించరాదని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారని తెలిపారు మాజీమంత్రి, తెలుగుదేశం పార్టీ చిలకలూరిపేట ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు. సహాయచర్యలను యజ్ఞంలా భావించి, ప్రతిబాధితుడికి సాధ్యమైనంత సాయం అందించాలని ఆయన సూచించారన్నారు. విజయవాడ 45వ డివిజన్‌లోని కబేళా సెంటర్‌లో సీఎం చంద్రబాబు పర్యటించారు. పరిస్థితిని పర్యవేక్షించేందుకు వచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబుకు వారం రోజులుగా అక్కడే సహాయ చర్యలు పర్యవేక్షిస్తున్న ప్రత్తిపాటి బాధితులకు అందుతున్న సాయాన్ని వివరించారు. ఈ సందర్భంగా కబేళా సెంటర్‌లో నిత్యావసరాల పంపిణీని సీఎం చంద్రబాబు పరిశీలించారు. వస్తువులన్నీ సరిగా అందుతున్నాయా లేదా అని ఆరా తీశారు. వరద బాధితులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. ఎలాంటి లోటుపాట్లు లేకుండా సమన్వయం చేసుకోవాలని ఎమ్మెల్యే ప్రత్తిపాటికి సూచించారు. వరద బాధితులకు అవసరమైన వాటి గురించి ఎప్పటికప్పుడు తనకు సమాచారం ఇస్తూ సత్వరమే పరిష్కరిస్తున్నారని ప్రత్తిపాటిని అభినందించారు. ప్రజల కష్టాలు తీర్చేందుకు సర్వశక్తులు ఒడ్డుతున్నామని చంద్రబాబు చెప్పారు. మంత్రులు, అధికారులు కూడా బురదలోనే పనిచేస్తున్నారని ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. బుడమేరు గట్లను వైసీపీ ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. అనంతరం 45వ డివిజన్ పరిధిలో పారిశుద్ధ్య పనులను ప్రత్తిపాటి పర్యవేక్షించారు. కాల్వల్లో మురుగు, రోడ్లపై చెత్తను తొలగించాలని కార్పొరేషన్ అధికారులను ఆదేశించారు.

# వరద పీడిత పంచాయతీలకు పవన్‌కళ్యాణ్ రూ.4 కోట్ల విరాళం

**◆రూ.1 లక్ష చొప్పున ఒక్కో పంచాయతీకి పంపిణీ**

పొన్నూరు (చైతన్యరథం): వరదల కారణంగా దెబ్బతిన్న 400 వరద పీడిత పంచాయితీలకు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రూ.4 కోట్ల విరాళాన్ని ఇచ్చారు. పంచాయతీకి రూ.1,00,000 చొప్పున చెక్కులను ఆయా నియోజకవర్గాల్లోని పంచాయతీలకు నేతలు పంపిణీ చేశారు. అందులో భాగంగా నియోజకవర్గంలోని పెదకాకాని మండలానికి చెందిన 11 గ్రామాలకు ఒక్కొక్క గ్రామానికి రూ.1,00,000 చొప్పున పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మంగళగిరి నియోజకవర్గం జనసేన సమన్వయకర్త చిల్లపల్లి శ్రీనివాసరావు, పొన్నూరు నియోజకవర్గ శాసనసభ్యులు ధూళిపాళ్ళ నరేంద్రకుమార్, జిల్లా టీడీపీ అధ్యక్షుడు తాడికొండ శాసనసభ్యులు తెనాలి శ్రావణ్ కుమార్, ఎన్డీయే కూటమి నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# అందువల్లే ఎన్నికల్లో జగన్‌ను ప్రజలు ఛీకొట్టారు

- విజనరీ లీడర్ చంద్రబాబు అయితే... ప్రిజనరీ లీడర్ జగన్
- చంద్రబాబును అరెస్టు చేస్తే దేశంలోని అన్ని పార్టీలు ఖండించాయి
- 70 దేశాల్లో తెలుగు ప్రజలు రోడ్లపైకి వచ్చి నిరసన తెలిపారు
- మాజీ జెడ్పీ చైర్మన్ నూకసాని బాలాజీ

ఒంగోలు (చైతన్యరథం): నాలుగు దశాబ్దాలుగా ప్రజల సంక్షేమం, అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుపై గత ఏడాది సెప్టెంబర్ 9వ తేదీన వైసీపీ ప్రభుత్వం తప్పుడు కేసు బనాయించి 53 రోజుల పాటు జైలులో పెట్టిందని, అందువల్లే జగన్‌ను ప్రజలు ఛీకొట్టి ఎన్నికల్లో చిత్తుచిత్తుగా ఓడించి ఇంటికి పంపించారని జిల్లా టీడీపీ అధ్యక్షులు, మాజీ జెడ్పీ చైర్మన్ నూకసాని బాలాజీ అన్నారు. సోమవారం ఒంగోలులోని జిల్లా టీడీపీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. యువతకు ఉపాధి, ఉద్యోగావకాశాలు కల్పించాలనే లక్ష్యంతో చంద్రబాబునాయుడు స్కిల్ డెవలప్‌మెంట్‌ను ఏర్పాటుచేసి ఎంతో మందికి శిక్షణ ఇప్పించారని, దీనివల్ల రెండు లక్షల మంది యువత వివిధ ఉద్యోగాల్లో స్థిరపడ్డారని తెలిపారు. చంద్రబాబు ఏ తప్పు చేయకపోయినా కేసుపెట్టి అక్రమంగా అరెస్టు చేసి జగన్ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశారని మండిపడ్డారు. చంద్రబాబు అరెస్టును నిరసిస్తూ రాష్ట్ర ప్రజలందరూ రోడ్లపైకి వచ్చారని తెలిపారు. 70 దేశాలలో నివసిస్తున్న తెలుగు ప్రజలు నిరసనలు తెలిపారని గుర్తుచేశారు. జగన్‌రెడ్డి అవినీతి, అక్రమాలను ప్రశ్నించినందుకే చంద్రబాబును, టీడీపీని భయభ్రాంతులకు గురిచేయడానికి ప్రయత్నించాడని, అయినా సరే ఎవరూ భయపడకుండా పోరాటం చేశారన్నారు. చంద్రబాబును జైలులో పెట్టడాన్ని వ్యతిరేకిస్తూ 53 రోజుల పాటు ప్రజలు రిలే నిరాహార దీక్షలు, ధర్నాలు, వివిధ రకాల ఆందోళన చేశారని తెలిపారు. చంద్రబాబు అరెస్టును దేశంలోని అన్ని రాజకీయ పార్టీలు ఖండిరచాయన్నారు. స్కిల్ కేసులో మొదట రూ.3వేల కోట్ల అవినీతి జరిగిందని చెప్పారని, ఆ తరువాత రూ.300 కోట్లు అన్నారని, మళ్లీ కొద్దిరోజుల తరువాత రూ.30 కోట్లు అన్నారని, చివరకు 3 పైసల అవినీతి జరిగినట్లు కూడా నిరూపించలేకపోయారన్నారు. చంద్రబాబు జైలులో ఉన్నప్పుడు సైకో జగన్‌రెడ్డి కనీస వసతులు కూడా కల్పించలేదని, హైకోర్టు ఆదేశాలతో సౌకర్యాలు కల్పించారన్నారు. నీతి, నిజాయితీకి నిలువెత్తు నిదర్శనమైన చంద్రబాబుకు ప్రజలు ఎన్నికల్లో చారిత్రాత్మకమైన తీర్పు ఇచ్చారని, తలెత్తుకుని సగౌరవంగా నిలబడేలా చేశారన్నారు. కుట్రలు, కుతంత్రాలకు పాల్పడిన జగన్‌రెడ్డికి ప్రతిపక్ష హోదా కూడా లేకుండా చేశారని తెలిపారు. జగన్ తన అవినీతిని కప్పి పుచ్చుకోవడానికే గత ఐదేళ్లలో చంద్రబాబుపై 12 తప్పుడు కేసులు పెట్టారని, డీజీ కొల్లి రఘురామిరెడ్డిని సిట్ అధిపతిగా నియమించి ఫైబర్‌నెట్, స్కిల్, ఓఆర్‌ఆర్ కేసుల్లో టీడీపీ నేతలను వేధించారని విమర్శించారు. ఐపీఎస్ అధికారులు రాజ్యాంగం ప్రకారం పనిచేయకుండా జేపీఎస్ అధికారులుగా పనిచేశారని ఆరోపించారు. చంద్రబాబు 53 రోజుల తరువాత బెయిల్‌పై జైలు నుంచి విడుదలైనప్పుడు రాజమండ్రి నుంచి విజయవాడ రావడానికి 12 గంటల సమయం పట్టిందని, ప్రజలు ఎక్కడికక్కడ రోడ్లపైకి వచ్చి ఆయనకు స్వాగతం పలికారని తెలిపారు. దేశంలో అరెస్ట్ అయిన ఏ రాజకీయ నేతకూ ప్రజల నుంచి ఇంత పెద్దఎత్తున మద్దతు లభించిన సందర్భాలు లేవన్నారు. చంద్రబాబునాయుడుపై అవినీతి మచ్చ వేయడానికి జగన్ చేసిన అరాచకాలు అన్నీఇన్నీ కావని, 70 ఏళ్ల వయస్సులోనూ ప్రజల కోసం చంద్రబాబు అలుపెరగని పోరాటం చేశారని పేర్కొన్నారు.



# చంద్రబాబును అరెస్టు చేసిన రోజే జగన్ పతనానికి నాంది మొదలైంది

- టీడీపీ పార్లమెంట్ అధ్యక్షుడు కొనకళ్ళ నారాయణరావు

మచిలీపట్నం (చైతన్యరథం) : చంద్రబాబునాయుడుని అరెస్టు చేయడం ఎంత మూర?పు చర్యో 2024 సార్వత్రిక ఎన్నికలలో జగన్ బాగా తెలిసొచ్చిందని టీడీపీ పార్లమెంట్ అధ్యక్షుడు కొనకళ్ళ నారాయణరావు వ్యాఖ్యానించారు. రాజకీయంగా ఎదుర్కోలేక తప్పుడు కేసులు పెట్టి అరెస్ట్ చేసిన రోజే జగన్ పతనానికి నాంది మొదలైందన్నారు. నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టుపై దేశంలోని అన్ని రాజకీయ పార్టీలు సంఘీభావం ప్రకటించాయని, దేశవ్యాప్తంగా మద్దతు పలికారని, ప్రత్యేకించి 70 దేశాల్లో చంద్రబాబు అరెస్టుకు సంఘీభావ ప్రదర్శనలు చేశారని గుర్తుచేశారు. ముఖ్యంగా ఆ సమయంలో చంద్రబాబునాయుడుకు నేర ఘటనలో భాగస్వామ్యం ఉన్నట్లు ప్రాథమికంగా కనిపించడం లేదు. రికార్డులను పరిశీలిస్తే కేసు నమోదు చేసిన 22 నెలల తరువాత ఆయన్ను నిందితుడిగా చేర్చినట్లు స్పష్టమౌతుంది. అంతేకాక ఆయనను అరెస్టు చేయడానికి ముందు మాత్రమే నమోదు చేసినట్లు తేటతెల్లమవుతుందని ఏపి హైకోర్టు వ్యాఖ్యానించిందని గుర్తు చేశారు. 4 దశాబ్దాలుగా ప్రజల సంక్షేమం, అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తూ ఎటువంటి మచ్చలేని నారా చంద్రబాబునాయుడుని జగన్‌రెడ్డి తప్పుడు కేసులతో అక్రమంగా అరెస్టు చేసి నేటికి ఏడాది అవుతోంది. ఏ తప్పూ చేయకపోయినా, అవినీతికి పాల్పడినట్లు ఎటువంటి ఆధారం లేకపోయినా జగన్‌రెడ్డి అక్రమంగా అరెస్టు చేసి ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశారు. యువతకు ఉపాధి కల్పించాలనే లక్ష్యంతో ఏర్పాటు చేసిన స్కిల్ డెవలప్ మెంట్‌లో మొదట రూ.3 వేల కోట్ల అవినీతి అని, ఆ తర్వాత రూ.300 కోట్లు అని, ఆ తర్వాత రూ.30 కోట్లు అని చివరికి 3 పైసలు కూడా అవినీతికి పాల్పడినట్లు నిరూపించలేకపోయారు. 53 రోజులపాటు రాజమండ్రి జైలులో మొదట ఎటువంటి వసతులు లేకుండా తీవ్ర వేధింపులకు గురిచేశారు. వైసీపీ అవినీతి, అరాచకాలకు, అక్రమ అరెస్టులకు నిరసనగా తెలుగు ప్రజలు చరిత్రలో నిలిచిపోయేలా జగన్‌రెడ్డి వైసీపీని 11 సీట్లకే పరిమితం చేస్తూ 2024 సార్వత్రిక ఎన్నికల్లో తీర్పు ఇచ్చారు. నాడు చంద్ర బాబు నాయుడుని కలవడానికి పవన్ కళ్యాణ్ ప్రయత్నించినపుడు వారిని అడ్డుకోవడం జగన్ కుటిల రాజకీయానికి నిదర్శనమన్నారు. రాష్ట్రంలో విపత్తులు వచ్చినప్పుడు అధికార యంత్రాంగాన్ని ఎలా వినియోగించుకోవాలో చంద్రబాబును చూస్తే అర్థమవుతుందని అన్నారు. టీడీపీ అధినేత ప్రజల సంక్షేమం కోసం పాటుపడుతుంటే సైకో జగన్ రెడ్డి ఆయన పై బురద చల్లుతున్నారని నారాయణరావు అన్నారు.




# వరద బాధితులను ప్రభుత్వం ఆదుకుంటుంది

- విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే బొండాతో కలిసి నిత్యావసరాలు పంపిణీ

విజయవాడ (చైతన్యరథం): వరద బాధితులను ఆర్థికంగా ఆదుకునేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆర్థిక సాయం ప్రకటిస్తారని ఎంపి కేశినేని శివనాథ్ తెలిపారు. సెంట్రల్ నియోజకవర్గం 64వ డివిజన్ పాయకాపురంలోని శాంతినగర్‌లో యూనియన్ బ్యాంక్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నిత్యావసర సరుకల కిట్ల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు తో కలిసి ఎంపి కేశినేని శివనాథ్ పాల్గొన్నారు. వరద బాధితులకి ఎమ్మెల్యే బొండా తో కలిసి నిత్యావసర సరుకల కిట్లు పంపిణీ చేశారు. అనంతరం ఎంపి కేశినేని శివనాథ్ మీడియాతో మాట్లాడుతూ... గత ఎనిమిది రోజులుగా ఎమ్మెల్యే బొండా ఆధ్వర్యంలో సెంట్రల్ నియోజకవర్గంలో వరద బాధితులను ఆదుకునేందుకు అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నాదన్నారు. అలాగే వరద కారణంగా ప్రతి ఇంట్లో పాడైన టివిలు, ఫ్రిడ్జ్ లు, వాషింగ్ మెషీన్స్ రిపేర్ చేయించేందుకు కావాల్సిన ఏర్పాట్లు ప్రభుత్వ సహకారంతో ఎమ్మెల్యే బొండా ఆధ్వర్యంలో జరుగుతున్నాయన్నారు. వరద బాధితులకి మరింత సాయం అందించేందుకు రేపటి నుంచి దుప్పట్లు, దుస్తులు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నగరంతో పాటు, నగర ప్రజల్ని కూడా సాధారణ స్థితికి తీసుకువచ్చేందుకు కావాల్సిన చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. అన్ని విధాలుగా రాష్ట్ర ప్రభుత్వం ఆదుకుంటుందని భరోసా ఇచ్చారు. అలాగే బాధితుల్ని ఆదుకునేందుకు స్వచ్ఛంద సంస్థలు, ప్రముఖ కంపెనీలు ముందుకి రావాలని పిలుపునిచ్చారు. శాంతినగర్ లో నిత్యావసర సరుకుల కిట్ల పంపిణీ కార్యక్రమం ఏర్పాటు చేసిన యూనియన్ బ్యాంక్ అధికారులను అభినందించారు.

అనంతరం ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ... ఎన్డీయే కూటమి నాయకులు, కార్యకర్తలు వదర బాధితులకి ముమ్మరంగా సహాయ చర్యలు అందిస్తున్నారన్నారు. బాధితులందరికీ సాయం అందుతుందని..ఎవరు కంగారుపడొద్దన్నారు. ప్రతి ఇంటికి బియ్యం, నిత్యావసర సరుకుల పంపిణీ చేసే విధంగా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ బ్యాంక్ జోనల్ మేనేజర్ సి.వి.ఎస్. భాస్కరరావు, డిప్యూటీ జనరల్ మేనేజర్ శారదమూర్తి, విజయవాడ రీజనల్ హెడ్ మువ్వల శ్రీధర్, టీడీపీ నాయకులు దాసరి దుర్గారావు, దాసరి కనకరావు, ఆకుల సూర్యప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.



# అభివృద్ధి పనుల్లో ఎక్కడా తేడా రాకూడదు

- గ్రామాల్లో ప్రతి ఒక్కరికీ రేషన్ అందాలి
- రైతులు సాగు చేసిన ప్రతి ఎకరానికి ఈ-క్రాప్ కావాలి
- పార్టీ నాయకులకు ఎమ్మెల్యే పరిటాల సునీత దిశా నిర్దేశ్యం

రాప్తాడు (చైతన్యరథం): నియోజకవర్గం పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనుల్లో ఎక్కడ తేడా ఉన్నా.. ఉపేక్షించేది లేదని ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. అనంతపురంలోని తన క్యాంప్ కార్యాలయంలో ఆమె ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి పనులు, రేషన్ పంపిణీ, పంటల సాగు తదితర అంశాల గురించి ఆరా తీశారు. గ్రామాల్లో నిర్మించబోయే సీసీ రోడ్లు, ఇతర పనుల విషయాలపై ఆరా తీశారు. ఎక్కడైనా సరే లోటు పాట్లు ఉంటే వెంటనే తన దృష్టికి తీసుకుని రావాలని సూచించారు. వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి అక్కడ సమస్యల్ని పరిష్కరిస్తామన్నారు. ప్రస్తుతం పొలం పిలుస్తోంది ప్రారంభమవుతున్న నేపథ్యంలో.. రైతులు ఎలాంటి పంటలు సాగు చేస్తున్నారు.. ఈ క్రాప్ నమోదు వంటి అంశాల మీద దృష్టి సారించాలన్నారు. రైతులకు ప్రభుత్వం అందించే ప్రోత్సాహకాల గురించి ఎప్పటికప్పుడు తెలియజేయాలన్నారు. మరోవైపు గ్రామాల్లో ప్రతి ఒక్కరికీ రేషన్ సక్రమంగా అందాలన్నారు. లబ్ధిదారుల నుంచి ఎలాంటి ఫిర్యాదులు ఉండకూడదన్నారు. ప్రజలు ఎంతో నమ్మకంతో మన పార్టీని గెలిపించారని.. వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాల్సిన బాధ్యత మన మీదే ఉందని నాయకులతో సునీత అన్నారు.



# సీబీఐకి సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు

### ◆కోల్‌కతా వైద్యురాలి హత్యాచారం కేసు




న్యూఢిల్లీ: కోల్‌కతాలోని ఆర్‌జీ కర్ మెడికల్ కాలేజీ-హాస్పిటల్ ట్రైనీ వైద్యురాలిపై హత్యాచారం కేసులో సోమవారం సీబీఐకి సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. ఈ కేసు దర్యాప్తునకు సంబంధించిన స్టేటస్ రిపోర్టును వచ్చేవారం సమర్పించాలని కోర్టు ఆదేశించింది. నివేదిక సమర్పించేందుకు వారం సమయం ఇస్తున్నట్టు న్యాయస్థానం పేర్కొంది. ఈ కేసు విచారణను వచ్చే మంగళవారానికి కోర్టు వాయిదా వేసింది. అత్యాచార ఘటన జరిగిన సమయం, వివరాలతో పాటు సీసీటీవీ ఫుటేజ్ సీబీఐకి ఇచ్చారా లేదా అని ఈ సందర్భంగా సుప్రీంకోర్టు ప్రశ్నించింది.

సీబీఐ ఫోరెన్సిక్ నివేదికను అందజేసిన తర్వాత కోర్టు ఈ మేరకు ఆదేశాలు జారీ చేసింది. 'శాంపిల్స్ ఎవరు సేకరించారు' అనేది ఈ కేసులో ముఖ్యమైన ప్రశ్న అని, అందుకే ఎవరు సేకరించారనే విషయం నిర్ధారణ అయిన తర్వాత వచ్చే మంగళవారం తాజా నివేదిక దాఖలు చేయాలని సుప్రీంకోర్టు కోరింది.

**బాధితురాలి శరీరంపై గాయాలు**

ఘటన తర్వాత బాధితురాలి శరీరంపై గాయాలు ఉన్నాయని సుప్రీంకోర్టుకు సోలిసిటర్ జనరల్ తుషార్ మెహతా తెలిపారు. పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం పరీక్ష జరిపిన ఫోరెన్సిక్ నివేదికను ఎయిమ్స్‌కు పంపి పరిశీలించాలని సీబీఐ నిర్ణయించిందని చెప్పారు. దర్యాప్తులో భాగంగా సీసీటీవీ ఫుటేజీని తాము పరిశీలిస్తున్నామని సీబీఐ పేర్కొంది. మరోవైపు సీఐఎస్‌ఎఫ్ సిబ్బందికి బెంగాల్ ప్రభుత్వం సహకరించడం లేదని సుప్రీంకోర్టుకు కేంద్ర ప్రభుత్వం తెలిపింది. ఆర్జీ కర్ ఆసుపత్రి వద్ద మూడు మహిళా సీఐఎస్‌ఎఫ్ కంపెనీలు ఉంటే ఒక కంపెనీకి మాత్రమే వసతులు కల్పించారని ప్రస్తావించింది. కాగా వసతులు కల్పించామని బెంగాల్ ప్రభుత్వం చెప్పింది. మూడు వారాల తర్వాత సీఐఎస్‌ఎఫ్‌కి సదుపాయాలు కల్పించారని కేంద్రం పేర్కొంది. మరోవైపు బెంగాల్‌లో వైద్యుల భద్రతకు తీసుకున్న చర్యలపై బెంగాల్ ప్రభుత్వం స్టేటస్ రిపోర్ట్ దాఖలు చేసింది.

**ఉదయం 9.30 గంటలకు గుర్తింపు**

తమ వద్ద ఉన్న ఫోరెన్సిక్ నిర్ధారణ నివేదిక ఉందని, దీని ప్రకారం 9:30 గంటలకు వైద్యురాలి మృతదేహం వెలుగులోకి వచ్చిందని కోర్టుకు తుషార్ మెహతా వెల్లడించారు. వైద్యురాలి జీన్స్, లో దుస్తులు తొలగించి ఉన్నాయని, అవి సమీపంలో ఉన్నాయని, వైద్యురాలు అర్ధనగ్నంగా ఉన్నట్లు పేర్కొన్నారు. ఇక శరీరంపై గాయం గుర్తులు కూడా ఉన్నాయని తుషార్ మెహతా తెలిపారు.

## డాక్టర్లు విధుల్లో చేరాలి

### ◆సుప్రీంకోర్టు ఆదేశం

న్యూఢిల్లీ: కోల్‌కతా ట్రైనీ డాక్టర్ హత్యాచారం సంఘటనపై ఆందోళన చేస్తున్న బెంగాల్ వైద్యులు మంగళవారం సాయంత్రం 5 గంటలలోపు తిరిగి విధుల్లోకి చేరాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. లేనిపక్షంలో ప్రతికూల చర్యలు ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించింది. దేశాన్ని కుదిపేసిన పోస్ట్ గ్రాడ్యుయేట్ మెడికల్ విద్యార్థిని హత్యాచారం కేసుపై ప్రధాన న్యాయమూర్తి డీవై చంద్రచూడ్ నేతృత్వంలోని త్రిసభ్య ధర్మాసనం సోమవారం విచారణ జరిపింది. పశ్చిమ బెంగాల్‌లో 28 రోజులుగా డాక్టర్లు సమ్మె చేస్తున్నట్లు ఆ రాష్ట్ర ప్రభుత్వం కోర్టుకు తెలిపింది. దీంతో వైద్య సేవలకు విఘాతం ఏర్పడటంతోపాటు 23 మంది మరణించినట్లు చెప్పింది. అలాగే వైద్యుల భద్రతా చర్యల కోసం నిధులు మంజూరు చేశామని, జిల్లా కలెక్టర్లు దీనిని పర్యవేక్షిస్తారని అఫిడవిట్‌లో పేర్కొంది.

కాగా బెంగాల్ డాక్టర్లు తమ నిరసన విరమించాలని ప్రధాన న్యాయమూర్తి డీవై చంద్రచూడ్ మరోసారి కోరారు. మంగళవారం సాయంత్రం 5 గంటలలోపు వైద్యులు విధులకు హాజరైనట్లయితే



ఎలాంటి చర్యలు తీసుకోవద్దని ప్రభుత్వానికి తాము తెలియజేస్తామని అన్నారు. డాక్టర్లకు భద్రతా సౌకర్యాలు కల్పించినప్పటికీ విధులకు దూరంగా ఉంటే భవిష్యత్తులో చర్యలు తీసుకునే అవకాశం ఉంటుందని హెచ్చరించారు. 'వైద్యులు తిరిగి విధుల్లోకి రావాలని మేం కోరుకుంటున్నాం. వారు సేవలందించే వ్యవస్థలో ఉన్నారు. మేం సౌకర్యాలు అందిస్తాం. కానీ వారు ప్రతిస్పందించాల్సి ఉంది. వైద్యులు తిరిగి విధుల్లోకి రాకపోతే ప్రభుత్వం క్రమశిక్షణా చర్యలు తీసుకోకుండా మేం ఆపలేం' అని అన్నారు.

# ఢిల్లీలో తొలి మంకీ పాక్స్ కేసు నమోదు

### ◆ స్క్రీనింగ్, టెస్టింగ్‌ల సంఖ్య పెంచాలని రాష్ట్రాలకు కేంద్రం ఆదేశం

ఢిల్లీ : ప్రపంచ వ్యాప్తంగా కోరలు చాస్తున్న మంకీ పాక్స్ వ్యాధిపై కేంద్రం కీలక ఆదేశాలు జారీ చేసింది. ఈ వైరస్‌కు సంబంధించి సోమవారం తొలి కేసు నమోదైనట్లు కేంద్రం ప్రకటించింది. ఈ మేరకు ఎక్స్‌లో ఓ పోస్ట్ చేసింది. భారత్‌లో తొలి మంకీ పాక్స్ కేసు నమోదైనట్లు కేంద్ర ఆరోగ్యశాఖ ప్రకటించింది. ఢిల్లీలో ఒకరికి వ్యాధి లక్షణాలను గుర్తించినట్లు పేర్కొంది. అతడిని పాజిటివ్‌గా నిర్ధారించినట్లు ఆరోగ్య శాఖ తెలిపింది. పరీక్ష ఫలితాల్లో రోగిలో వెస్ట్ ఆఫ్రికన్ క్లాడ్ 2 వైరస్ ఉన్నట్లు గుర్తించామని చెప్పింది. అనుమానిత వ్యక్తులందరికీ స్క్రీనింగ్, టెస్టింగ్, కాంటాక్ట్ ట్రేసింగ్ చేయాలని సూచించింది. అనుమానిత, ధ్రువీకరించిన వ్యాధిగ్రస్తులకు చికిత్స చేయడానికి ఐసోలేషన్ కేంద్రాలను సిద్ధం చేయడానికి ఆసుపత్రులను గుర్తించాలని రాష్ట్రాలను కోరింది. ప్రతిరోజూ ప్రజారోగ్య సంసిద్ధతపై సీనియర్ అధికారులతో సమీక్షించాలని కేంద్రం ఆదేశించింది.

**రాష్ట్రాలకు కేంద్రం లేఖ**

ప్రపంచ ఆరోగ్య సంస్థ ఇప్పటికే వ్యాధిని హెల్త్ ఎమర్జెన్సీగా ప్రకటించింది. అయితే తాజాగా జారీ చేసిన హెల్త్ అడ్వైజరీ ప్రకారం మన దేశంలో ఇప్పటివరకు ఒక్క మంకీపాక్స్ కేసు కూడా నిర్ధారణ కాలేదు. కానీ అన్ని రాష్ట్రాలు ఈ వైరస్‌పై అప్రమత్తంగా ఉండాలని కేంద్రం హెచ్చరించింది. ఆరోగ్య మంత్రిత్వ శాఖ సూచనలు పాటించాలని కోరింది. విమానాశ్రయాల్లో వ్యాధి అనుమానితులను గుర్తించేందుకు స్క్రీనింగ్ వేగవంతం చేసినట్లు కేంద్రం తెలిపింది. వారిని పరీక్షించేందుకు ఐసీఎంఆర్ పరిధిలోని పరిశోధనాశాలల నెట్‌వర్క్‌ను బలోపేతం చేస్తున్నట్లు ఆరోగ్య మంత్రిత్వ శాఖ వివరించింది. ఇదే సమయంలో రాష్ట్ర ప్రభుత్వాలు చర్మ సంబంధిత వ్యాధులకు చికిత్స చేసే క్లినిక్స్‌పై దృష్టిపెట్టాలని సూచించింది. ప్రజల్లో భయాలు పోగొట్టి వ్యాధి వ్యాప్తిపై అవగాహన కల్పించాలని కోరింది. అనుమానాస్పదంగా ఉన్న అన్ని కేసులను పరీక్షించి, ధ్రువీకరించిన రోగుల కోసం ఆసుపత్రులలో ఐసోలేషన్ సౌకర్యాలను కల్పించాలని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలకు సూచించింది.

**మంకీపాక్స్ లక్షణాలు**

మంకీపాక్స్ ఇన్‌ఫెక్షన్ సాధారణంగా 2-4 వారాల పాటు ఉంటుందని, సపోర్టివ్ మేనేజ్‌మెంట్‌తో రోగులు కోలుకుంటున్నారని ఆరోగ్య మంత్రిత్వ శాఖ సమావేశంలో



వెల్లడైంది. అలైంగిక సంపర్కం, గాయపడిన వ్యక్తితో ప్రత్యక్ష సంబంధం లేదా సోకిన వ్యక్తి దుస్తులు లేదా బెడ్‌షీట్‌లను ఉపయోగించడం ద్వారా ఈ వ్యాధి సోకే అవకాశం ఉంటుంది. ప్రధానంగా జ్వరం, చలిగా అనిపించడం, కండరాల నొప్పి, తలనొప్పి, అలసట ఉంటాయి.

మంకీపాక్స్ చాలా సందర్భాలలో దానంతటదే తగ్గుతుంది. కానీ కొందరిలో ఇది తీవ్రంగా ఉంటుంది. ఇప్పటి వరకు ఈ వ్యాధికి వ్యాక్సిన్ లేదా సూచించిన మందులు లేవు. రోగికి అతని లక్షణాల ఆధారంగా మాత్రమే చికిత్స చేస్తారు. వైద్యులు యాంటీవైరల్ మందులు ఇవ్వడం ద్వారా రోగి వ్యాధిని నియంత్రిస్తారు.

## ఢిల్లీలో బాణసంచాపై నిషేధం

### ◆కాలుష్యం కట్టడికి కేజ్రీవాల్ సర్కార్ నిర్ణయం

న్యూఢిల్లీ: దేశ రాజధాని ఢిల్లీలో వాయుకాలుష్యం కట్టడికి కేజ్రీవాల్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకున్నది. జనవరి ఒకటో



తేదీ వరకు బాణాసంచా తయారీ, నిల్వ, అమ్మకం, వినియోగంపై నిషేధం విధించింది. ఈ మేరకు పర్యావరణ మంత్రి గోపాల్‌రాయ్ ఆదేశాలు జారీ చేశారు. గతేడాది సైతం ప్రభుత్వం ఢిల్లీలో బాణాసంచా తయారీ, నిల్వ, అమ్మకం, వినియోగంపై ప్రభుత్వం నిషేధం విధించిన విషయం తెలిసిందే. ఆన్‌లైన్‌లో పటాకుల అమ్మకం, డెలివరీపై సైతం జనవరి 1, 2025 వరకు నిషేధం అమలులో ఉంటుందని ఆదేశాల్లో పేర్కొంది. నిషేధాన్ని పకడ్బందీగా అమలు చేసేందుకు ఢిల్లీ పోలీసులు, డీపీసీసీ, రెవెన్యూ శాఖల సహకారంతో కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేస్తామని పర్యావరణ మంత్రి గోపాల్‌రాయ్ తెలిపారు. కాలుష్యాన్ని నియంత్రించేందుకు ప్రభుత్వం 21 ఫోకస్ పాయింట్ల ఆధారంగా శీతాకాల కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసినట్లు మంత్రి వివరించారు.



### కాళింది ఎక్స్‌ప్రెస్ రైలు ప్రమాదం కుట్ర కేసు

## ఏటీఎస్ అదుపులో 12 మంది అనుమానితులు

కాన్పూర్: ఉత్తరప్రదేశ్‌లోని కాన్పూర్‌లో కాళింది ఎక్స్‌ప్రెస్ ఘటన కేసుపై ఏటీఎస్ ఐజీ నీలాబ్జా చౌదరి నేతృత్వంలోని ప్రత్యేక బృందం విచారణ చేపట్టింది. ఇందులో భాగంగా ప్రత్యేక బృందం సంఘటనా స్థలాన్ని పరిశీలించింది. అన్వర్‌గంజ్-కాస్‌గంజ్ మార్గంలో ఆదివారం అర్ధరాత్రి గ్యాస్ సిలిండర్, పేలుడు పదార్థాలను పెట్టి రైలు పట్టాలు తప్పేలా గుర్తు తెలియని వ్యక్తులు కుట్ర పన్నిన విషయం తెలిసిందే. ఘటనా స్థలంలో ఉన్న ఏడీసీపీ విజేంద్ర ద్వివేది, అసిస్టెంట్ పోలీస్ కమిషనర్ అజయ్ త్రివేది కేసుకు సంబంధించిన ఇతర కోణాల్లో దర్యాప్తు చేయాలని ఆదేశించారు. ఆదివారం రాత్రి ఘటనా స్థలంలో గ్యాస్ సిలిండర్, పెట్రోలియం నింపిన గ్లాస్ బాటిల్ లభ్యమయ్యాయని, సమీపంలో దొరికిన ఓ బ్యాగ్‌లో మండే పదార్థాలు కూడా ఉన్నాయని ఏటీఎస్ ఐజీ నీలాబ్జా చౌదరి పేర్కొన్నారు. ఫోరెన్సిక్ బృందం సైతం కేసు విచారణను వేగవంతం చేసింది. పలు కోణాల్లో దర్యాప్తు జరుపుతున్నది. ఈ క్రమంలో 12 మందికిపైగా అనుమానితులను అదుపులోకి తీసుకున్నట్లు అసిస్టెంట్ పోలీస్ కమిషనర్ అజయ్ కుమార్ తెలిపారు.

అలాగే సీసీ కెమెరాల ద్వారా కూడా దర్యాప్తు చేస్తున్నారు. అయితే, కాన్పూర్‌లోని అన్వర్‌గంజ్-కాస్‌గంజ్ మార్గంలో గుర్తు తెలియని దుండగులు పట్టాలపై గ్యాస్ సిలిండర్‌తో పాటు పేలుడు పదార్థాలను ఉంచగా.. తృటిలో పెను ప్రమాదం తప్పింది. ప్రయాగ్‌రాజ్ నుంచి కాన్పూర్ సెంట్రల్ మీదుగా హర్యానాలోని భివానీకి వెళ్తున్న సమయంలో ఆదివారం రాత్రి శివరాజ్‌పూర్ ప్రాంతాంలో రైలు పట్టాలపై ఏదో అనుమానాస్పద వస్తువును లోకోపైలెట్ గుర్తించి ఎమర్జెన్సీ బ్రేకులు వేసి రైలును నిలిపివేశారు. అప్పటికే రైలు సిలిండర్‌ను ఢీకొట్టడంతో పట్టాలకు సుమారు 50 మీటర్ల దూరంలో ఎగిరిపడింది. రైలుకు భారీ ప్రమాదం తప్పినట్లయ్యింది. సమాచారం అందుకున్న ఆర్పీఎఫ్ బృందం సంఘటనా స్థలానికి చేరుకుని దర్యాప్తు ప్రారంభించింది. సంఘటనా స్థలంలోనే పెట్రోల్ బాటిల్, అగ్గిపెట్టె సైతం గుర్తించారు. రైలు పట్టాలు తప్పేలా పక్కా ప్రణాళికతోనే పట్టాలపై పెట్టినట్లుగా అధికార వర్గాలు వెల్లడించాయి.